ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698



తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

ఆదివారం 20.04.2025 | సంపుటి : 11 సంచిక : 271 | పేజీలు : 12 వెల: రూ. 4/-

RNI NO.TELTEL / 2013 /50370






తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్


## గుజరాత్‌లో బీజేపీని ఓడించితీరుతాం

- కొత్త నాయకత్వాన్ని తీసుకుని వస్తాం
- అందుకు మా వ్యూహాలు మాకున్నాయి
- నెహ్రూ నుంచి సత్యం, ధైర్యాన్ని వారసత్వంగా పొందాను: రాహుల్



**అహ్మదాబాద్(జనంసాక్షి):**రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, బీజేపీని ఓడించగలిగే సత్తా ఒక్క కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందని, గుజరాత్‌లో కాంగ్రెస్ పార్టీ నైతికస్థైర్యం కోల్పోయినట్టు కనిపిస్తున్న ప్పటికీ రాష్ట్రంలో బీజేపీని ఓడిస్తామని పార్టీ సీనియర్ నేత,లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. గుజరాత్‌కు చెందిన ఓ వార్తాసంస్థతో మాట్లాడుతూ... ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీని ఒక్క కాంగ్రెస్ మాత్రమే ఓడించగలదనే విషయం ప్రజలకు తెలుసునన్నారు. కాంగ్రెస్‌లో అంతర్గత మార్పులు చేపట్టాల్సిన అవసరాన్ని తాము గుర్తించామని చెప్పారు. దీనిపై జిల్లాలకు చెందిన

మిగతా 2లో..

## ప్రతీకార రాజకీయాల్లో భాగంగానే..



- ఈడీ ఛార్జిషీటులో సోనియా, రాహుల్ పేర్లు
- ఎంతమంది పేర్లు చేర్చినా భయపడే ప్రసక్తే లేదు : మల్లికార్జున ఖర్గే

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**వక్ఫ్ (సవరణ) చట్టంలో పలు అంశాలపై కాంగ్రెస్ సహా ఇతర విపక్ష పార్టీలు లేవనెత్తిన అంశాలకు సుప్రీం కోర్టు కూడా ప్రాధాన్యం కల్పించిందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. వక్ఫ్ ఆస్తులపై వివాదాన్ని సృష్టించేందుకే ప్రభుత్వం 'వక్ఫ్ బై యూజర్' అంశాన్ని లేవనెత్తిందన్నారు. పార్టీ జనరల్ సెక్రటరీలు, ఇంఛార్జీల సమావేశంలో మాట్లాడిన ఆయన ప్రతీకార రాజకీయాల్లో భాగంగానే ఈడీ ఛార్జిషీటులో సోనియా, రాహుల్ పేర్లను పేర్కొన్నారని ఆరోపించారు."పెద్ద కుట్రలో భాగంగానే నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ దాఖలు

మిగతా 2లో..



## టోక్యో రివర్ ఫ్రంట్‌ను పరిశీలించాం..
# ఇదే తరహాలో మూసీ ప్రక్షాళన

### పునరుద్ధరణను అడ్డుకునేందుకు కొందరి కుట్ర

- అభివృద్ధిలో ప్రపంచంతో తెలంగాణ పోటీ
- ఢిల్లీ పరిస్థితులు చూసి గుణపాఠం తెచ్చుకోవాలి
- జపాన్ తెలుగు సమాఖ్య సదస్సులో సీఎం రేవంత్

**టోక్యో(జనంసాక్షి):**అభివృద్ధిలో ప్రపంచంతోనే తెలంగాణ పోటీ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం జపాన్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్.. శనివారం జపాన్ తెలుగు సమాఖ్య కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అన్ని రంగాల్లో తెలంగాణ అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధిలో జపాన్‌లోని తెలుగు వారు భాగం కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో ఐటీ, ఫార్మా రంగంలో ప్రగతి సాధించామని.. రాష్ట్రంలో త్వరలోనే డ్రై పోర్ట్ ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. టోక్యోలో రివర్ ఫ్రంట్‌ను పరిశీలించామన్నారు. మూసీనది ప్రక్షాళనకు కొందరు అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. ఢిల్లీ పరిస్థితి చూసి మనం గుణపాఠం నేర్చుకోవాలన్నారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, ఆర్ఆర్ఆర్, రేడియల్ రోడ్స్ తెలంగాణ పురోగతికి కీలకమని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధిలో అందరి సహకారం అవసరమని.. ప్రపంచంతో పోటీ-పడేలా తెలంగాణను అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. తెలంగాణలో ఐటీ-, ఫార్మా రంగంలో సాధించాల్సినంత ప్రగతి సాధించామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజనల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్స్ తెలంగాణ పురోగతికి కీలకం. తెలంగాణకు పెట్టుబడులు రావాలి.. పరిశ్రమలు పెరగాలి. ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంచాలనేదే ప్రభుత్వ ఉద్దేశం. రాష్ట్ర అభివృద్ధిలో

మిగతా 2లో..



## తెలంగాణ యువతకు జపాన్‌లో ఉద్యోగావకాశాలు

- రెండు జపనీస్ సంస్థలతో టామ్‌కామ్ ఒప్పందం
- రాబోయే రెండు సంవత్సరాల్లో సుమారు 500 మందికి ఉపాధి కల్పనకు అవకాశం

**టోక్యో(జనంసాక్షి):**తెలంగాణ యువతకు అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాలను విస్తరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో అడుగు ముందుకేసింది. కార్మిక ఉపాధి శిక్షణ శాఖ అధ్వర్యంలోని తెలంగాణ ఓవర్సీస్ మాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్) జపాన్‌లోని రెండు ప్రముఖ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చు కుంది. టెర్న్, రాజ్ గ్రూప్‌తో ప్రభుత్వం

మిగతా 2లో..




## పకడ్బందీగా ధాన్యం కొనుగోళ్లు

- రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది
- కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి పర్యవేక్షించాలి: మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

**హైదరాబాద్(జనంసాక్షి):** ధాన్యం కొనుగోళ్లను తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి కొనుగోళ్లను పర్యవేక్షించాలన్నారు.వివిధ జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిం చారు. పౌరసరఫరాలశాఖ ముఖ్య అధికారులతోనూ సమీక్షించారు. ధాన్యం కొనుగోళ్లపై ఆరా తీశారు. " ఈ ఏడాది యాసంగిలో రికార్డు స్థాయిలో 127.50 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నాం. వానకాలం, యాసంగి కలిపి 281 లక్షల టన్నుల దిగుబడి వచ్చే అవకాశముంది. అందుకు అనుగుణంగా కొనుగోలు కోసం అధికారులు ఏర్పాట్లు చేసుకోవాలి" అని ఉత్తమ్ సూచించారు.

## ఉరుములు, మెరుపులతో రెండురోజులపాటు వర్షాలు

**హైదరాబాద్(జనంసాక్షి):**తెలంగాణలో రానున్న రెండు రోజులు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ శనివారం హెచ్చరించింది. క్యుములోనింబస్ మేఘాల

మిగతా 2లో..

## మంత్రులకు తప్పిన ప్రమాదం

- వారు ప్రయాణిస్తున్న హెలికాప్టర్ ల్యాండింగ్ సమయంలో అగ్ని ప్రమాదం
- వెంటనే అప్రమత్తమై మంటలను అదుపుచేసిన అగ్నిమాపక సిబ్బంది

2లో

## ఇంటర్ ఫలితాలు 22న..

**హైదరాబాద్(జనంసాక్షి):**తెలంగాణ ఇంటర్ పరీక్షా ఫలితాలు ఈ నెల 22న విడుదల కానున్నాయి. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఫలితాలను విడుదల చేయనున్నారు. గత నెల 5 నుంచి 25వ వరకు ఇంటర్ పరీక్షలు జరిగాయి.



## మోదీకి కేటీఆర్ దాసోహం



- తన అక్రమాలపై చర్యలు తీసుకోవద్దని వేడుకోలు
- భాజపాతో బీఆర్ఎస్ లోపాయికారీ ఒప్పందం
- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ వెల్లడి

**హైదరాబాద్(జనంసాక్షి):**కేసుల నుంచి తప్పించుకునేందుకే భాజపాతో భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ లోపాయికారీ ఒప్పందం కుదుర్చుకున్నారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు. అక్రమాలపై చర్యలు తీసుకోకూడదనే ఉద్దేశంతోనే మోదీకి కేటీఆర్ దాసోహమయ్యారని ఆరోపించారు. భారాస బలహీనత వల్లే కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రాలేదని, పదేళ్లపాటు మోదీ తీసుకున్న నిర్ణయాలన్నింటికీ ఆ పార్టీ మద్దతి చ్చిందని అన్నారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. భారాస నాయకురాలు కవితను మద్యం స్కామ్ నుంచి కాపాడుకోవడానికి భాజపాకి ఊడిగం చేశారని దుయ్యబట్టారు. భాజపాకి కట్టు బానిసలా కేటీఆర్ పని చేస్తున్నారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో భాజపాని గెలిపించాలని ఆయన తాపత్రయ పడుతున్నారని విమర్శించారు.

మిగతా 2లో..

## మాకు బలంలేదు.. అందుకే పోటీచేయలేదు



- హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు దూరంగా ఉన్నాం
- హైడ్రా, మూసీ, హెచ్‌సీయూ భూముల పేరుతో ప్రభుత్వం అరాచకాలు
- 17 నెలల్లో తెలంగాణకు భాజపా ఒక్క పైసా పని చేయలేదు
- మతం పేరిట రాజకీయాలను రాష్ట్ర ప్రజలు ఆమోదించరు: కేటీఆర్

**హైదరాబాద్(జనంసాక్షి):**హైదరాబాద్ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్‌కు భారాస దూరంగా ఉంటుందని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన గ్రేటర్ హైదరాబాద్ భారాస నేతల సమావేశంలో ఆయన మాట్లాడారు. బలం లేదు కాబట్టే అభ్యర్థిని పోటీలో పెట్టలేదని చెప్పారు. ఎన్నికకు హాజరు కావద్దని పార్టీ తరఫున విప్ కూడా జారీ చేస్తామని చెప్పారు. హైదరాబాద్ స్థానిక

మిగతా 2లో..



## ఢిల్లీలో కుప్పకూలిన భవనం

### 11 మంది మృతి

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** ముస్తాఫాబాద్ ప్రాంతంలో నాలుగు అంతస్తుల భవనం కూలిన ఘటనలో మృతుల సంఖ్య 11కు పెరిగింది. మరో 11మంది గాయపడినట్లు అధికారులు తెలిపారు. భవనం కూలుతున్న దృశ్యాలు సీసీటీవీ కెమెరాల్లో

మిగతా 2లో..

## భారత్‌కు ఎలాన్ మస్క్..

### మోదీతో సంభాషణ అనంతరం కీలక ప్రకటన


**న్యూయార్క్(జనంసాక్షి):** అపర కుబేరుడు, స్పేస్‌ఎక్స్, టెస్లా వంటి ప్రముఖ కంపెనీల అధినేత ఎలాన్ మస్క్ భారత్‌లో పర్యటించనున్నారు. ఈ ఏడాది చివర్లో

మిగతా 2లో..



## ఉక్రెయిన్‌లో శాంతి స్థాపనకు అడుగులు వేస్తాం

- యుద్ధం ముగింపు దిశగా త్వరలో ముందుకు సాగుతాం
- కీవ్, అమెరికాతో చర్చలకు మేము సిద్ధంగా ఉన్నాం: రష్యా



**జనంసాక్షి:**రష్యా-ఉక్రెయిన్ యుద్ధం విషయంలో పురోగతి ఏమీ కనిపించకుంటే.. ఆ రెండు దేశాల మధ్య శాంతి ఒప్పందం కుదిర్చే ప్రయత్నాల నుంచి తాము విరమించుకుంటామని అమెరికా ప్రకటన వెలువరించిన విషయం తెలిసిందే. దీనిపై రష్యా అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ స్పందించింది. ఉక్రెయిన్‌లో శాంతి స్థాపనకు చర్యలు తీసుకుంటామని..ఈ దిశగా త్వరలో ముందుకు సాగే అవకాశం ఉందని పేర్కొంది. తమ స్వంత ప్రయోజనాలను కాపాడుకోవడానికి.. కీవ్, అమెరికాతో చర్చలకు తాము

మిగతా 2లో..






# ఉరుములు, మెరుపులతో రెండురోజులపాటు వర్షాలు

ప్రభావంతో మధ్యాహ్నం 2 గంటల తర్వాత వాతావరణంలో అకస్మాత్తుగా మార్పులు చోటు- చేసుకోనున్నట్లు- తెలిపింది. ఈ నేపథ్యంలో ఈదురుగాలులు, వడగండ్ల వానలు కూడా కురిసే అవకాశముందని పేర్కొంది. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, నాగర్‌కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు పడే సూచనలు ఉన్నాయి. ఇక హైదరాబాద్ నగరంలో, నిన్నటితో పోలిస్తే నేడు వర్ష తీవ్రత కొంత తక్కువగానే ఉంటు-ందని 'తెలంగాణ వెదర్ మ్యాన్' అంచనా వేశారు. అయితే నగర పరిధిలోని ఘట్‌కేసర్, కీసర, దమ్మాయిగూడ ప్రాంతాల్లో ఉరుములతో కూడిన వర్షం పడే అవకాశముందని తెలిపారు. కాప్రా, సైనిక్‌పురి, నాచారం, మల్లాపూర్, ఈసీఐఎల్, చెర్లపల్లి, నారపల్లి, బోడుప్పల్, నేరేడ్‌మెట్, యాప్రాల్ వంటి ప్రాంతాల్లో వచ్చే రెండు గంటల్లో వర్ష ప్రభావం కనిపించే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.

# హైడ్రా దూకుడు

### ఏపీ ఎమ్మెల్యే ఫామ్‌హౌజ్ కూల్చివేత
### మియాపూర్‌లోనూ ఆక్రమణల తొలగింపు
### హర్షం వ్యక్తం చేసిన ప్రజలు

**హైదరాబాద్(జనంసాక్షి):** హైడ్రా మరోమారు దూకుడు పెంచింది.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతోంది. ఆక్రమణలకు పాల్పడింది ఎవరన్నది చూడకుండా కూల్చివేతలే టార్గెట్ గా వెళ్తున్న హైడ్రా ఇప్పుడు ఏపీ టీడీపీ ఎమ్మెల్యేకు భారీ షాక్ ఇచ్చింది. ఏపీలోని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కు చెందిన ఫామ్ హౌస్ ను కూల్చేశారు హైడ్రా అధికారులు. శనివారం కొండాపూర్ లోని సర్వే నంబర్ 79లో ఉన్న ఎమ్మెల్యే ఫామ్ హౌస్ ను కూల్చేశారు హైడ్రా అధికారులు.ప్రభుత్వ స్థలం ఆక్రమించి ఫామ్ హౌస్ తో పాటు ఆఫీస్ నిర్మించినట్లు అధికారులు తెలిపారు. సుప్రీం కోర్టులో కేసు పెండింగ్ లో ఉండగా ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ నిర్మాణాలు చేపట్టారని..సర్వే నెంబర్ 79 లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని సుప్రీంకోర్టు ఆదేశాలిచ్చినట్లు తెలిపారు అధికారులు. ఇకపోతే అక్రమ కట్టడాలపై హైడ్రా ఉక్కుపాదం మోపుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే మియాపూర్ వరల్డ్ వన్ స్కూల్ వెనుక ఉన్న అక్రమ నిర్మాణాలను హైడ్రా నేలమట్టం చేస్తోంది. షెడ్లను జెసిబిల సహాయంతో కూల్చివేసింది. భారీ పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేతలు కొనసాగాయి. గతంలో సంబంధిత వ్యాపారులకు నోటీసులు ఇచ్చిన స్పందించకపోవడంతో అధికారులు ఈ చర్యలు తీసుకున్నారు. ఈ క్రమంలోనే తుర్కయంజాల్ మున్సిపాలిటీ లోని సర్వే నెంబర్ 213, 214 ,215 ,216 లో స్కూప్స్ ఐస్ క్రీమ్ కంపెనీ రోడ్డుకు అడ్డంగా నిర్మించిన నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. దీంతో శ్రీరంగపురం కాలనీ, సుందరయ్య కాలనీ, లక్ష్మీ నగర్ కాలనీ, ఇందిరమ్మ కాలనీ లతో పాటు- సుమారు 7, 8 కాలనీ స్థానికులు హైడ్రా అధికారుల పనితీరుపై హర్షం వ్యక్తం చేశారు. రహదారి కబ్జా చేసి చుట్టూ కొంతమంది వ్యక్తులు ప్రహరీ గోడ నిర్మించడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడ్డామని వాపోయారు. అక్రమ కట్టడాలపై ఎన్నోసార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకున్న నాధుడే లేడని.. కానీ, ముత్యాలమ్మ అనే మహిళ ఒంటరి పోరాటం చేస్తూ హైడ్రాకు ఇచ్చిన ఫిర్యాదుతో హైడ్రాధికారులు స్పందించి అక్రమంగా నిర్మించిన ప్రహరీ గోడను కూల్చివేయడం సంతోషంగా ఉందన్నారు. సమస్యను పరిష్కరించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ కి బాధిత కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఆ పోస్టును 2 వేల మంది షేర్ చేశారు

### వారందరిపైనా చర్యలు తీసుకుంటారా? : స్మితా సబర్వాల్

**హైదరాబాద్(జనంసాక్షి):**తెలంగాణ రాష్ట్రంలో కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం ప్రస్తుతం రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతున్న విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై అన్ని వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ విషయంలో ప్రభుత్వం తీరును ప్రతిపక్ష పార్టీలు సహా పలువురు ప్రముఖులు, ప్రభుత్వ అధికారులు ఎండగడుతున్నారు. ఈ వ్యవహారంలో తెలంగాణ రాష్ట్ర పర్యాటకశాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్ కు తెలంగాణ పోలీసులు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. పోలీసులు పంపిన నోటీసులపై స్మితా సబర్వాల్ తాజాగా స్పందించారు. గచ్చిబౌలి పోలీసులకు తాను పూర్తిగా సహకరించినట్లు- చెప్పారు. చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా పోలీసులు అడిగిన ప్రశ్నలకు వివరణ ఇచ్చినట్లు- తెలిపారు. ఆ పోస్టును తాను రీపోస్టు చేసినట్లే 2 వేల మంది షేర్ చేసినట్లు పేర్కొన్నారు. వాళ్లందరిపైనా ఇలాంటి చర్య తీసుకుంటారా..? చట్టం అందరికీ సమానమా.. ? ఎంపిక చేసిన వారినే టార్గెట్ చేస్తున్నారా.. అని ప్రశ్నించారు. దీనిపై స్పష్టత కోరినట్లు- స్మితా సబర్వాల్ తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. కంచ గచ్చిబౌలి భూములకు సంబంధించి మార్చి 31న 'హాయ్ హైదరాబాద్' అనే ట్విట్టర్ హ్యాండిల్ నుంచి పోస్ట్ చేసిన గిబ్లి తరహాలో ఉన్న ఇమేజ్‌ని స్మితా సబర్వాల్ రీట్వీట్ చేశారు. సేవ్ హైదరాబాద్, సేవ్ హెచ్‌సీయూ బయోడైవర్సిటీ- అని పేర్కొన్నారు. ఆ పోస్టులో మష్రూమ్ రాక్ ఎదుట భారీ సంఖ్యలో బుల్డోజర్లు మోహరించగా, బుల్డోజర్లకు ఎదురుగా నెమలి, జింకలు ఉన్నాయి. దీనిపై విచారణ చేపట్టిన పోలీసులు ఇది ఫేక్ ఫొటో అంటూ అభియోగాలు మోపారు.

# తెలంగాణ యువతకు జపాన్‌లో ఉద్యోగావకాశాలు

ఎంవోయూలు చేసుకుంది. జపాన్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి నేతృత్వంలో అధికారుల బృందం ఆ రెండు సంస్థల ప్రతినిధులతో చర్చలు జరిపింది. తెలంగాణలో నైపుణ్యమున్న నిపుణులను జపాన్‌లోని అధిక డిమాండ్ ఉన్న రంగాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. టెర్న్ గ్రూప్ టోక్యోలో ప్రాంతీయ కార్యాలయంతో పాటు సాఫ్ట్‌వేర్, ఇంజనీరింగ్, స్కిల్డ్ వర్కర్ రంగాలలో అంతర్జాతీయ నియామకాలు చేపడుతుంది. రాజ్ గ్రూప్ జపాన్‌లో పేరొందిన నర్సింగ్ కేర్ సంస్థ త్సుకుయి కార్పొరేషన్ లిమిటెడ్ భాగస్వామ్యంతో గతంలో టామ్ కామ్ తో కలిసి పని చేసింది. కొత్త ఒప్పందంతో హెల్త్ కేర్ రంగంలో పాటు ఇతర రంగాల్లోనే సహకారం విస్తరించనుంది. ఈ రెండు జపనీస్ సంస్థలు రాబోయే ఒకటి నుండి రెండు సంవత్సరాలలో సుమారు 500 ఉద్యోగ అవకాశాలను అందించనున్నాయి. హెల్త్ కేర్, నర్సింగ్ రంగంలో 200 ఉద్యోగాలు, ఇంజనీరింగ్ రంగంలో (ఆటోమో టివ్, మెకానికల్, కంప్యూటర్ సైన్స్/ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ) 100 ఉద్యోగాలు, హాస్పిటాలిటీ రంగంలో 100 ఉద్యోగాలు, మరియు నిర్మాణ రంగంలో (సివిల్ ఇంజనీరింగ్, భవన నిర్మాణం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, సామగ్రి నిర్వహణ మరియు నిర్వహణ) 100 ఉద్యోగాలు అందుబాటులోకి వస్తాయి. యువతకు నైపుణ్యాల శిక్షణతో పాటు అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాలను మెరుగుపరచాలనే రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యాలకు ఈ ఒప్పందాలు అద్దం పట్టాయి.



# టోక్యోలో రివర్‌ఫ్రంట్‌ను పరిశీలించాం

### ఇదే తరహాలో మూసీ నది ప్రక్షాళన

అందరి సహకారం అవసరం. మీ తోడ్పాటు-తో ప్రపంచంతోనే మనం పోటీ- పడొచ్చు. ఆలోచనలను రాష్ట్ర ప్రభుత్వంతో పంచుకోండి. సొంత ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవడంలో ఉన్న ఆనందం మీకు తెలుసని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

# ప్రతీకార రాజకీయాల్లో భాగంగానే...

చేసిన ఛార్జిషీటులో సోనియా, రాహుల్ గాంధీ పేర్లను పెట్టారని తెలుస్తుంది. ఎవరి పేర్లు పెట్టుకున్నా.. భయపడే ప్రసక్తే లేదు. దీనికి రెండు, మూడు రోజుల ముందే ఢిల్లీ, లఖ్‌నవూ, ముంబయిల్లోని నేషనల్ హెరాల్డ్ ఆస్తులను అటాచ్ చేశారు. ప్రతీకార రాజకీయాల్లో భాగంగానే ఇవన్నీ జరుగుతున్నాయనడంలో ఎలాంటి సందేహం లేదు" అని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే పేర్కొన్నారు.

# మంత్రులకు తప్పిన ప్రమాదం

**నాగర్‌కర్నూల్(జనంసాక్షి):**మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎంపి మల్లు రవిలకు త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. నాగర్‌కర్నూల్ జిల్లాలో మంత్రులు, ఎంపి భూభారతి సదస్సులో పాల్గొనేందుకు వచ్చారు. ఆ సమయంలో వారు ప్రయాణిస్తున్న హెలికాప్టర్ ల్యాండింగ్ అవుతున్న సమయంలో హెలిప్యాడ్ సమీపంలో అగ్ని ప్రమాదం జరిగింది. వెంటనే అప్రమత్తమైన అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు మంటలను అదుపు చేశారు. దీంతో ప్రమాదం తప్పింది. హెలికాప్టర్ ల్యాండ్ కోసం ఇచ్చిన సిగ్నల్ బుల్లెట్ కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది.

# ఢిల్లీలో కుప్పకూలిన భవనం

రికార్డయ్యాయి. మరోవైపు ఈ ఘటనపై ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా విచారణకు ఆదేశించారు.పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం, తహ్సీన్ అనే వ్యక్తికి చెందిన ఈ నాలుగు అంతస్తుల భవనం అకస్మాత్తుగా శనివారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో అకస్మాత్తుగా కూలిపోయింది. సమాచారం అందుకున్న ఎన్‌డీఆర్‌ఎఫ్, ఢిల్లీ పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అయితే ఈ ప్రమాదం జరిగినప్పుడు 22మంది శిథిలాల కింద చిక్కున్నట్లు అధికారులు తెలిపారు. దాదాపు 12 గంటలకు పైగా చేపట్టిన సహాయక చర్యలు చేపట్టగా, పలువురు రక్షించి, దగ్గరలోని ఆస్పత్రికి తరలించారు. ముందు చిక్సిత పొందుతూ 4మంది మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారని చెప్పారు. ఆ తర్వాత ఏడుగురు మరణించినట్లు పోలీసులు తెలిపారు.గ్రౌండ్? ఫ్లోర్?లోని రెండు, మూడు దుకాణాల్లో జరుగుతున్న నిర్మాణ పనుల వల్ల ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని పోలీసులు అంటున్నారు. అయితే ఈ నిర్మాణం దాదాపు 20 సంవత్సరాల నాటిదని, పూర్తిగా ఆక్రమించబడినదని ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఒక ప్రకటనలో తెలిపింది. నాలుగు అతంస్తుల భవనం కూలిపోయినట్లు తెల్లవారుజామున 2:50 గంటలకు తమకు కాల్ వచ్చినట్లు డివిజనల్ అగ్నిమాపక అధికారి రాజేంద్ర అత్వాల్ అన్నారు. ' మేం ఘటనాస్థలికి వెళ్లే సరికి భవనం మొత్తం కూలిపోయింది. శిథిలాల కింద పలువురు చిక్కుకున్నారు. వారిని కాపాడేందుకు ఎన్?డీఆర్?ఎఫ్?, ఢిల్లీ అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు' అని అత్వాల్ తెలిపారు.

# గుజరాత్‌లో బీజేపీని ఓడించి తీరుతాం

సీనియర్ నేతలను తాను కలుసుకున్నానని, చక్కటి చర్చలు జరిగాయని తెలిపారు. పార్టీలోని అంతర్గత సవాళ్లను పరిష్కరించేందుకు రాష్ట్రంలో కొత్త నాయకత్వాన్ని పరిచయం చేస్తామని చెప్పారు. ఇటీవల రాహుల్ గాంధీ మోడాసాలో జరిగిన కాంగ్రెస్ జిల్లా కార్యకర్తల సదస్సులో పాల్గొన్న సందర్భంగా ఇదే విషయం స్పష్టం చేశారు. పార్టీ వ్యూహాలను వివరిస్తూ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. గుజరాత్‌లో పార్టీని పునర్వవస్థీకరించేందుకు తీసుకుంటున్న చర్యలను రాహుల్ ప్రస్తావిస్తూ, దీనిపై చాలా నెలలుగా పార్టీ సీనియర్ నేతలు, పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో చర్చలు జరుగుతున్నాయని చెప్పారు. ఇప్పుడు జరుగుతున్న పోరాటం కేవలం రాజకీయం పోరాటం కాదని, సైద్ధాంతిక పోరాటమని అన్నారు. నాయకుల మధ్య పోటీ వినాశకరమని, నిర్మాణత్మకం కాదని నేతలు తనకు చెప్పారని అన్నారు. పార్టీలో నాయకత్వ సవాళ్లను గురించి మాట్లాడుతూ, గుర్రాలలో రెండు రకాలు ఉంటాయని, ఒకటి రేసులకు ఉద్దేశించినవని, రెండో రకం పెళ్లిళ్లకు ఉద్దేశించినవని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కొన్నిసార్లు వెడ్డింగ్ హార్స్‌లను రేసులకు, రేసింగ్ హార్స్‌లను పెళ్లిళ్లకు పంపుతున్నట్టు నాయకులు తన దృష్టికి తెచ్చారని చెప్పారు. సరైన నేతలకు సరైన బాధ్యతలు అప్పగించాల్సిన అవసరం ఉందని రాహుల్ అన్నారు.

**నెహ్రూ నుంచి సత్యం, ధైర్యాన్ని వారసత్వంగా పొందాను**

భారతదేశానికి స్వేచ్ఛను సాధించడంలో, అణచివేతకు వ్యతిరేకంగా పోరాడే ధైర్యాన్ని ఇవ్వడమే మాజీ ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ వారసత్వం అని కాంగ్రెస్ నాయకుడు, లోక్?సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. దేశానికి మొదటి ప్రధానమంత్రి అయిన తన ముత్తాత నుంచి సత్యం, ధైర్యాన్ని వారసత్వంగా పొందినట్లు తెలిపారు. పార్టీ నాయకుడు సందీప్ దీక్షిత్‌తో జరిగిన పాడ్‌కాస్ట్‌లో ఈ మేరకు మాట్లాడారు. 'నెహ్రూ మాకు రాజకీయాలు నేర్పలేదు. భయాన్ని ఎదుర్కోవడం, సత్యం కోసం నిలబడాలనే మాకు నేర్పించారు. అణచివేతను ఎదిరించి చివరకు స్వేచ్ఛను పొందే ధైర్యాన్ని భారతీయులకు అందించారు. చివరకు స్వేచ్ఛను సాధించడానికి ప్రేరణ ఇచ్చారు. కేవలం రాజకీయ నాయకుడే కాదు, ఆయన అన్వేషకుడు కూడా. సత్యం, ధైర్యం ఆయన నుంచే నేను వారసత్వంగా పొందాను. అన్వేషించడం, ప్రశ్నించడం, ఉత్సుకతతో పాతుకుపోవడం ఇది నా రక్తంలోనే ఉంది. నా జీవిత లక్ష్యం కూడా సత్యాన్ని అన్వేషించడమే. ఆ సత్యాన్వేషణే ఆయన జీవితాన్ని నిర్మించిన ప్రాథమిక సూత్రం. భయంతో స్నేహం చేయడం ఎలా అని గాంధీ, నెహ్రూ, అంబేద్కర్, పటేల్, బోస్ బోధించేది అదే. గాంధీజీ సత్యం తప్ప మరేమీ లేని సామ్రాజ్యాన్ని నిలబెట్టారు' అని అన్నారు. ఇక తన అమ్మమ్మ, మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ, నెహ్రూ గురించిన అనేక కథలు తనకు చెబుతూ ఉండేవారని అన్నారు. ఇక తన అమ్మమ్మ, మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ, నెహ్రూ గురించిన అనేక కథలు తనకు చెబుతూ ఉండేవారని అన్నారు.నెహ్రూ ఎలా తనకు ఇష్టమైన పర్వతాలలో మంచు గడ్డల మధ్య వెళ్లి ప్రమాదంలో పడిపోవడం, జంతువులు ఎలా కుటుంబంలో భాగంగా ఉండేవి, వ్యాయామాన్ని ఎంత మాత్రం మిస్ అవ్వకుండా ఉండేవారని చెప్పేవారని తెలిపారు. ' నా తల్లి ఇప్పటికీ తోటలో పక్షులను గమనిస్తారు. నేను జూడో చేయగలను. ఇవి కేవలం అభిరుచిలే కాదు. అవి మనం ఎవరో తెలుసుకోవడానికి చెప్పే ఒక కిటికీ లాంటివి. మేం అన్నింటిని గమనిస్తూ చుట్టూ ఉన్న ప్రపంచంతో మమేకం అయి ఉంటాం. నిశ్శబ్ద శక్తితోనే సవాళ్లను ఎదుర్కొనే ప్రవృత్తిని కలిగి ఉన్నాం. బిల్?గేట్స్? లాంటి పెద్దవాళ్లు లేదా సామాన్యులతో మాట్లాడు తున్న ఒకే విధమైన ఆసక్తితో మాట్లాడతాం. నిజమైన నాయకత్వం అంటే నియంత్రణ కాదు. అది మనిషిపై ప్రేమ. ప్రస్తుత భారతదేశంలో సత్యం అనేది లేకపోయినా నేను నిజం కోసమే నిలబడతా' అని రాహుల్ గాంధీ చెప్పారు.

# భారత్‌కు ఎలాన్ మస్క్..

భారత్‌కు రానున్నట్లు ఎక్స్ వేదికగా స్వయంగా ఆయన వెల్లడించారు. ప్రధాని మోదీతో సంభాషించడం గౌరవంగా భావిస్తున్నట్లు తన పోస్టులో పేర్కొన్నారు. గతేడాది సార్వత్రిక ఎన్నికలకు ముందే మస్క్ భారత్‌లో పర్యటించాల్సి ఉన్నా.. చివరి నిమిషంలో తన ప్రయాణాన్ని వాయిదా వేసుకున్నారు. అప్పట్లో ఆయన మన పొరుగు దేశం చైనాను సందర్శించారు.ఓ వైపు వాణిజ్య ఒప్పందం కోసం భారత్, అమెరికా మధ్య చర్చలు కొనసాగుతున్న వేళ ఎలాన్ మస్క్‌తో ప్రధాని మోదీ శుక్రవారం ఫోన్‌లో మాట్లాడారు. సాంకేతికత, ఆవిష్కరణ రంగాల్లో కలిసి పనిచేసేందుకు ఉన్న అవకాశాలపై చర్చించారు. ఈ విషయాన్ని మోదీ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. "మస్క్‌తో పలు అంశాలపై మాట్లాడా. ఈ ఏడాది ఆరంభంలో వాషింగ్టన్‌లో మా భేటీ సందర్భంగా చర్చించిన అంశాలూ ప్రస్తావనకు వచ్చాయి. సాంకేతికత, ఆవిష్కరణ రంగాల్లో పరస్పర సహకారానికి ఉన్న ప్రాముఖ్యతపై చర్చించాం. ఈ రంగాల్లో అమెరికాతో భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకునేందుకు భారత్ కృతనిశ్చయంతో ఉంది" అని ఆయన పేర్కొన్నారు. దీనికి స్పందనగా మస్క్ తన భారత పర్యటనను ధ్రువీకరించారు.మస్క్ నేతృత్వంలోని టెస్లా, స్టార్‌లింక్ సంస్థలు భారత విపణిలో అడుగుపెట్టేందుకు ఆసక్తి చూపుతున్న సంగతి తెలిసిందే. దీనిలో భాగంగానే ఇప్పటికే షోరూమ్‌ల ఏర్పాటుకు సన్నాహాలు మొదలు పెట్టిన ఆ సంస్థ.. భారత్ రోడ్లపై 'మోడల్ %%' కారును పరీక్షిస్తోంది. తాజాగా ముంబయి-పుణె జాతీయ రహదారిపై ఈ వాహనం దర్శనమివ్వడం చూపరులను ఆకర్షించింది. మరోవైపు స్టార్ లింక్ ప్రతినిధులు ఇటీవల వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో చర్చలు జరిపారు. ప్రముఖ టెలికాం కంపెనీలైన ఎయిర్‌టెల్, జియో ఇప్పటికే స్టార్ లింక్ సేవల కోసం స్పేస్‌ఎక్స్‌తో ఒప్పందం చేసుకున్నాయి. కేంద్రం నుంచి అనుమతులు రావాల్సి ఉంది. ఈ క్రమంలో మస్క్ పర్యటన ప్రాధాన్యం సంతరించుకోనుంది.

# అమెరికాను మళ్లీ గొప్పశక్తిగా నిలబెడతా

**నా పని నన్ను చేసుకోనివ్వండి:ట్రంప్**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న డిపోర్టేషన్ విధానంపై ఇతర దేశాల్లోనే కాకుండా అగ్రరాజ్యంలోనూ వ్యతిరేకతలు నెలకొంటున్నాయి. కిల్మార్ అబ్రెగో గార్సియా అనే వ్యక్తిని ట్రంప్ యంత్రాంగం ఎల్ సాల్వెడార్‌కు బహిష్కరించిన విషయంపై తీవ్ర దుమారం రేగింది. ట్రంప్ నిర్ణయాలను ఆయన రాజకీయ ప్రత్యర్థులు వ్యతిరేకిస్తున్నారు. కాగా ఎల్ సాల్వెడార్‌కు బహిష్కరించిన కిల్మార్ అబ్రెగో గార్సియా 'ఎం-13' క్రిమినల్ ముఠాలో సభ్యుడని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొంటూ.. షేర్ చేసిన ఫొటో.. మార్ఫింగ్ ఫొటో అని రాజకీయ ప్రత్యర్థులు విమర్శలు గుప్పిస్తున్నారు. దీనిపై అమెరికా అధ్యక్షుడు స్పందిస్తూ.. ఎల్ సాల్వెడార్‌కు బహిష్కరించిన కిల్మార్ అబ్రెగో గార్సియా 'ఎం-13' క్రిమినల్ ముఠాలో సభ్యుడని.. గ్యాంగ్ పేరుతో అతడు టాటూ కూడా



వేయించుకున్నాడన్నారు. న్యాయస్థానాలు కూడా ఈవిషయాన్ని ధ్రువీకరించాయని, అమెరికాను గ్రేట్‌గా మార్చడానికే ఇటువంటి చర్యలు తీసుకుంటున్నానన్నారు. దయచేసి తన పనిని తాను చేసుకోనివ్వాలని ప్రతిపక్షాలకు సూచించారు. శుక్రవారం ట్రంప్ గార్సియా చేతివేళ్లకు సంబంధించిన ఫొటోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. "ఇటువంటి హింసాత్మక ముఠా సభ్యుడికి మద్దతిస్తూ.. ప్రతిపక్ష డెమోక్రాట్లు అతడిని అమాయకుడిగా పేర్కొంటున్నారు. అతడు క్రూర స్వభావం కలవాడని.. భార్యని తీవ్రంగా కొట్టి హింసిస్తాడని..అధికారులు పేర్కొన్నారు. అవన్నీ దృష్టిలోపెట్టుకొని ఇటువంటి చెడు స్వభావం గల వ్యక్తులను అమెరికా నుంచి బహిష్కరిస్తూ.. దేశాన్ని మళ్లీ గొప్పగా చేయడానికి కృషి చేస్తున్నాను" అని సోషల్ మీడియాలో రాసుకొచ్చారు.అయితే ఇది ఆ వ్యక్తికి సంబంధించిన టాటూ కాదని.. చేతివేళ్ల ఫొటో తీసి దానిపై టాటూను టైప్ చేసినట్లుగా ఉందని పలువురు నెటిజన్లు అనుమానం వ్యక్తంచేశారు. మిన్నెసోటా రాష్ట్ర మాజీ సెనెటర్ లిండా హిగ్గిన్స్ దీనిపై స్పందిస్తూ.. ట్రంప్ తను చేస్తున్న చట్టవిరుద్ధమైన చర్యలు బాగా కనిపించేలా ఫొటోను రూపొందించారని అన్నారు. ఫొటోషాప్ గురించి ఆయనకు ఎవరైనా నేర్పించాల్సి ఉంటుందన్నారు.

### ఉక్రెయిన్‌లో శాంతి స్థాపనకు
# అడుగులు వేస్తాం

సిద్ధంగా ఉన్నామని క్రెమ్లిన్ ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ పేర్కొన్నారు. ఈ చర్చలు చాలా క్లిష్టమని అంగీకరించినప్పటికీ..వాటిని కొనసాగించడానికి ప్రయత్నిస్తున్నామన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తమ అధినేత పుతిన్‌కు మధ్య ప్రస్తుతం ముందస్తు సమావేశాలు లేవని..కానీ అవసరం అయితే వెంటనే సమావేశమవుతామని డిమిత్రి పెస్కోవ్ తెలిపారు. ఈ ఘర్షణ విషయంలో ఐరోపా దేశాలు ఉక్రెయిన్‌పై ఎలాంటి ఒత్తిడి తీసుకురావట్లేవని విమర్శించారు. సైనికీకరణ గురించి తప్ప ఆ దేశాల నుంచి ఎటువంటి శాంతి పిలుపులు లేవని అన్నారు. కాగా పారిస్‌లో జరిగిన భేటీలో శాంతి ఒప్పందం ముసాయిదాకు ఐరోపా దేశాల నేతల నుంచి సానుకూల స్పందన వచ్చిన నేపథ్యంలో వచ్చే వారం లండన్‌లో మరో రౌండ్ చర్చలు జరగనున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి.యుద్ధం విషయంలో చర్చలు ఓ కొలిక్కి రాకపోవడం పట్ల అమెరికా అధ్యక్షుడు ట్రంప్ శుక్రవారం ఆగ్రహం వ్యక్తం చేశారు. యుద్ధ విరమణ చేయించాలన్న తన ప్రయత్నాలకు ఆ రెండు దేశాలు సహకరించడంలేదని తెలిపారు. ఘర్షణ ముగించేందుకు కొన్ని నెలలుగా జరుగుతున్న ప్రయత్నాలు విఫలమైనా, రష్యా-ఉక్రెయిన్ శాంతి ఒప్పందంలో పురోగతి సాధించలేకపోయినా చర్చల ప్రక్రియ నుంచి అమెరికా వైదొలిగేందుకు వెనుకాడబోదని స్పష్టం చేశారు.

### పౌరుల నివాసాలపై ఇజ్రాయెల్
# బాంబుల వర్షం

### సహాయక శిబిరాలపైనా దాడులు
### 70 మంది పాలస్తీనియన్ల మృతి

**గాజా,ఏప్రిల్19(జనంసాక్షి):**ఇజ్రాయిల్ సైన్యం గాజాపై మరోసారి బాంబుదాడికి పాల్పడింది. శుక్రవారం ఇజ్రాయిల్ సైన్యం గాజాలోని ఓల్డ్ సిటీ తుఫాతో సహా పలు ప్రదేశాల్లో ఇళ్లపైనా, సహాయక శిబిరాలపైనా బాంబు దాడికి పాల్పడింది. ఈ దాడి వల్ల 70 మందికిపైగా పాలస్తీనియన్లు మృతి చెందినట్లు వైద్య వర్గాలు మీడియాకు వెల్లడించాయి. ఇజ్రాయిల్ పాల్పడుతున్న వరుస దాడులవల్ల పాలస్తీనా ప్రజలు ఆకలితో అలమటిస్తున్నారని ఐక్యరాజ్యసమితి హెచ్చరించింది. తక్షణమే గాజా ప్రజలకు ఆహారం అవసరం అని.. తక్షణమే వారికి ఆహారాన్ని అందించాలని ఐక్యరాజ్యసమితి యొక్క ఆహార కార్యక్రమం అత్యవసర హెచ్చరికలను జారీ చేసింది. కాగా, ఇజ్రాయిల్ బాంబు దాడుల వల్ల ప్రజలు మానసికంగా ఎంతో కుంగిపోయారు. ఇజ్రాయిల్ దిగ్బంధనం వల్ల ప్రజలు వారి పిల్లలకు కనీసం ఆహారం కూడా పెట్టు-కోలేని దీనావస్థలో ఉన్నారని గాజాలోని మీడియా ప్రతినిధి తెలిపారు.



# మాకు బలంలేదు.. అందుకే పోటీచేయలేదు

సంస్థల కోటా ఎమ్మెల్సీ ఎన్నికలో పోటీకి కాంగ్రెస్, భారాస దూరంగా ఉంటున్న సంగతి తెలిసిందే. "కాంగ్రెస్, తెదేపా, భాజపాను ఎదుర్కొని కేసీఆర్ పార్టీ పెట్టారు. కేసీఆర్ దీక్ష, పోరాటంతోనే తెలంగాణ వచ్చింది. ప్రజలు ఏ పాత్ర ఇచ్చినా భారాస సమర్థంగా పోషిస్తుంది. చేసినవి చెప్పుకోనందుకే అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయాం. 17 నెలల్లో భారాస గ్రాఫ్ బాగా పెరిగింది. ప్రస్తుత ప్రభుత్వం హైడ్రా, మూసీ, హెచ్‌సీయూ భూముల పేరుతో అరాచకాలు చేస్తోంది. రాష్ట్ర భాజపా ఎంపీలు కాంగ్రెస్‌ను ఒక్క మాట కూడా అనరు. 17 నెలల్లో తెలంగాణకు భాజపా ఒక్క పైసా పని చేయలేదు. హెచ్‌సీయూ భూములపై మోదీ ఎందుకు విచారణ జరిపించట్లేదు? కాంగ్రెస్, భాజపా ఒక్కటే. మతం పేరిట రాజకీయాలను తెలంగాణ ప్రజలు ఆమోదించరు" అని కేటీఆర్ తెలిపారు.



# తమిళ మాధ్యమంలో వైద్య విద్యాకోర్సులు

### - ఈ అంశాన్ని పరిశీలిస్తున్నాం
### - ఆ రాష్ట్ర ఆరోగ్యమంత్రి ఎం.సుబ్రమణ్యం

**చెన్నై,ఏప్రిల్19((జనంసాక్షి):** త్వరలోనే తమిళ మాధ్యమంలో వైద్యవిద్యా కోర్సులుండే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు ఆరోగ్య శాఖామంత్రి ఎం.సుబ్రమణ్యం పేర్కొన్నారు. తమిళంలో వైద్యకోర్సులు బిజెపి లక్ష్యం అని ప్రధాని మోడీ కూడా ఇటీవల ప్రకటించారు. ఈ నేపథ్యంలో మంత్రి వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. సైదాపేట సడయప్పన్‌వీధిలో కొత్తగా నిర్మించిన ఓ ప్రైవేటు ఆస్పత్రిని ప్రారంభించిన సందర్భంగా మంత్రి సుబ్రమణ్యం మీడియాతో మాట్లాడుతూ..తమిళ మీడియం కామెంట్స్ చేశారు. ఎగ్మోర్‌లోని ప్రభుత్వ ప్రసూతి కేంద్రంలో ఇటీవల ప్రారంభించిన సంతాన సాఫల్య కేంద్రానికి ప్రజాదరణ పెరుగుతోందని, మదురై, సేలం, కోవై ప్రాంతాల్లో కూడా వీటిని ఏర్పాటు- చేయనున్నట్లు- ఆయన తెలిపారు. తమిళ మీడియంలో ఎంబీబీఎస్ పాఠ్యాంశాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నదే సీఎం స్టాలిన్ నేతృత్వంలోని ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. మూడేళ్ళ క్రితమే వైద్యవిద్యకు సంబంధించిన పాఠ్యపుస్తకాలను తమిళంలో తర్జుమా చేసే ప్రక్రియను తమిళనాడు -టె-స్ట్‌బుక్స్ సొసైటీ- పూర్తిచేసిందని తెలిపారు.

# సెక్టార్-3 సింగరేణి హైస్కూల్లో సీబీఎస్ఈ బోధనకు అనుమతి మంజూరు

- ధ్రువీకరణ పత్రం జారీ చేసిన సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్
- ఛైర్మన్ ఎన్.బలరామ్ ప్రత్యేక చొరవతో సింగరేణి పాఠశాలలో సీబీఎస్ఈ బోధనకు అనుమతి
- ఈ ఏడాది నుంచి తరగతుల ప్రారంభం




(ప్రత్యేక ప్రతినిధి/ జనం సాక్షి)

సింగరేణి ప్రాంతంలో కార్మికుల పిల్లలకు సెంట్రల్ సిలబస్ తో కూడిన విద్యను అందించాలన్న ఉద్దేశంతో సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ తీసుకున్న ప్రత్యేక చొరవతో సత్ఫలితానిచ్చింది. రామగుండం-2 ఏరియాలో గల సింగరేణి హైస్కూల్ సెక్టార్-3 పాఠశాలలో సీబీఎస్ఈ బోధనకు అనుమతి మంజూరు అయింది. ఈ మేరకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ శాఖ నుండి ఆ పాఠశాలకు అప్లికేషన్ ను మంజూరు చేస్తూ ఏప్రిల్ 19న సర్టిఫికెట్ జారీ అయింది. సింగరేణి విద్యాసంస్థల్లో విద్యా ప్రమాణాలు పెంపొందించాలన్న ఉద్దేశంతో ఏడాది క్రితం సంస్థ ఛైర్మన్ ఎన్.బలరామ్ సీబీఎస్ఈ వారిని సంప్రదించారు. సింగరేణి పాఠశాలలు అన్ని రకాల సౌకర్యాలతో, ల్యాబ్‌లు, క్రీడా మైదానాలు విశాలమైన తరగతి గదులు వంటి వసతులతో ఉన్నాయని, తగిన అర్హతలు గల బోధనా సిబ్బంది కూడా ఉన్నందువల్ల కార్మికుల పిల్లలకు ఉన్నత స్థాయి విద్యను అందించేందుకు ఈ పాఠశాలల్లో సీబీఎస్ఈ బోధనకు అనుమతించాలని కోరారు. దీనిపై గత ఏడాది డిసెంబరు నెలలో సీబీఎస్ఈ అధికారుల బృందం రామగుండం-2 ఏరియాలో గల సింగరేణి హైస్కూల్ ను గత ఏడాది డిసెంబర్ లో, ఈ ఏడాది ఫిబ్రవరిలో సందర్శించి అక్కడ గల వసతుల్ని పరిశీలించారు. సీ.బీ.ఎస్.ఈ బోధనకు ఈ పాఠశాల అనుకూలంగా ఉందని గుర్తించారు. ఈ నేపథ్యంలో మంగళవారం సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ఈ పాఠశాలకు తమ అఫ్లియేషన్ (3630560) మంజూరు చేస్తూ సర్టిఫికేట్ ను జారీ చేసింది. 1వ తరగతి నుంచి 8వ తరగతి వరకు సీబీఎస్ఈ తరగతులకు అనుమతులు ఇచ్చింది. దీంతో ఈ విద్యాసంవత్సరం నుంచి ఇక్కడ సీబీఎస్ఈ విద్యాబోధన ప్రారంభం కానుంది. సీబీఎస్ఈ బోధనతో సింగరేణి పాఠశాలలకు పూర్వవైభవం చేకూరనున్నదని కార్మిక సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సింగరేణి కాలరీస్ అభివృద్ధి కోసమే కాకుండా ఈ ప్రాంతంలో ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించేందుకు ఆయన ప్రత్యేక చొరవ చూపుతున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ప్రాంగణంలోనూ సీబీఎస్ఈ పాఠశాలను నెలకొల్పేందుకు చర్యలు తీసుకోనున్నట్లు సీఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు.

# జెఈఈ ప్రవేశ పరీక్షలో బీసీ గురుకుల విద్యార్థుల విజయభేరి

- 63 మంది విద్యార్థులు క్వాలిఫై
- అభినందించిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంజేపి కార్యదర్శి బడుగు సైదులు




హైదరాబాద్ (జనంసాక్షి) : జాతీయ స్థాయిలో ఐఐటి, ఎన్ ఐటి లో 2025 - 26 సంవత్సరంలో ప్రవేశం కోసం నిర్వహించిన జెఈఈ మెయిన్స్ ప్రవేశ పరీక్ష లో బీసీ గురుకుల పాఠశాల విద్యార్థులు అధిక సంఖ్యలో అర్హత సాధించారు. 90 కి పైగా పర్సంటైల్ 9 మంది విద్యార్థులు సాధించగా మొత్తం 63 మంది విద్యార్థులు క్వాలిఫై అయ్యారు.

**పర్సంటేజ్ సాధించిన విద్యార్థులు..**

ఎం నవదీప్( 97.43)వై రాజశేఖర్ రెడ్డి (94.10)డి తరుణ్(93.02) ఆర్ వరుణ్ (91.68)ఎన్ శ్రీకాంత్(91.68) డి ఆశిష్(91.12) సిహెచ్ . సాయి ప్రసన్న(90.46), అమ్మాయిలు ఎం జాహ్నవి(92.08) కే స్వాతి(91.82). మొత్తం 63మంది విద్యార్థులు అర్హత సాధించగా వారిలో 32 మంది అబ్బాయిలు, 31 మంది అమ్మాయిలు ఉన్నారు. 80 కంటే ఎక్కువ పర్సంటైల్ సాధించిన వాళ్లలో 23 మంది అబ్బాయిలు, 18 మంది అమ్మాయిలు ఉన్నారు. అధిక పర్సంటైల్ సాధించిన, క్వాలిఫై అయిన విద్యార్థులను సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఎం జె పి కార్యదర్శి బడుగు సైదులు అభినందించారు.







## సింగరేణి పాఠశాల రిటైర్డ్ సీనియర్ ఉపాధ్యాయుడు భీంరావ్!



(ప్రత్యేక ప్రతినిధి/ జనంసాక్షి) : రిటైర్డ్ సింగరేణి పాఠశాల సీనియర్ ఉపాధ్యాయుడు, నల్ల బంగారు నేల లోని మందమర్రి, రామకృష్ణా పూర్ లలోనీ హై స్కూల్స్ లో పని చేసిన డాక్టర్ టి. భీంరావ్ శుక్రవారం పోరంకి, విజయవాడ లో నీ తన ఇంటిలో మరణించారు. శనివారం అంత్యక్రియలు నిర్వహించారు. భీంరావ్ పలు సామాజిక, విజ్ఞాన కార్యక్రమాలలో చాలా యాక్టివ్ గా ఉండే వారు. సింగరేణియుతో ఆయనకు మంచి అనుబంధం ఉండేది! సమాజ సేవ లో ముందు వరుసలో ఉండే మనిషి కష్టాల్లో ఉన్న వారికి మంచి అండ దండగా ఉండేవారు. ఇటీవల ప్రముఖ వ్యాపార వేత్త వీర భద్ర రావ్ సంతాప సభ కు కూడా వచ్చి ఓ నాలుగు రోజులు ఉండి, సింగరేణి లోని అనుబంధ కుటుంబాలతో కలిసి వెళ్ళారు! భీం రావ్ సార్ ఒక మంచి వక్త కూడా కావడం విశేషం!

# తలసేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు అభినందనీయం

- టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో-కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా
- 53 యూనిట్ల రక్తం సేకరణ





హైదరాబాద్, ఏప్రిల్ 19 (జనంసాక్షి) : తలసేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో-కన్వీనర్, ఆర్య వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీతో కలిసి ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ యువజన విభాగం (ఐవిఎఫ్) మరియు కామారెడ్డి రక్తదాతల సమూహం ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం కూకట్ పల్లి మాధవరం నగర్ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ తలసేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన యువజన విభాగం రాష్ట్ర నాయకులు కాపర్తి నాగరాజు,ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు ను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. దేశంలోనే తలసేమియా చిన్నారుల కోసం అత్యధిక యూనిట్లను సేకరించిన సంస్థగా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్,కామారెడ్డి రక్తదాతల సమూహం ఆవిర్భవించడం జరిగిందని అన్నారు.నేటి వరకు 2400 యూనిట్ల రక్తాన్ని అందజేశామని, ఈ శిబిరాలను విజయవంతం నిర్వహిస్తున్న డాక్టర్ బాలు సేవలు ఎంతగానో అభినందనీయం అని అన్నారు.రక్తదాతలకు ప్రశంస పత్రాలను,పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రోజా దేవి, ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు పార్శి ప్రకాష్,యూత్ అధ్యక్షులు కట్ట రవికుమార్,నాయకులు చంద్రకాంత్,సంజీవ రెడ్డి,లక్ష్మీ నారాయణ, రమేష్, నిర్వాహకులు నవీన్, నగేష్, అజిత్, శివకుమార్, ప్రవీణ్,ఐవిఎఫ్ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్,నరేష్,రామకృష్ణ,సాయి,జమీల్,వెంకటరమణ పాల్గొన్నారు.

# అమాయక యువతులతో వ్యభిచారం

- గుట్టురట్టు చేసిన పోలీసులు

హైదరాబాద్, ఏప్రిల్19 (జనంసాక్షి) : సికింద్రాబాద్ పరిధిలో వ్యభిచారం నిర్వహిస్తున్న ముఠా గుట్టు రట్టు అయ్యింది. రాంగోపాల్‌పేటలోని బాపుబాగ్ కాలనీలో ఓ ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్న ముఠాను పోలీసులు శనివారం అదుపులోకి తీసుకున్నారు. ఉద్యోగాల కోసం హైదరాబాద్ వచ్చిన అమాయక యువతులకు మాయమాటలు చెప్పి వ్యభిచారంలోకి దింపుతున్నారు. ఈక్రమంలో సమాచారం అందుకున్న పోలీసులు.. స్వప్న అనే మహిళ యువతులను వ్యభిచారంలోకి లాగుతున్నట్లు గుర్తించారు. దీంతో వ్యభిచారం నిర్వహిస్తున్న ఇంటిపై పోలీసులు దాడులు చేశారు. ముఠా నుంచి ఇద్దరు యువతులను రక్షించారు. ముఠాలోని మహమ్మద్ అవియాస్, హుస్సేన్‌లను పోలీసులు అరెస్టు చేశారు. పరారీలో ఉన్న లడ్డు, స్వప్న కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# నక్సలైట్ల వారసులు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు

- తెలంగాణలో వక్ఫ్ ఆస్తులు, ఆదాయ వ్యయాలపై శ్వేత పత్రం విడుదల చేయాలి
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
- జీహెచ్ఎంసీ స్థానిక ఎమ్మెల్సీ ఎన్నికలపై దిశానిర్దేశం



హైదరాబాద్ (జనంసాక్షి) : జీహెచ్ఎంసీ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటింగ్ దూరంగా ఉండాలని బీఆర్ఎస్ తీసుకున్న నిర్ణయంతోపాటు ఎన్నికల్లో పోటీ చేయని కాంగ్రెస్ పైనా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రస్థాయిలో నిప్పులు చెరిగారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలకు దూరంగా ఉండేది, ఓటింగ్ ను బహిష్కరించేది నక్సలైట్లు మాత్రమేనని అన్నారు. ఆ నక్సలైట్ల వారసులే కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలని మండిపడ్డారు. అలాంటి పార్టీలను రాబోయే ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల విప్ లకు భయపడి ఓటింగ్ కు దూరంగా ఉన్నా, మజ్లిస్ పార్టీని గెలిపించినా ఆయా పార్టీల కార్పొరేటర్ల రాజకీయ భవిష్యత్తు ఖతం కాబోతోందని హెచ్చరించారు. తెలంగాణలోని 85 శాతం హిందువులంతా తీవ్రమైన ఆగ్రహంతో ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. విప్ లకు భయపడి నిర్ణయం తీసుకుంటారో, ఓటింగ్ కు హాజరై మజ్లిస్ ను ఓడిస్తారో తేల్చుకోవాలని కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్పొరేటర్లకు సూచించారు. హైదరాబాద్ బర్కత్ పురాలోని బీజేపీ సెంట్రల్ జిల్లా కార్యాలయంలో నగర కార్పొరేటర్లు, ముఖ్య నాయకులతో బండి సంజయ్ సమావేశమయ్యారు. పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల రామచంద్రారెడ్డి, డాక్టర్ మనోహర్ రెడ్డి, కాసం వెంకటేశ్వర్లు, గౌతమ్ రావు, రాంచంద్రరావు, లంకల దీపక్ రెడ్డి, ప్రకాశ్ రెడ్డి, గుండగోని భరత్ గౌడ్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై పార్టీ నేతలకు సంజయ్ దిశానిర్దేశం చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ఎన్నికల్లో పోటీ చేయడానికి అభ్యర్థులే దొరకడం లేదన్నారు. రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించే బాధ్యత పార్టీ తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఓటింగ్ దూరంగా ఉండాలంటూ బీఆర్ఎస్ కార్పొరేటర్లకు విప్ జారీ చేయనున్న విషయాన్ని మీడియా ప్రస్తావించగా "విప్ లు, గివ్ లు ఏమీ పనిచేయవు. ఎందుకంటే జీహెచ్ఎంసీ పాలక మండలి గడువు ఇంకా 6 నెలలు మాత్రమే. పొరపాటున ఆ పార్టీల విప్ కు భయపడి కార్పొరేటర్లు మజ్లిస్ కు ఓటేసినా, ఎన్నికలకు దూరంగా ఉన్నా వాళ్ల పని ఖతమైనట్లే. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు జీహెచ్ఎంసీ ఎన్నికల్లో నూకలు చెల్లినట్లే"అని పేర్కొన్నారు.

# నాన్న లేకున్నా..అమ్మ కష్టపడి చదివిస్తోంది

- అమ్మకోసం ఇకనుంచి మంచిగా చదువుకుంటా
- కన్నీళ్లు పెట్టించిన చిన్నారి సాత్విక ప్రసంగం
- భావోద్వేగానికి గురైన హరీష్ రావు



సిద్దిపేట, ఏప్రిల్19 (జనంసాక్షి) : ముక్కుపచ్చలారని ఓ చిన్నారి కథ విని మాజీ మంత్రి హరీశ్‌రావు భావోద్వేగానికి లోనయ్యారు. తండ్రి చనిపోయినా కష్టపడి చదువుతున్న ఆ చిన్నారి కథ విని కన్నీళ్లు పెట్టుకున్నారు. సిద్దిపేటలో స్కూల్ విద్యార్థులకు 'భద్రంగా ఉండాలి.. భవిష్యత్‌లో ఎదగాలి' అనే అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓ చిన్నారి మాట్లాడుతూ.. నా పేరు సాత్విక.. నేను ఇక్కడికి రావడానికి మా అమ్మే కారణం.. నేను సెకండ్ క్లాస్‌లో ఉన్నప్పుడు మా నాన్న చనిపోయాడు. అప్పటినుంచి మా అమ్మే నన్ను మంచిగా చూసుకుంటుంది. కానీ నేనే ఊరికే తిడుతుండేదాన్ని. నేను ఇప్పటినుంచి మా మమ్మీని మంచిగా చూసుకుంటాను. మా మమ్మీకి మంచి పేరు తీసుకువస్తాను. ధన్యవాదాలు అని ఆ చిన్నారి వలవలా ఏడ్చేసింది. ఇక ఆ చిన్నారి చెప్పిన మాటలకు.. హరీశ్‌రావు కూడా కన్నీరు పెట్టుకున్నారు. సాత్వికను దగ్గరకు చేరదీసి ఏడ్వొద్దని చెప్పారు. తన పక్కన కూర్చోబెట్టుకుని ఆ పాపను ఓదార్చారు. అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ.. అమ్మానాన్నల గౌరవాన్ని తమకు అర్థమయ్యేట్టు- చెప్పి, వాళ్ల విలువ తెలిసేటట్టు- చెప్పి, మనందరికి కళ్లు తెరిపించినటువంటి పిల్లలను చప్పట్లతో అభినందించాలి. ఈ పిల్లల బాధలు విని ప్రతి ఒక్కరూ రియలైజ్ కావాలి. తల్లిదండ్రుల విలువ ఏంటో అర్థమైందని అనుకుంటున్నా.. ఐ లవ్ మై పేరెంట్స్, ఐ లవ్ మై టీచర్స్ అని ప్రామిస్ చేయండి.. జీవితాంతం తల్లిదండ్రులు, టీచర్లను ప్రేమించాలి. అమ్మ కంటే మంచి కోరుకునే వారు ఈ భూమ్మీద ఎవరూ ఉండరు. ఫోన్లు చూస్తూ టైమ్ వేస్ట్ చేయొద్దు. అమ్మ మాట వినండి.. గౌరవించండి.. ఇవాళ్టి నుంచి మీ అందరిలో మార్పు వస్తుందని ఆశిస్తున్నా అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# జేఈఈ మెయిన్స్ 2025 ఫలితాలలో శ్రీ చైతన్య విద్యాసంస్థల ప్రభంజనం



కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 19 (జనంసాక్షి) : జేఈఈ మెయిన్స్ 2025 ఫలితాలలో జాతీయ స్థాయిలో శ్రీచైతన్య విద్యార్థుల అద్భుత ర్యాంకులు సాధించారని విలేఖర్ల సమావేశంలో చైర్మన్ యం. రమేష్ రెడ్డి తెలిపారు. శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ యం.రమేష్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ యం. రోహిత్ 17, టి. కుందన్ 814, పి. ఈశ్వర్ ముఖేష్ 1275, యం. అంజలి 2575, బి. అక్షర 2992.యం. తరుణ్ 5949, జి.నందిని 7464 ర్యాంకులు సాధించారని తెలిపారు. 20,000 లోపు 15 మంది విద్యార్థులు సాధించినందుకు అభినందనలు తెలిపారు. జేఈఈ మెయిన్స్ లో 3026 పరీక్షకు హాజరు అయిన వారిలో 40% మంది విద్యార్థినీ విద్యార్థులు అడ్వాన్స్ కు క్వాలిఫై అయినారని అనునిత్యం పర్యవేక్షణ , జెఇఇ మెయిన్స్ పరీక్ష నిర్వహించే వరకు శ్రీచైతన్య విద్యార్థులలో ఆత్మస్థైర్యం నింపడం వలన నేడు రోజు ఇంతటి ఘన విజయం సాధించగలిగామని తెలిపారు.శ్రీచైతన్య విద్యార్థులు జెఇఇ మెయిన్స్ సాధించడంలో తమ సత్తా చాటారని మా శ్రీచైతన్య విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి ప్రతిష్టాత్మక విజయం సాధించారని సంస్థ స్థాపించిన నాటి నుండి అన్ని పోటి పరీక్షలలో శ్రీచైతన్య విద్యార్థులు రాణిస్తున్నందుకు ఆనందం వ్యక్తపరుస్తున్నామని తెలిపారు. జేఈఈ మెయిన్స్- 2025 లో అత్యున్నత మార్కులు సాధించిన శ్రీ చైతన్య అణిముత్యాలను, వారి తల్లిదండ్రులను మనస్పూర్తిగా చైర్మన్ రమేశ్ రెడ్డి అభినందించారు. ఈ విజయ సాధనకు ప్రత్యక్షంగా , పరోక్షంగా తోడ్పడిన మా శ్రీచైతన్య ఆధ్యాపక బృందానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య కళాశాలల డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి, డీన్ జగన్ మోహన్ రెడ్డి, జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ మల్లారెడ్డి, రాధాక్రిష్ణ , మోహన్రావు, ఎజియం శ్రీనివాస్, అధ్యాపక , అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్ ఫలితాల్లో కరీంనగర్ ట్రినిటీ సత్తా




కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 19 (జనంసాక్షి) : జేఈఈ మెయిన్ ఫలితాల్లో ట్రినిటీ జూనియర్ కళాశాలలు, కరీంనగర్ విద్యార్థినీ, విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ ఫలితాలలో ఏ. రఘుపతి జాతీయ స్థాయిలో 138 వ ర్యాంకు, ఏ. హేమంత్ 162 ర్యాంక్. డి. సాయిసరణ్ కుమార్ 313 ర్యాంక్. ఎస్. పరమేశ్వర రెడ్డి 344 ర్యాంక్, ఏ.. ఫణీందర్ 409 ర్యాంక్, ఆర్. సాయి కిషోర్ 587 ర్యాంక్, వి.అదీప్ 751 ర్యాంకీ, డి. మహేష్ 974 ర్యాంక్, ఆర్. మనోజ్ 1262 ర్యాంక్, బి సిద్దిక 1551 ర్యాంకును సాధించారు. కేవలం కరీంనగర్ ఒకే బ్రాంచ్ నుండి 1000 లోపు 8 ర్యాంకులతో పాటు పరీక్షకు హాజరైన విద్యార్థులలో 83% మంది ఉత్తమ ర్యాంకుల తోపాటు జేఈఈ అడ్వాన్స్ పరీక్షలకు అర్హత సాధించారన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విద్యార్థుల అభినందన కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల ఫౌండర్ చైర్మన్ దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, నిర్దిష్టమైన ప్రణాళిక, ఉన్న తమైన విద్యా బోధన తో కూడిన విధానంలో, నిష్ణాతులైన అధ్యాపకుల పర్యవేక్షణలో ఈ ర్యాంకులు సాధించడమైందని తెలిపారు. విద్యార్థులలో నిగూఢమై ఉన్న శక్తిని వెలికి తీయడానికి అన్ని మార్గాలు, పద్ధతులు పాటించడం జరుగుతుంది అని తెలుపుతూ ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు. అందుకు సహకరించిన తల్లి తండ్రులకు, శిక్షణని అందించిన అధ్యాపకులకు అభినందనలు తెలిపారు. వీరే కాకుండా గతంలో ట్రినిటీ విద్యాసంస్థలో విద్యనభ్యసించిన కుమారి కన్నం హరిణి, ఇటీవల ప్రకటించిన టి ఎస్ పి ఎస్ సి గ్రూప్-1 ఎగ్జామ్స్ లో 55 ర్యాంక్, కేటగిరీలో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించారని తెలియజేశారు. రాబోయే అడ్వాన్స్ పరీక్షల్లో మరిన్ని ఉత్తమ ర్యాంకులు సాధించి పేరొందిన ఐఐటి సంస్థలలో తమ విద్యార్థులు సీట్లు సాదిస్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేస్తూ, అందుకు తగిన విధంగా ఉత్తమ శిక్షణ కొనసాగుతుందని తెలియజేశారు. విద్యార్థుల అభినందన సభలో పాల్గొన్న ట్రినిటీ కళాశాలల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ... ఉత్తమ ర్యాంకుల సాధన కేవలం ట్రినిటీ కళాశాలలకే సాధ్యమని, ఉత్తమ విద్యభోదనను అందించడంలో ట్రినిటీ యాజమాన్యం, అధ్యాపకులు ఎప్పుడు ముందుంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు తో పాటుగా వివిధ బ్రాండ్ల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

### నాడు ఇంద్రవెల్లి.. నేడు ఛత్తీస్‌గడ్

# ఇంద్రవెల్లి ఘటనకు 44 ఏళ్ళు



ఈ దేశం మూల వాసులైన ఆదివాసులు వాళ్ల ఆచారం సంప్రదాయం వాళ్ళ కులదేవతను కొలుచుకోవడానికి సాంప్రదాయ బద్ధకముగా ఆదివాసులు వాళ్ల ఆరాధ్య దేవతలను కొలుచు కోవడానికి అనవతిగా ఇంద్రవెల్లిలో ఆదివాసి ప్రజలందరూ ప్రతి సంవత్సరం జాతర జరుపు కునే పద్ధతి లో భాగంగా 1981 ఏప్రిల్ 20 జరిగే జాతరకు ప్రభుత్వ పరంగా అనుమతులు తీసుకొని వాళ్లు వాళ్ల సాంప్రదాయ బద్ధకముగా జరుపుకొను సభకు అత్యధికంగా ప్రజలు రావడము అప్పుడున్న ప్రభుత్వానికి నచ్చలేదు దానితో ప్రభుత్వం వెంటనే అత్యవసర సమావేశం ఏర్పరచుకొని 144 సెక్షన్ విధించడం జరిగినది నలుగురు కలిసి తిరగవద్దని గుంపు లు గుంపులుగా కలిసి ఉండవద్దని కలసి తిరుగుతే చట్ట ప్రకారంగా చర్యలు తీసుకుం టామని పోలీసు యంత్రాంగం హుకుం జారీ చేయడం జరిగినది. అయినప్పటికీ ఆదివాసు లు వాళ్ళ మాటను లెక్కచేయ కుండ సాంప్రదాయ పద్ధతిలో భాగంగా కార్యక్రమం నిర్వహిం చుకోవడానికి ముందు కు కొనసాగుతున్నారు ఆ క్రమములోనే అక్కడ చేరుకున్న ఒక కానిస్టేబుల్ ఆదివాసి మహిళ పైన దురుసుగా ప్రవర్తించడంతో ఆదివాసులు తమ ప్రాణాని కన్న పద్ధతికి విలువ నిచ్చే ఆదివాసులు ఒక్కసారిగా తిరుగు బాటుకు సిద్ధమై పోలీసు ప్రవర్తన పై విసుకు చెంది మహిళ తన చేతిలో ఉన్న కొడవలితో పోలీసు పైన దాడి చేయడం జరిగినది ఇదే అదును కొరకు ఎదురు చూస్తున్న పోలీసు వాళ్ళు విచక్షరైతంగా వాళ్ళ పైన లాఠీచార్జి తో పాటు ఫైరింగ్ ఓపెన్ కాల్పులు చేయడం తో వందల వేల సంఖ్యలో ఆదివాసులకు గాయాలు అవుతూ అనేకమంది ప్రజలు ప్రాణాలు కోల్పోవడం జరిగినది.


అక్కడ జరిగిన సంఘటన జలియన్ వాలబాగ్ మరిపించడం తో అక్కడి పరిస్థితులు మారిపోయినాయి. ఈ దేశ స్వాతంత్రం కోసం జలియన్ వాలబాగ్ లో ప్రజలందరూ ఒక సమావేశము జరుపుకుంటున్న సందర్భంలో ప్రభుత్వము పర్మిషన్ ఇచ్చి వాళ్లు జరుపుకున్న సభకు చుట్టూ ఎత్తైన గోడలతో కట్టడాలు ఉన్న ప్రదేశంలోని ఎన్నుకొని ప్రజలందరూ సమావేశంలో మునిగిన తర్వాత గేట్లు బంద్ చేసి నాటి బ్రిటిష్ ప్రభుత్వం విచక్షరహితంగా పోలీసు కాలుపులు జరిపి వేల సంఖ్యలో ప్రజలను కాల్చి వేయడం జరిగింది. భారతదేశ చరిత్రలోనే కాకుండా ప్రపంచ దేశాల్లో చరిత్రలో జలియన్ వాలబాగ్ చరిత్ర నిలిచిపోయినది అదేవిధంగా నేడు భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత నల్లవాని పాలనలో ఇంద్రవెల్లి సభ మరో జలియన్ వాళ్ళ బాబుగా నిలిచిపోవడానికి ఇదే నిజమైన చరిత్ర ఆనాటికి ఈనాటికీ ప్రభుత్వ పాలన విధానంలో ఎలాంటి మార్పు లేదు ఓన్లీ పేర్లు మార్పు తప్ప పాలన విధానంలో ఎలాంటి మార్పులు లేవు.

ఈ దేశంలో ఉన్న ఖనిజ సంపదను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టడానికి. అప్పటి తెల్ల వాళ్ళ పాలన కన్న నేటి నల్ల వాళ్ళ పాలన విధానంలోని పాలకులు ఆదివాసుల పైన అనేకమైన దాడులు చేస్తూ చిత్రహింసలకు గురి చేస్తూ వాళ్ళ గూడాలను తగలబెడుతూ అనేకమంది మహిళలను చంపుతూ అత్యాచారాలు చేస్తూ దేశ చరిత్రలో ఎక్కడ జరగని విధంగా మన దేశంలో జరుగుతున్నది అని చెప్పుకోవడానికి బాధ కలిగించే విధంగా ఈరోజు ఈ పాలకులు ప్రవర్తిస్తున్నారు. భారతదేశంలోని చత్తీస్గడ్ రాష్ట్రం అక్కడి ఆదివాసుల పైన జరుగుతున్నటువంటి దాడులు వర్ణించడానికి అంతుబట్టని విధముగా ఉంది దండకారణ్యంలో ఉన్న ఖనిజ సంపదను దోచుకోవడానికి కార్పొరేట్ సంస్థలు చేస్తున్న కుట్రలలో భాగమే భారతదేశం సైన్యం చేత అత్యంత దారుణమైన సంఘటనలకు పాల్గొనే విధంగా సైన్యాన్ని ఈరోజు భారత ప్రభుత్వము ఆదివాసుల గ్రామాల మీద కు పంపిస్తూ ఆ గ్రామంలో నివసించే ప్రజల పైన ముకుమ్మడి దాడులు చేస్తూ వాళ్ళ ఇండ్లను కూల్చివేస్తూ వాళ్ల తినుబండారాల్లో నీళ్లల్లో కలుపుతూ నాలుగు సంవత్సరాల పాప నుండి 60 సంవత్సరాల ముసలి వయసు మహిళ లను చూడ కుండా అత్యంత కిరతకంగా దారుణంగా హింసిస్తూ చంపుతున్నారు, కార్పొరేటర్ సంస్థలను కాపాడాడం కోసం పాలకులు ఇంతటి దయనీయస్థితికి దిగ జారిపోతు ఒదని దేశ ప్రజలు ఊహించలేని విధంగా నేడు భారతదేశ ప్రభుత్వం పాలన కొనసాగుతున్నది.

దేశానికి స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు గడుస్తున్నా నా దేశ ప్రజలు ఇంకా ఒక రూపాయికి కిలో బియ్యం ఇచ్చే ప్రభుత్వ విధానాలు మీదనే ఆధారపడి ఉంటూ ఆ బియ్యం తీసుకువచ్చి తింటున్నారంటే ఈ దేశం ఎంత అభివృద్ధిలో ఉన్నదని మనం అంచనా వేసుకోవచ్చు ఇప్పటికే ఈ ప్రభుత్వాలు ఈ దేశంలో ఉన్నటువంటి ఒక ప్రభుత్వ రంగ సంస్థలన్నీటిని ప్రైవేటు సంస్థలకు అప్పడంగా అమ్మి వేసినారు. ఈ దేశ పాలకుల చేతుల నుండి అత్యంత భయంకరంగా ఉన్నటువంటి నిరుద్యోగ సమస్య దేశానికే ప్రమాదముగా మారిన పరిస్థితులు పాలకులు తయారు చేసినారు. దానితోపాటు నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తకడం వాటికి అనుగుణముగా మనిషికి పనికి చేసే కూలి రేట్లు పెంచకపోవడం దీనితో ప్రజలందరు అష్ట కష్టాలకు గురి అవుతున్నారు. ఈ దేశంలో రాజకీయ పాలక వ్యవస్థ మారనంత కాలం ప్రజలు తిరుగుబాటు చేస్తూనే ఉంటారు ఆ విషయాలను గ్రహించక రాజకీయ పార్టీలు పోలీసు వ్యవస్థతో ప్రజలను అణిచివేయాలని చూడడం, ప్రశ్నించే గొంతులను నొక్కడం సిగ్గు చేటు నాడు ఇంద్రవెల్లి నుండి నేడు చతిస్గడ్ రాష్ట్రంలోని ఆదివాసుల వరకు జరుగుతున్న సంఘటనలు ఇంద్రవెల్లి బాట లో కొనసాగుతున్నది. ఏది ఏమైనా తూర్పు మధ్య భారతన ఆదివాసుల పై మరణహోమంపై ఇప్పటికైనా పాలకులు ఆలోచించి ఆదివాసులపై జరుగుతున్న దాడులను అక్కడ ఉన్న భారత సైన్యాన్ని వెంటనే ఉపసంహరి ంచుకోని ప్రజలు ప్రశాంతంగా జీవించేటువంటి స్వచ్ఛ ను కల్పించ వలసిన బాధ్యత నేటి పాలకులపై ఉండాలి. అప్పుడే పాలక వ్యవస్థను ప్రజలు గౌరవించడం జరుగుతుంది. అది జరగ నంత కాలం ప్రజలనుండి తిరుగుబాటు తప్పదు ప్రజలే చరిత్ర నిర్మాతలన్న సత్యాన్ని పాలకులు తెలుసు కోవాల్సి ఉంది...

**-వేదాంత్**

# భారత్‌మే హిందీహి కభీ ఉర్దూ థీ




భారత్‌లో మాట్లాడే హిందీ మరియు ఉర్దూ భాషను విడదీయలేము. చరిత్ర కారులు రైటర్ లు భారత్ మే హిందీహి హిందీ కబీ ఉర్దూ థీ. అంటారు. హిందీ ఉర్దూ భాషకు వ్యాపక సమానత్వం ఉంది. ఇటీవల ఒక ప్రభుత్వ సైన్ బోర్డు లో ఉర్దూ కూడా ఉండడాన్ని, అభ్యంతరం తెలుపు తూ ఒక హిందూ వాహిని లాంటి సంఘం నుంచి ముంబైకి చెందిన మహిళ సుప్రీం కోర్టుకు వెళ్లగా కోర్టు ఆమె వాదనను కొట్టి వేస్తూ కోర్టుల్లో కూడా ఉర్దూ భాషను వాడుతామ న్నారు. సుప్రీం కోర్టు ఉర్దూను గంగా జమున తహేజీబ్ అని పేర్కొంది.

**ద్వేషం వివేకాన్ని పంచర్ చేసింది.**

జడ్జిలు తమ మాటల్లో దేశంలో ద్వేషం మనుషుల వివేకాన్ని పంచర్ చేసేసాయి. అన్నారు. మహారాష్ట్ర హైకోర్టు లోనూ ఆమె కేసు కొట్టేశారు. ఇంత కన్నా ఎక్కువ కేవలం ఉర్దూ ను ముస్లింల భాష మాత్రంగానే చూస్తూ ద్వేషం పెంచుకున్న వారికి బుద్ధి చెప్పడం ఉంటుందా. సుప్రీంకోర్టు దీని మీద 36 పేజీల జడ్జిమెంట్ ఇచ్చింది. ఇటీవల ఉత్తర్ ప్రదేశ్ అసెంబ్లీలో ఉర్దూను అక్కడి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కట్ ముల్లాల భాష అంటాడు. వందేళ్ల చరిత్ర ఉన్న రూఅబ్జ షర్బత్ను పట్టుకొని తన ఎందుకు పనికిరాని షర్బత్ను మార్కెట్ చేసుకోవడం కోసం మజీద్, మదర్సాల షర్బత్ అంటాడు.

**భాషలోనూ విభజన.**

వీరు దేశంలో మనుషుల మధ్యన కులమతాలకు అతీతంగా జీవిస్తున్న భారతదేశంలో హిందూ ముస్లిం సిక్కు ఈసాయి అంటూ విభజన రాజకీయాలు చేస్తున్నారు. ఒక వర్గం ప్రజలను అవమానాలకు గురి చేస్తున్నారు. ఇప్పుడు మతం పోయింది, భాష మీద పడ్డారు.

**ఉర్దూ కా అరబిక్ యుగ్**

ప్రముఖ రచయిత చరిత్రకారుడు శంషుర్ రెహమాన్ ఫరూకి హిందీలో రాసిన ,ఉర్దూ కా అరబిక్ యుగ్, అనే పుస్తకం తప్పకుండా చదవాల్సిందే!

ఈ పుస్తకంలో చాలా ఉర్దూకు సంబంధించి విషయాలు తెలుసుకునే అవకాశం ఉంటుంది. 150, 200 సంవత్సరాల క్రితం నుంచి కూడా మనుషులను ఏదో ఒక పేరిట విడదీసి పాలన చేయడం బ్రిటిష్ వారు నేర్పిపోయారు. ప్రస్తుత పాలన చూస్తా ఉంటే అదే రిపీట్ అవుతుందా? అనే అనుమానాలు కలుగుతున్నాయి బాబర్ కన్నా ముందు భారత్ లో ఉర్దూ ఉంది. మధ్యప్రదేశ్ ఉత్తర ప్రదేశ్ మహారాష్ట్రలలో ఇటు ఆంధ్రప్రదేశ్ లోని దక్కన్ ప్రాంతం అంతా కూడా కోర్టులలో ఉర్దూ పదాలు నేటికీ వాడుతారు. గుజరాత్, హైద్రాబాద్, ఢిల్లీ లలో ఉర్దూను జుబానే మొహల్లా , షెహర్ అని కూడా అనే వారు అంటారు ఆయన పుస్తకం లో ఫారూకీ. ఉత్తర భారతంలో డిల్లీని దక్కన్ అనేవారు, హిందీ ఉర్దూకా నామ్ గుజిరీ అనే వారు అంటారు ఫరూకి. బ్రిటిషర్స్ ఉర్దూ ను ముస్లింల భాష అని హిందీవి, హింద్వి అని హిందీ నీ రకరకాల పేర్లతో పిలిచే వారట. అందుకే భాష కు మతానికి ముడి పెట్ట వద్దు. మరీ హిందీ ఉర్దూ కు విడదీయ రాని అనుబంధం ఉంది.

**అన్ని భాషల్లో కవులు రచయితలు.**

హిందూ ముస్లిం సిక్కు ఈసాయిలు అందరిలో కవులు రచయితలు ఉన్నారు. భాష తో సంబంధం లేకుండా రచనలు చేసారు. ఇంకా చేస్తూనే ఉన్నారు. ముషాయరలలో పాల్గొంటున్నారు. జాగో తేరుకోకపోతే విద్వేషం అనే అంధ ఆ వివేకంలో ఉంటే అలాగే ఉండి పోతారు. పంజాబీలకు లిపి లేని సమయంలో ఉర్దూలోనే వారి ఉత్తర ప్రత్యుత్తరాలు ఉండేవట.



**ఎండి. మునీర్**
సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషకులు
9951865223

# ఆర్ కృష్ణయ్య.. ఉద్యమ రూపాలు

మంత్రుల ఘెరావ్., ముఖ్యమంత్రుల ఘెరావ్. సభలు సమావేశాలు, అఖిల పక్ష సమావేశాలు, ఆఫీసుల్లో దిగ్బంధం, మంత్రులతో ముఖ్య మంత్రులతో చర్చలు, అధికారులతో చర్చలు, కేంద్ర మంత్రులతో ప్రధాన మంత్రులతో చర్చలు విజ్ఞాపనాలు, జంతర్ మంతర్ డిల్లీలో ప్రదర్శనలు,, ఇలా ఎన్నో! నిరుద్యోగుల తరఫున ఉద్యోగ నియామకాలకోసం, హాస్టల్ల పెంపు, గురు కుల పాఠశాలల పెంపు, ఆయా పార్టీల్లో బీసీలకు టికట్లకై నామినేటెటెడ్ పోస్టులకై, స్వయం ఉపాధికై లోన్ల గురించి, ఇళ్ల పక్కా ఇళ్ల గురించి బీసీల రాజకీయ అధికారం గురించి.. ఇలా అనేక వైవిధ్య పోరాటాలు నిర్వహించారు. ఎందరో నాయకులుగా ఎదిగి స్వతంత్ర నాయకులు గా ఉద్యమాలు చేస్తున్నారు. వారిలో చాలా మంది ఆర్ కృష్ణయ్యగారి నాయకత్వంలో కర్ఫీదు పొందిన వారే.

కెసీఆర్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేసిన ఉద్యమాలు వేరు, బీసీల కోసం ఆర్ కృష్ణయ్య చేసిన ఉద్యమాలు నడవేరు.రెంటికి లక్ష్యాల్లో వైవిధ్యం ఉంది. 1996 నుండి వేగం పుంజుకున్న మలి తెలంగాణ ఉద్యమాలపై చంద్రబాబాబు ప్రభుత్వం తీవ్ర నిర్బంధాలు ప్రయోగించింది. 2001 లో ముందుకు వచ్చిన కెసీఆర్ ఇక అలాంటి ఉద్యమ బాటలు మంచివి కావని భారీ బహిరంగ సభలు ఎన్నికల్లో పోటీ, రాజీనామాలు ఉప ఎన్నికలు వంటివిపోరాట రూపాలుగా మలిచారు. సాహిత్య సాంస్కృతిక కళారూపాలు జర్నలిస్టు భావ జాల ఉద్యమాలు వేగ వంతం అయ్యాయి. బీసీ ఉద్యమాలు ప్రధానంగా సామాజిక ఉద్యమాలు.

ఆర్ కృష్ణయ్యగారు ఇతరులను ఎదిగించడమే కాకుండా తాను కూడా ఎమ్మెల్లేగా, పార్లమెంటు రాజ్య సభ సభ్యులుగా ఎన్నికయ్యారు. బిజెపి ద్వారా రెండోసారి రాజ్యసభ్యులుగా ఎన్నికైన ఆర్ కృష్ణయ్య చట్ట సభల్లో బీసీల రిజర్వేషన్ల సాధన అనే లక్ష్యం ఇంకా సాధించవలసిన వున్నది. బీసీ ఎస్సీ ఎస్టీల రాజకీయ అధికారం కోసం ఆర్ కృష్ణయ్య అనేక ప్రయత్నాలు చేసారు. అవి ప్రయోగాలుగా మిగిలి పోయాయి. ఆచార్య కొండలా లక్ష్మణ్ బాపూజీతో మొదలుకొని, మందకృష్ణ మాదిగ, కెజి సత్యమూర్తి, ఉ సాంబ శివరావు, వంటి సామాజిక ఉద్యమకారులతో కలిసి కొన్ని ఐక్య సంఘటన ఉద్యమాలు చేశారు. ప్రతి ఒకరు నేనే నంబర్ వన్‌గా వుండాలనుకుంటే సమిష్టి నిర్మాణం ముందుకు సాగదు. ఇది గమనించి నెహ్రూ నంబర్ టూ గా ఉండడానికి సిద్దంగా లేదు అని గాంధీ చెప్పడంతో మెజారిటీ రాష్ట్రాల చేత ఎన్నికైన వల్లభాయి పటేల్ తగ్గి ఓడిపోయిన నెహ్రూ నాయకత్వాన్ని అంగీకరించి ఉప ప్రధాని పదవితో సరిపెట్టుకున్నాడు. బీజేపీలో కూడా ఈ సమస్య వచ్చింది. ఉద్యమాలు చేసింది ఎల్ కె అద్వానీ. కానీ ఎన్డీఏ లో చేరిన ఇతర పార్టీలు వాజపేయిని వరించడంతో ఎల్‌కె అద్వానీ ఉప ప్రదాని పదవితో సరిపెట్టు కోవాల్సి వచ్చింది. జనతాపార్టీలో, జనతాదళ్ లో సీనియర్ నాయకులు ప్రతి ఒకరు నంబర్ కావాలనుకోవడం వల్ల చీలిపోయి ఓడిపోయారు. ప్రాంతీయ పార్టీల్లోనూ ఇదే జరిగింది. ఇక సామాజిక ఉద్యమాల్లో చివరకు కమ్యూనిష్టు నక్సలైట్ ఉద్యమాల్లో ఇదే జరిగి చీలిపోతూ ఓడిపోతూ వచ్చారు. బీసీ ఎస్సీ ఎస్టీ ఉద్యమాలలో తమ గుర్తింపు అపుడపుడు ప్రారంభమవుతున్నందున ఓపిక పట్టలేక చీలిపోయి స్వతంత్ర ఉద్యమాలకు తెరతీసారు. ఇపుడు పదికి మించిన బీసీ ఉద్యమాలు ఎవరికి వారు కొనసాగిస్తున్నారు. ఆర్ కృష్ణయ్యగారు యాభయి ఏళ్లుగా ఒడిదుడుకులు తట్టుకొని తన్నుతాను నంబర్ వన్ గా నిలిచిపోయారు.

ఇలా ఆర్ కృష్ణయ్య జీవన యానంలో ప్రముఖ చారిత్రక ఘట్టాలు ఎన్నో వున్నాయి. ఈ పుస్తకం కృష్ణయ్యగారి వ్యక్తిత్వం, సంక్షిప్త జీవిత పరిచయం, కుటుంబ నేపథ్యం, వంశవృక్షంలో పరిమితమై అన్ని ఒక్క చోట చేర్చాడు సురేశ్. . కృష్ణయ్యగారి గురించి తొలి పుస్తకం ఇది. ఇంకా ఎన్నో పుస్తకాలు వెలువడాలి. బీసీల సమాజిక ఉద్యమాల చరిత్ర సంపూర్ణం గా సమగ్రంగా రికార్డు చేయాలి. అలాగే కృష్ణయ్య సాధించిన రెండువేల జీవోలను సేకరించి పుస్తకం తేవాలి. తద్వారా ఉద్యమాల ద్వారా ప్ర్భుత్వాల నుండి ఎన్ని సాధించవచ్చొ యువతరానికి తెలుస్తుంది. స్పూర్తినిస్తుంది.

పాత బడుతున్న సమకాలీన చరిత్రను, కనుమరుగవుతున్న జ్ఞాపకాలను తట్టి లేపుతుంది ఈ పుస్తకం. ఈ పుస్తకం ద్వారా ఎమర్జెన్సీ1977 నుండి మలుపు తిరిగిన విద్యార్థుల ఉద్యమాలు, బీసీ రిజర్వేషన్ అనుకూల వ్యతిరేక ఉద్యమాల్లో బీసీల నాయకుడుగా స్వయం కృషితో జాతీయ స్థాయికి ఏలా ఎదిగారో , అన్ని రాజకీయ పార్టీలు నిర్లక్ష్యం చేయలేని , అభిమానించే నాయకులుగా తన వ్యక్తిత్వ నిర్మాణం ఎలా సాగిందో ఇందులో గమనించవచ్చు. పలు కోణాలను స్పృశించిన ఈ పుస్తకం రాసిన కడియాల సురేష్ కుమార్ గారికి హృదయ పూర్వక అభినందనలు. శుభాకాంక్షలు, శుభాశీస్సులు. త్వరలో వెలువడే మలి ముద్రణలో మరిన్ని వివరాలు, విశేషాలు సేకరించి మరింత సమగ్రంగా వెలువరిస్తారని ఆకాంక్షిస్తున్నాను.

**బి ఎస్ రాములు**
సామాజిక తత్వవేత్త, శతాధిక గ్రంథకర్త
తెలంగాణ రాష్ట్ర తొలి బీసీ కమిషన్ చైర్మన్.

# భారతదేశంలో అకడెమిక్ లైబ్రరీలు ప్రస్తుత పరిస్థితి

భారతదేశంలో అకడెమిక్ లైబ్రరీలు విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులకు గుణాత్మక విద్య, అధ్యయనం, పరిశోధనకు మద్దతు ఇవ్వాలనే లక్ష్యంతో స్థాపించబడ్డాయి. జ్ఞానాన్ని సమానంగా పంచడం, పరిశోధనకు వేదికగా ఉండడం, మేధో వికాసానికి వనరులుగా మారడం ఈ లైబ్రరీల ఆశయం. అయితే, ఈ లక్ష్యాలు ఆచరణలో నీరుగారాయి. ఐఐటీ, ఐఐఎంల వంటి అగ్రశ్రేణి సంస్థల లైబ్రరీలు మినహా, రాష్ట్ర ప్రభుత్వ కళాశాలల లైబ్రరీలు తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. ప్రస్తుత పరిస్థితిలో, 60% కళాశాలలకు పూర్తిస్థాయి డిజిటల్ లైబ్రరీలు లేవని అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ సర్వే తెలిపింది. 2023 ఆల్ ఇండియా సర్వే ఆన్ హయ్యర్ ఎడ్యుకేషన్ నివేదిక ప్రకారం, 70% అకడెమిక్ లైబ్రరీలు గత ఐదేళ్లలో తమ పుస్తకాల సేకరణను నవీకరించలేదు. బడ్జెట్ కొరత, సాంకేతిక సౌకర్యాల లేమి, అనుభవజ్ఞులైన లైబ్రేరియన్ల కొరత, సరైన ఇంటర్నెట్, లైబ్రరీ మేనేజ్‌మెంట్ సాఫ్ట్‌వేర్ లేకపోవడం వంటి సమస్యలు లైబ్రరీలను నిర్వీర్యం చేస్తున్నాయి. JSTOR, Springer, IEEE వంటి డిజిటల్ వనరులకు సభ్యత్వం కేవలం అగ్రశ్రేణి విశ్వవిద్యాలయాలకు మాత్రమే పరిమితం, వేలాది కళాశాలలు పాత పుస్తకాలపై ఆధారపడుతున్నాయి.

జాతీయ వనరులైన INFLIBNET, నేషనల్ డిజిటల్ లైబ్రరీ ఆఫ్ ఇండియా వంటి ప్రయత్నాలు ఉన్నప్పటికీ, గ్రామీణ, తిరోగమన కళాశాలలకు ఇవి అందడం లేదు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ 2023 నివేదిక ప్రకారం, భారతదేశంలో 1074 విశ్వవిద్యాలయాలుండగా, రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో కేవలం 20% మాత్రమే పూర్తి ఆటోమేషన్ కలిగి ఉన్నాయి. చాలా లైబ్రరీలు ఇప్పటికీ క్యాటలాగ్ కార్డులపై ఆధారపడుతున్నాయి, ఇంటి నుంచి పుస్తక సమాచారం సేకరించే సౌకర్యం లేదు.సిబ్బంది సమస్య తీవ్రంగా ఉంది. 2022లో ఐదు రాష్ట్రాల్లో 300 కళాశాలల ఆడిట్‌లో, 40% లైబ్రరీలను లైబ్రరీ సైన్స్ చదవని వారు నిర్వహిస్తున్నట్టు తేలింది. లైబ్రేరియన్లకు డిజిటల్ వనరుల నిర్వహణ, విద్యార్థుల అవసరాల అవగాహన లేదు. ఐఐటీలు 24 గంటల లైబ్రరీలు, రీసెర్చ్ హెల్ప్‌డెస్క్‌లతో విద్యార్థుల అవసరాలను తీరుస్తుండగా, సామాన్య కళాశాలలు కనీస సౌకర్యాలను కూడా అందించలేకపోతున్నాయి.

ఈ సమస్యలు విద్యా నాణ్యత, పరిశోధనా అవుట్‌పుట్, గ్లోబల్ ర్యాంకింగ్స్‌పై ప్రభావం చూపుతున్నాయి. పరిష్కారంగా, జాతీయ లైబ్రరీ ఆధునీకరణ విధానం, బడ్జెట్ పెంపు, లైబ్రేరియన్లకు నిరంతర శిక్షణ, NDLI, షోధగంగా, ఈ-షోధసింధు వంటి వనరులకు అనుసంధానం, సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్, ఇంటర్నెట్ సౌకర్యాలు కల్పించడం అవసరం. పాఠ్యాంశంలో లైబ్రరీ లిటరసీ చేర్చడం, ప్రాంతీయ భాషల కంటెంట్ అభివృద్ధి సమానత్వానికి మార్గం. అకడెమిక్ లైబ్రరీలు జ్ఞాన ఆర్థిక వ్యవస్థకు ప్రాణాధారం. వాటిని నిర్లక్ష్యం చేస్తే, విద్యా సార్వభౌమత్వం కోల్పోతాం. లైబ్రరీలలో పెట్టుబడి విద్యను హక్కుగా నిలబెట్టడమే కాక, ఆవిష్కరణల పోటీలో మన స్థానాన్ని బలోపేతం చేస్తుంది. లైబ్రరీలు వెలుగులోకి రావాలిఅదే భారత విద్యా భవిష్యత్తు.

**డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్.**
9849328496.

# 'ఆర్‌ఎస్‌ఎస్ లోతుపాతులు'



విదేశాల్లో దాచిపెట్టిన నల్ల డబ్బును తిరిగి తెచ్చి ప్రతి భారతీయుని అకౌంట్లో 15 లక్షల చొప్పున వేస్తానని స్వయంగా ప్రధానమంత్రి మోడీగారే అన్నారు. ఏడాదికి కోట్ల కొద్ది ఉద్యోగాలను సృష్టిస్తామన్నారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్నారు. ఇవేమీ చేయలేదు సరిగదా వీళ్ళు దేనిని మిగల్చడం లేదు. ప్రజలందరికీ ఉమ్మడి సంపదను ప్రైవేటుకు అమ్ముతూ బతుకుతున్నారు.

ఇప్పుడు దేశంలో మూడు రకాల పార్టీలు ఉన్నాయి. (1) 'ఏక వ్యక్తి నియంత్రిత' రాజకీయ పార్టీలు (2) 'కుటుంబ నియంత్రిత' రాజకీయ పార్టీలు (3) 'రాజ్యాంగేతర సంఘాలు / సంస్థల నియంత్రిత' రాజకీయ పార్టీలు. నేడు దేశంలో ఏదో ఒక చోట ఈ మూడు రకాల పార్టీలు పరిపాలన చేస్తున్నాయి. ఈ మూడూ ప్రజాస్వామ్యానికి వినాశకరమైనవే. ఇప్పుడు దేశపు చుక్కాని రాజ్యాంగేతర సంఘం / సంస్థ నియంత్రణలో ఉన్న బిజెపి చేతిలో ఉంది. ఇది ప్రజాస్వామ్యానికి అన్నిటికంటే ప్రమాదకరమైనది. రాజ్యాంగేతర సంఘం నియంత్రించే పార్టీ రాజకీయాలలో మరొక ముఖ్యమైన అంశాన్ని మనం గమనించాలి. ఉదాహరణకు. బిజెపికి మెజారిటీ తెచ్చిపెట్టే ప్రధాని అయిన మోడీని వారు చాలా శక్తివంతుడైన నాయకుడిగా చూపించే ప్రయత్నం చేస్తారు. నిజానికి ఈయనొక ఉత్సవమూర్తి మాత్రమే. అసలు దేవతా మూర్తి అయిన ఆర్‌ఎస్‌ఎస్ నాగపూర్ గుడిలో సుఖంగా కూర్చునుంటే ఉత్సవమూర్తే మో దేశమంతటా విశ్రుంఖలంగా తిరుగుతూ ఉంటుంది. జై జై నినాదాలతో ఎక్కడా లేని బలం పుంజుకుంటూ ఉంటుంది. ఈ ఉత్సవమూర్తికి కావలసిన సామర్థ్యం ఏమిటంటే – మాటలతో ప్రజలను ఆకట్టుకునే కళ, పరిపాలనలో సమస్యలు ఎదురైనప్పుడు పరిస్థితిని ఎమోషనల్ గా మార్చి గొడవలు రేకెత్తించి పక్కదారి పట్టించే తెలివితేటలు, ప్రజలను బురిడే కొట్టించే విద్య, వాటి కంటే ముఖ్యమైనది గర్భగుడిలోని దేవుని పట్ల పరమ విధేయత. ఇదే వారికి కావాల్సింది. ... ఇది మహా ప్రమాదం, నేడు ప్రజాస్వామ్యానికి ఇదే అన్నిటికంటే ఎక్కువ ప్రమాదం.

.... చాతుర్వర్ణ వ్యవస్థ బలోపేతానికి మనుధర్మ శాస్త్ర సూత్రాలను చట్టాలలోకి జొప్పించడానికి భారత రాజ్యాంగాన్ని గుల్లబార్చడానికి, ఇస్లాం, క్రైస్తవాలపై అసహనం వెళ్లగక్కడానికి, ఆర్యజాతి ఔనత్య సిద్ధాంతాన్ని ముందుకు తీసుకుపోవడానికి కొత్త కొత్త చట్టాలను, ఉన్నవాటికి సవరణలను తీసుకొస్తూనే ఉంది. కర్ణాటకలో కొత్తగా తీసుకొచ్చిన 'మత స్వేచ్ఛ రక్షణ చట్టం' పైకి ఏదో మామూలు చట్టంగా కనబడుతుంది కానీ దాని పొట్టని చీల్చి చూస్తే లోపల భారత రాజ్యాంగ విధ్వంసము, మన ధర్మశాస్త్ర ప్రతిష్టాపన కనపడతాయి.

' ...చాతుర్వర్ణాన్ని తలకెత్తుకునే అల్ప హిందూ సముదాయం తానే మొత్తం హిందూ మతానికి మార్గదర్శిని అని భావించుకోవడం నైతికంగా సమర్థనీయమా? అందుకే వారు వాడే 'హిందూ ధర్మం' అన్న పదాన్ని మనం సరిచేసి ఇకనైనా అది 'చాతుర్వర్ణ మత'మని చాటి చెప్పాలి. గోల్వాల్కర్ ప్రవచించే చాతుర్వర్ణ పద్ధతే ధర్మమైతే భారతదేశ రాజ్యాంగం ఇచ్చిన వ్యక్తిగత స్వేచ్ఛ, భావ ప్రకటనా స్వేచ్ఛ, మత స్వేచ్ఛల సంగతేమిటి? అంతే కాదు, ఒకప్పటి చాతుర్వర్ణ వ్యవస్థలో శూద్రుల స్థానంలో ఉన్నవారు ఇప్పుడు మళ్లీ శూద్రులవ్వాలా? అంటే మళ్ళీ బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులనే అగ్రవర్ణాల వారికి సేవకులగా జీవితాంతం బతకాలా? ఈ ప్రశ్నలను మనం గట్టిగా అడగాలి, అవసరమైతే డికొనేలా ప్రశ్నించాలి. చాతుర్వర్ణ సిద్ధాంతాన్ని నిరాకరించే దేశీయ మతాలకు ఉనికిని సైతం లేకుండా చేయడానికి ఆర్‌ఎస్‌ఎస్ అహర్నిశలు శ్రమిస్తుంది.(ఇక్కడ శూద్రులంటే ఇంతకు ముందు చెప్పుకున్నట్టుగా బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులు మినహా మిగిలిన సమస్త ఓసి, బిసి, ఎస్ సి, ఎస్ టి కులాలన్నీ. విజ్ఞులైన బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులు కూడా ఆర్‌ఎస్‌ఎస్ చెప్పే చాతుర్వర్ణ వ్యవస్థను అంగీకరించరు. అందుకనే రచయిత దేవానూర్ మహాదేవ ఆర్‌ఎస్‌ఎస్ విషయంలో హిందూ సమాజం కార్యోన్ముఖం కావాలని పిలుపిచ్చాడు. – ఈ వక్కాణింపు నాది)

విద్యా రంగానికొస్తే ఆర్‌ఎస్‌ఎస్ ఎప్పుడూ ముందుగా చేయి వేసేది విద్యా, చరిత్రల మెడల మీదే. స్కూల్ సిలబస్ లో పౌరోహిత్యం, కర్మకాండ అనే అంశాలను చేర్చారు, వైజ్ఞానిక ఖగోళ శాస్త్రానికి బదులు జ్యోతిష శాస్త్రాన్ని నేర్పడం ప్రారంభించారు, మగసంతానాన్ని పొందడానికి పుత్ర కామేష్టి యాగం ఎలా చేయాలో పాఠాన్ని కూడా సిలబస్ లో చేర్చారు. ఇటీవల సి.బి.ఎస్.సి కూడా తన పదవ తరగతి సిలబస్ నుండి అనేక పాఠ్యాంశాలను తీసేసింది. ఎన్.సి.ఇ.ఆర్.టి మీద మరికొన్ని పాఠ్యాంశాలను కూడా తీసేయమని నిత్యం ఒత్తిడి పెడుతూనే ఉంది. ఆదివాసులు, మూలవాసులు అనే వెనుకటి పేర్లను చెరిపేసి వారికి 'వనవాసి' అని నామకరణం చేసింది ఆర్‌ఎస్‌ఎస్. ఇటీవల రాఖిగడ్ లో దొరికిన శిరాజాలపై డిఎన్ఏ అధ్యయనం జరిగినప్పుడు అక్కడ ఆర్య లేదా వైదిక నాగరికతకు సంబంధించిన ఆనవాలేమి లేవని తేలింది. దిగ్భ్రాంతికి గురైన ఆర్‌ఎస్‌ఎస్ 'సింధూ నాగరికత' పేరును మార్చి 'సరస్వతీ నాగరికత' అనడం మొదలుపెట్టింది. అయినా ఆర్యులు బయట నుండి వచ్చిన వారని ఒప్పుకుంటే మనకు వచ్చిన నష్టం ఏమిటి? భారత భూమి తన నేలలో పుట్టిన బిడ్డలను తన వారేనకుని గుండెలకు హత్తుకుంటుంది. పైగా భారతదేశంలో ద్రావిడ, ఆర్య, ఇస్లాం, క్రైస్తవ, రక్తాలన్నీ వేరు చేయలేనంతగా కలిసిపోయాయి. అలాంటప్పుడు నోరు మూసుకొని ఉండడానికి ఆర్‌ఎస్‌ఎస్ కు ఏమయ్యింది? వర్తమానంలో బతకడానికి ఏమయ్యింది? ఆర్య ఔన్నత్యం సిద్ధాంతం అనే తిక్క రోగానికి చిక్కి విలవిలలాడుతున్న రోగిష్టిలా అనిపిస్తుంది ఆర్‌ఎస్‌ఎస్.

' .... ఏదో ఒక రోజు మనం భారత స్వాతంత్ర్య పోరాటాన్ని వ్యతిరేకించిన ఆర్‌ఎస్‌ఎస్ వ్యవస్థాపకుడు హెగ్డేవర్ గురించి, బ్రిటీష్ ప్రభుత్వానికి క్షమాపణ పత్రం రాసిచ్చి జైలు నుండి విడుదలై నేడు వీరుడిగా కీర్తించబడుతున్న వి.డి. సావర్కర్ గురించి భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చి పెట్టిన సమరయోధులని పాఠ్యపుస్తకాలలో సదవాల్సిన పరిస్థితి వచ్చినా ఆశ్చర్యం లేదు. ...గాంధీని చంపిన గాడ్సే గురించి 'హిందూ ధర్మ రక్షకుడు' అనే పురాణ కథ ఒకటి పుట్టొచ్చు.

'.... హిజాబ్, హలాల్ చేసిన మాంసం అమ్మకాల నిషేధం, ఆజాన్ మొదలైన వాటిపై గొడవలు చేసే శ్రీరామసేన, బజరంగదళ్ లలో ఉన్న కుర్రోళ్లంతా ఎవరు? వీరంతా దాదాపు బడుగు, బలహీన వర్గాలకు చెందిన యువకులే కదా? దేశ అభివృద్ధి విధానాలు వీరి సామర్థ్యానికి అనువైన ఉద్యోగాల కల్పన మీద దృష్టి పెట్టనక్కరలేదా? కానీ ఆర్‌ఎస్‌ఎస్ సంతానమైన బిజెపి ప్రభుత్వానికి ఇదేమి అక్కర్లేదు. ఆర్‌ఎస్‌ఎస్ బిజెపిలకు శూద్రులు తమ కాలి వద్ద కుక్కలుగా పడుండాలి, అభద్రతతో మగ్గిపోవాలి, చాతుర్వర్ణ పద్ధతిలో లాగా వారు ఎప్పటికీ సేవకులుగానే, వెట్టి చాకిరీ కూలీలుగానే మిగలాలి.

పరిశోధనా సంస్థ అయిన సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (జవీ×జు) వెల్లడించిన ఘనంకాల ప్రకారం 2017 - 2022 మధ్య కేవలం 5 ఏళ్లలో 2 కోట్ల కన్నా ఎక్కువ మంది స్త్రీలు కార్మికుల జాబితా నుండి కొనుమరుగయ్యారు. '....ఆడవాళ్లు ఇళ్లల్లోనే ఉండాలి అనే ఆర్‌ఎస్‌ఎస్ హిడెన్ ఎజెండా ప్రకారం జరిగిందా? ఎన్నో ప్రశ్నలూ, అనుమానాలు కలుగుగుతాయి. '... స్త్రీ విద్య కనుమరుగ వుతొంది. కులమత భేదాల తారతమ్య విద్య రాజ్యమేలుతోంది. ఇవన్నీ ఎక్కడికి దారి తీస్తాయంటే పూర్వం చాతుర్వర్ణ పద్ధతిలో శూద్రులకు విద్యను నిషిద్ధం చేశారే, ఖచ్చితంగా అక్కడికే దారి తీస్తాయి.

భారతదేశ చరిత్రలోనే ఎన్నడూ ఏ పాలకులూ, రాజులూ, చక్రవర్తులూ మత మార్పిడి నిరోధక చట్టాన్ని జారీ చేసిన ఉదాహరణలు లేవు. భారతదేశం సర్వ ధర్మ, మత, ఆధ్యాత్మిక ప్రయోగాల నేల. ఇదే భారతీయ సంస్కృతి, ఇదే భారతీయ వారసత్వం, దీనినే భారతీయత అంటారు. చరిత్రకారులు 'యుద్ధం వైవాహిక సంబంధంతో ముగుస్తుంది' అని చెబుతుంటారు. భారతీయ పురాణాల్లో కూడా దేవుళ్ళు, దేవతలు యుద్ధాలు చేసి, ఓడి, గెలిచి చివరకు వైవాహిక సంబంధంతో కలిసిపోయి ఒకటిగా బతికారు. కానీ, పరమ భక్తులుగా పిలవబడే వీళ్ళు మాత్రం ద్వేషం, అసహనం, మతోన్మాద, కులోన్మాద బురదలోనే బతుకుతున్నారు.

ఇప్పటికైనా సమాజంలో పురోగతిని సాధించాలనుకుంటున్న సంఘాలు, సంస్థలు, పార్టీలు తమ విభేదాలను అధిగమించి చిన్న చిన్న సెలయేళ్ళుగా సాగుతున్న తమ ప్రవాహాలను ఒక ఐక్య ప్రవాహంలోకి మళ్ళించాలి. '... మొదటిగా మనలో మేలుకొలుపు రావాలి. ఆర్‌ఎస్‌ఎస్ కూగుమారీల గుంపు మన ఇంటి ముందుకొచ్చి అరిచినప్పుడు, బదులు ఇవ్వకుండా 'రేపు రా' అని మనం కూడా మన జానపదుల్లా ఇంటి తలుపుల మీద రాయాలి. మనం బదులిస్తే, దానితో గొంతు కలిపితే, మన పతనం ఆ రోజు నుండే ఆరంభమవుతుంది. గ్రామీణులు అనుభవం ద్వారా గ్రహించిన 'విచ్ఛిన్నతే దెయ్యం, ఐక్యతే దైవం' అన్న వివేకం మనది కూడా కావాలి.

'...దీనిని గుర్తించుకుని అందరం కలిసికట్టుగా నడుద్దాం.

'ఆర్.ఎస్.ఎస్ లోతుపాతులు' పుస్తకం ఇంటికొకటి చేర్చుదాం.

**పెద్దింశెట్టి రామకృష్ణ**
9492383977

## మున్సిపాలిటీ సిబ్బంది జీతాలు చెల్లించాలంటూ వినతి

- నాగారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి



**కీసర, ఏప్రిల్ 19 (జనం సాక్షి) :** దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని పని చేస్తున్న మున్సిపల్ సిబ్బందికి గత రెండు నెలలుగా జీతాలు రానందున ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుపుతూ దమ్మాయిగూడ మున్సిపాలిటీ కమీషనర్ నాగమణికి వినతిపత్రాన్ని అందజేసిన నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, బిజేపి నేతలు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగారం మున్సిపాలిటీ సిబ్బందికి ఫిబ్రవరి జీతాలు ఇవ్వడం జరిగిందనీ, కానీ పక్కనే ఉన్న దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని పని చేస్తున్న సిబ్బంది కి జీతాలు ఎందుకు ఇవ్వడం లేదు అని ప్రశ్నించమని అన్నారు. సిబ్బందికి మద్దతుగా బీజేపీ నాయకులు కమిషనర్ నాగమణి కి వినతిపత్రం ఇచ్చామని తెలిపారు. వెంటనే సిబ్బంది కి జీతాలు చెల్లించాలని, లేనియెడల సోమవారం నాడు పెద్ద ఎత్తున బిజేపి పార్టీ ఆద్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాగారం మాజీ చైర్మెన్ కౌకుట్ల చంద్రారెడ్డి, బిఎమ్ ఎస్ నాయకులు రాము, బిజేపి సీనియర్ నాయకులు మోర నాగమల్లా రెడ్డి, భరత్ రెడ్డి, రవీందర్ గౌడ్, బాపి రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

- రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టండి
- పరమేశ్వర్‌రెడ్డికి సూచించి పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్



**ఉప్పల్, ఏప్రిల్ 19 (జనం సాక్షి) :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన అందిస్తుందని పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి గారి సారథ్యంలో ప్రజలకు సేవలంధిస్తున్నట్టుగా గుర్తు చేశారు. భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం చేపట్టిన జై భీం, జై బాపు, జై సంవిధాన్ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని పిలుపునిచ్చారు. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి శనివారం పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్‌ను కలిశారు. నియోజకవర్గంలో చేపడుతున్న కార్యక్రమాలను గురించి పరమేశ్వర్‌రెడ్డి పీసీసీ చీఫ్‌కు వివరించారు. సన్న బియ్యం పథకం అమలు, లబ్ధిదారుల ఇళ్లల్లో బోజనాలు, రాజ్యాంగ పరిరక్షణ ప్రదర్శనలు, తదితర వాటి గురించి చెప్పారు. దీంతో పరమేశ్వర్‌రెడ్డిని ఈ సందర్భంగా మహేష్‌కుమార్‌గౌడ్ అభినందించారు. ఇదే తరహాలో ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని మహేష్‌కుమార్‌గౌడ్ ,సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల విషయంలో ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ కూడా ఈ కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ వజ్రేష్ యాదవ్ ,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి బూపతి రెడ్డి పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికే భూభారతి

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**మర్పల్లి, ఏప్రిల్ 19 (జనంసాక్షి) :** భూ సమస్యల శాశ్వత పరిష్కరించడానికి భూ భారతి ఎంతగానో ఉపయోగపడుతుందని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శనివారం మర్పల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం పై రైతులకు అవగాహన కార్యక్రమమని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ మాట్లాడుతూ... రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు ప్రభుత్వం భూ భారతి తీసుకువచ్చిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్ ఓ ఆర్ మార్పులు చేర్పులు, సాదా బైనామాలు వంటి సేవలు సులభతరం అవుతుందని తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు సరళంగా ఉండే విధంగా గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి రూపొందించడం జరిగిందని అన్నారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయ చుట్టూ తిరగకుండా గ్రామాల్లోకి ప్రజలు దగ్గరకు అధికారులు వచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని కలెక్టర్ తెలిపారు. అనంతరం మండల పరిధిలోని గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, ఆర్డీఓ వాసు చంద్ర, తహసిల్దార్ మునీరుద్దీన్, మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురేష్ యాదవ్, రవీందర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోటిగారి లడ్డు, కృష్ణారెడ్డి, రాచన్న, అశోక్, అధికారులు, తదితలు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఆకస్మిక తనిఖీలు



**సూర్యాపేట ప్రతినిధి, ఏప్రిల్ 19 (జనంసాక్షి) :** జిల్లా కేంద్రంలోని పలు ప్రైవేట్ హాస్పిటల్ లలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటాచలం శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.పలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యులు లేకుండానే ఆసుపత్రులు నిర్వహిస్తున్నట్లు సమాచారంతో తనిఖీలు నిర్వహించారు.పలు ఆసుపత్రుల్లో రిజిస్ట్రేషన్ సమయంలో ఇచ్చిన సమాచారం ప్రకారం హస్పిటల్ నిర్వహణ, వైద్యులు, వైద్య సేవలు ప్రజలకు అందుబాటులో ఉన్న సమయాలు, వారి యొక్క వ్యాలిడిటీ సర్టిఫికెట్స్ మొదలైన వాటిని పరిశీలించారు. వైద్య ఆరోగ్యశాఖ సూచన మేరకు తగు సలహాలు, సూచనలు, హెచ్చరికలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ బృందం ఎన్ హెచ్ఎం పిఓ డాక్టర్ అనిత, పిఓడిటి డాక్టర్ శ్రీశైలం, డిప్యూటీ డెమో మనోహర రాణి, ఎస్ఓ వీరయ్య పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేపై జరుగుతున్న కుట్రను తీవ్రంగా ఖండిస్తున్నాం

- జ్యోతిరావు పూలే బీసీ సంఘం నాయకులు



**మక్తల్, ఏప్రిల్ 19 (జనంసాక్షి) :** మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి పై జరుగుతున్న కుట్రను తీవ్రంగా ఖండిస్తున్నామని జ్యోతిరావు పూలే బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈసరి శ్రావణ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మక్తల్ ఎమ్మెల్యే గా ఎన్నికైనటువంటి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పై ఈ మధ్యకాలంలో కొందరు అజ్ఞాత వ్యక్తులు తెరవెనుక లేఖల రూపంలో ఎమ్మెల్యే పేరు ప్రతిష్టలను దెబ్బతీయాలనే ఉద్దేశంతో కుట్రలతో ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నారు. ఇలాంటి వాతావరణం సరైనది కాదు. ఆయన అన్ని సామాజిక వర్గాలను కలుపుకొని క్రింది స్థాయి నుంచి అంచలంచలుగా ఎదుగుతూ నేడు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఒక బహుజన బిడ్డ రాజకీయంగా అభివృద్ధి చెందుతుంటే రాజకీయంగా ముందుకు పోకుండా అధిష్టానం దృష్టిలో చెడ్డవాడిగా చిత్రీకరించాలని చేస్తున్నటువంటి మేధావులు తెరవెనక నాయకులు ఒకసారి ఆలోచించాలని అన్నారు. కౌన్సిలర్ గా జడ్పిటిసి గా, మక్తల్ మేజర్, గ్రామపంచాయతీ సర్పంచ్ గా, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా, నేడు శాసనసభ్యుడిగా రాజకీయ ప్రయాణం చేస్తున్నారు. మంత్రి పదవి వస్తుందనే అక్కసుతో తెర వెనుక నాయకులు ఇతర పార్టీల నాయకులు మంత్రి పదవి రాకుండా ఉండాలని అధిష్టానానికి చెడ్డవాడిగా చూపించాలని లేఖల రూపంలో చేస్తున్నటువంటి ప్రయత్నాలు ఏమాత్రం ప్రభావం చూపవని అన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుంచి నేటి వరకు మక్తల్ ను అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని 24 గంటలు కష్టపడుతున్న ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైన పద్ధతి కాదు. గత పాలకుల నిర్లక్ష్యం వల్లనే సూర్య జ్యోతి కాటన్ మిల్ మూతబడి నేడు ఎంతోమంది సుదీర్ఘ ప్రాంతాలకు వెళ్లి బ్రతుకు జీవనం సాగిస్తున్నారు. సంఘంబండ రిజర్వాయర్ బాధితులకు ఎన్నో రోజుల నుంచి పెండింగ్ ఉన్న నిధులను కూడా తీసుకురావడం జరిగిందన్నారు. నారాయణపేట నుంచి మక్తల్ కు వచ్చే ఫిట్ నెస్ లేని బస్సుల గురించి శాసనసభలో ప్రశ్నోత్తర సమయంలో ఈ అంశాన్ని బలంగా తీసుకువెళ్లి మక్తల్ కు నేడు మంచి ఫిట్ నెస్ ఉన్న బస్సులను తీసుకురావడంలో కూడా ఎంతో కృషి దాగి ఉందని తెలిపారు. గతంలో దయాలసిస్ బాధితులు సుదీర్ఘ ప్రాంతాలకు వెళ్లి వైద్యం చేయించుకునేవారు. ఈరోజు తెర వెనుక ప్రశ్నిస్తున్నటువంటి నాయకులు గాని వ్యక్తులు గాని వీటన్నింటి పైన గత పాలకులను ఎందుకు ప్రశ్నించలేదు. ఒక బహుజన బిడ్డ రాజకీయంగా ముందుకు వెళుతుంటే ఆయనను ఇబ్బంది పెట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా ఆయనకు అధిష్టానం అండగా ఉంటుందని, ఆయనకు ఖచ్చితంగా మంత్రి పదవులు వరిస్తాయి. ఈ తెర వెనుక రాసినటువంటి లేఖల పై పోలీసు శాఖ కూడా స్పందించి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుంతలి ఆంజనేయులు,టి నరేష్, మంగలి రవి, మహమ్మద్ నాసిర్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

- సిఐటియు జిల్లా కార్యదర్శి యం చంద్రమోహన్



**హయత్‌నగర్, ఏప్రిల్ 19 (జనం సాక్షి) :** జిహెచ్ఎంసి కాంట్రాక్ట్ కార్మికు లకు మార్చి నెల జీతాలు వెంటనే ఇవ్వాలని, చనిపోయిన, లాంగ్ ఆబ్సెంట్, అనారోగ్యం కారణం వల్ల డ్యూటీకి రాని వారి స్థానంలో వారి కుటుంబ సభ్యుల ను నియమించాలని జిహెచ్ఎంసి ఎల్బీనగర్ జాయింట్ జోనల్ కమిషనర్ ను జిహెచ్ఎంసి ఎంప్లాయిస్ యూనియన్ రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కార్మికులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐటియు రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. చంద్రమోహన్, జిహెచ్ఎంసి ఎంప్లాయిస్ యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆలేటి ఎల్లయ్యలు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి నెల జీతాలు నెల రోజులు గడుస్తున్నప్పటికీ ఇంత వరకు ఇవ్వకపోవడం దారుణమని అన్నారు. జిహెచ్ఎంసి కార్మికులు రెక్కాడితే కాని కడుపు నిండని కుటుంబాలు వారివి. ఇప్పటి వరకు వారికి జీతాలు రాకుంటే ఏం తిని పని చేయాలని అధికారు లను వారు హెచ్చరించారు. మరణించిన స్థానంలో వారి కుటుంబ సభ్యులను నియమించాలని, జీవో ఉన్న అధికారులు డబ్బులు తీసుకొని కార్మికులను నియమించ పోవడం చాలా సిగ్గుచేటని అన్నారు. 60 సంవత్సరాలు పైబడిన, ఆరోగ్య సమస్య లతో మరణించిన కార్మిక కుటుంబాలకు ఉద్యోగం ఇవ్వాలని నిబంధనలో ఉన్న అధికారులు, జోనల్ కమిషనర్ ఎందుకు లేబర్ ని రిక్రూట్మెంట్ చేస్తలేరు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందని అన్నారు. జిహెచ్ఎంసి కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని. జిహెచ్ఎంసి కార్మికులకు హెల్త్ ఇన్సూరెన్స్ ఎనిమిది లక్షల నుండి 25 లక్షలకు పెంచాలని. మరణించిన కార్మికులకు మట్టి ఖర్చులకు 30000 వేల రూపాయలు ఇవ్వాలని. జిహెచ్ఎంసి కార్మికులకు 29 వేల నుండి కేటగిరిల వారిగా వేతనాలు పెంచాలని. ఐదు సంవత్సరాలు గడుస్తున్న జిహెచ్ఎంసి కార్మికులకు కిట్టు ఇవ్వలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికు లకు అర్హులైన వారిని గుర్తించి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని. ఎల్బీనగర్ నియోజకవర్గం లో ఖాళీగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇవ్వాలని. సూపర్వైజర్లకు కనీస వేతనం 30 వేల రూపాయలు, 3000 రూపాయలు పెట్రోల్ అలవెన్స్ ఇవ్వాలని వారు అన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని. జిహెచ్ఎంసి ఔట్సోర్సింగ్ కాంటాక్ట్ కార్మికులకు ఆదివారాలు, పండుగల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న 32 సెలవులో కనీసం 22 సెలవులను జిహెచ్ఎంసి వర్కర్లకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ సమస్యలను పరిష్కరించకపోతే కార్మికులందరిని సమీకరించి ఆందోళన, పోరాటం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి కార్మికులు ఈ శ్రీనివాస్, సుక్కమ్మ, ఎల్లమ్మ, జంగయ్య, గోపి కృష్ణ, అంజమ్మ, లక్ష్మీదేవి, శాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## సబ్ రిజిస్టర్ కార్యాలయం ముందు డాక్యుమెంట్ రైటర్స్ ధర్నా

- స్లాట్ బుకింగ్‌తో రోడ్డున పడ్డ డాక్యుమెంట్ రైటర్స్



**శంషాబాద్, ఏప్రిల్ 19 (జనంసాక్షి) :** ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి స్లాట్ బుకింగ్‌తో తెలంగాణ వ్యాప్తంగా డాక్యుమెంట్ రైటర్స్ రోడ్డున పడ్డారు. సుమారు లక్షల కుటుంబాలు వీధిన పడ్డాయని డాక్యుమెంట్ రైటర్ శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సబ్ రిజిస్టర్ కార్యాలయం ముందు డాక్యుమెంట్ రైటర్స్ స్లాట్ బుకింగ్ వద్దు పాత పద్ధతే ముద్దు అంటూ శనివారం ధర్నా నిర్వహించారు. స్లాట్ బుకింగ్ వల్ల డాక్యుమెంట్ రైటర్స్ కుటుంబాలు రోడ్డున పడ్డాయని శ్రీనివాస్ వాపోయారు. పాత పద్ధతిని కొనసాగించాలని స్లాట్ బుకింగ్ ఎత్తివేయాలని డాక్యుమెంట్ రైటర్స్ డిమాండ్ చేశారు. కొన్ని సంవత్సరాలుగా రిజిస్ట్రేషన్ కార్యాలయం తమ ఇల్లుగా భావించి సదురు రిజిస్ట్రేషన్‌కి వచ్చిన వినియోగదారులకు కావాల్సిన దస్తావేజులు తయారు చేస్తూ జీవనం కొనసాగించేవాళ్ళం నేడు ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్లాట్ బుకింగ్ తో డాక్యుమెంట్ రైటర్స్ కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. ఈసమస్య వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 19 (జనం సాక్షి) :** అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని మంచాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. శనివారం మంచాల మండలం ఆగపల్లి,కాగజ్ ఘాట్, జపాల,అస్మత్ పూర్ గ్రామాల్లో 4కోట్ల 72 లక్షలతో అభివృద్ధి పనులతో పాటు సీఎం రిలీఫ్ ఫండ్ 12.69 లక్షల చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎక్కడికక్కడ అభివృద్ధి పనులు నిలిచిపోయాయని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు గుర్తుచేశారు. ఇది వరకు సీసీ రోడ్డు, డ్రైనేజీలు ఇబ్బందులు పడ్డారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయన్నారు. గ్రామాల్లో అభివృద్ధి కొరకు ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎన్నికల హామీల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయడంతో పాటు రాబోయే రోజుల్లో మరిన్ని పథకాలతో పాటు అధిక నిధులు తీసుకొచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో నడిపిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ



ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, గుండమోని జయమ్మమల్లేష్, పిఎసిఎస్సి చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి,డైరెక్టర్లు సాతిరి ఎల్లేష్, కొర్ర పాండు, మండల అధ్యక్షులు వింజమూరి రాంరెడ్డి, ఎంపీడీఓ బాలశంకర్ ఎమ్మార్వో ప్రసాద్ రావు డిఈ అబ్బాస్ ఏఈ మల్లారెడ్డి, వరికుప్పల సుధాకర్,ఎర్పుల రాజు,వెదిరే సికిందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుల మధ్య చిచ్చుపెట్టిన ఆన్‌లైన్ బెట్టింగ్

- స్నేహితుడే రాహుల్‌ను సూపరి గ్యాంగ్‌తో కలిసి హతమార్చారు
- నిందితుడి వద్ద నుంచి ఒక కారు మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం
- పలువురు నిందితులు పరార్



**శంషాబాద్, ఏప్రిల్ 19 (జనంసాక్షి) :** ఆన్లైన్ బెట్టింగ్‌లో ఏర్పడిన ఆర్థిక లావాదేవీల కారణంగా స్నేహితుడు కిలారి సాయి రాహుల్‌ను సుపారీ ఇచ్చి చంపించిన ఘటన శంషాబాద్ జోన్ డిసిపి పరిధిలోని షాద్నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఘటనకు సంబంధించిన ప్రధాన నిందితుడు శాఖమూరి వెంకటేష్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. సంఘటనకు సంబంధించిన వివరాలను శంషాబాద్ జోన్ ఇంచార్జి డిసిపి సిహెచ్. శ్రీనివాస్ డిసిపి కార్యాలయంలో శనివారం మీడియాకు వెల్లడించారు. డిసిపి తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 13వ తేదీన ఫరూక్ నగర్ మండల పరిధిలోని లింగారెడ్డి గూడ గ్రామ శివారులో ఎంఎస్ఎన్ కంపెనీ సమీపంలో జాతీయ రహదారి 44 ప్రక్కన ఖాళీ స్థలంలో గుర్తుతెలియని వ్యక్తులు 12వ తేదీ అర్ధరాత్రి ఒక వ్యక్తిని దారుణంగా హత్య చేశారు. ఆ ఘటనకు సంబంధించి ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి నుంచి షాద్నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు . పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. మృతుని కుడి చేతి పై జై బాలయ్య అని, ఎడమ చేయి పై టాక్స్ గుర్తు ఎడమవైపు చాతిపై పచ్చబొట్లు కలిగి ఉన్నాడు. దర్యాప్తులో భాగంగా మృతి చెందిన వ్యక్తిని హత్యకు గురి కాబడిన వ్యక్తిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నంద్యాల జిల్లా బండి ఆత్మకూరు మండలం చిన్న దేవులపురం గ్రామానికి చెందిన కిలారి సాయి రాహుల్ (23)గా గుర్తించారు. అదే గ్రామానికి చెందిన ప్రధాన నిందితుడు అయిన శాఖమూరి వెంకటేష్ అలియాస్ గుల్లి ఇద్దరు స్నేహితులు. మృతుడు రాహుల్ లెవన్ విన్నర్స్ ఆన్లైన్ క్యాసినో అనే ఆన్లైన్ బెట్టింగ్ గేమ్ లు ఆడేవాడు. స్నేహితుడైన వెంకటేష్ ను ఆ గేమ్ ఆడాలని ప్రోత్సహించాడు. ఆన్లైన్ గేమ్‌కు అలవాటు పడిన వెంకటేష్ గేమ్ లో దాదాపు 15 లక్షల వరకు పోగొట్టుకున్నాడు. నిందితుడి వద్ద మూడు లక్షల రూపాయలు ఉన్నాయని గుర్తించిన మృతుడు రాహుల్ బెట్టింగ్ ఆడమని ఆటలో తప్పకుండా డబ్బులు గెలిపిస్తామని వెంకటేష్ కు ఆశ చూపించాడు. కానీ ప్రధాన నేరస్థుడు వెంకటేష్ ఆట ఆడి మూడు లక్షల రూపాయలు పోగొట్టుకున్నాడు. ఈ డబ్బుల విషయంలో ఇద్దరు మధ్య గొడవ జరిగింది. తాను పోగొట్టుకున్న డబ్బులు ఇవ్వాలని హత్యకు గురికాబడిన రాహుల్ ను నిలదీశాడు. ఒకరోజు ఫుల్లుగా మద్యం సేవించి రాహుల్ వెంకటేష్ గొడవపడ్డారు, వెంకటేష్ ని రాహుల్ చంపేస్తానని బెదిరించాడు. వాడు అన్నంత పని చేస్తాడని భయపడి రాహుల్ ను చంపాలని నిర్ణయించుకున్నాడు. అందులో భాగంగా సూరారంలో తన స్నేహితులైన కారు డ్రైవర్ తో కలిసి కుత్బుల్లాపూర్‌లో మరో నలుగురు నిందితులతో సుపారి హత్యకు పూనుకున్నాడు. రోడ్డు పక్కన కత్తులు తయారు చేసే వారి వద్ద మూడు కత్తులు కొనుక్కున్నారు. ఈ నెల 12 వ తేదీ రాత్రి 10:30 గంటలకు లింగారెడ్డిగూడెం శివారులో నిర్మానుష్య ప్రదేశంలోకి రాహుల్ ను పిలిపించి అందరూ కలిసి మద్యం సేవించారు. అనంతరం రాహుల్ ను కత్తితో మెడ కోసి పొడిచి దారుణంగా చంపి అక్కడ నుంచి కారులో పారిపోయి గండి మైసమ్మ వద్ద ఇంట్లో తలదాచుకొని అనంతరం అక్కడి నుంచి పారిపోయారు. సహకరించిన ఏ 3 నిందితునికి 50 వేలు ఇచ్చి తర్వాత రెండు లక్షలు ఇస్తానని ఒప్పించాడు. ఏ4 కు 10వేలు, ఏ5 కి 5వేల రూపాయలు ఇచ్చాడు. ప్రత్యేక బృందాలు ఏర్పడిన పోలీసులు ప్రధాన నిందితుడు వెంకటేష్‌తో పాటు ఒక కారు, మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. సుపారి తీసుకొని హత్య కేసులో లో భాగం పంచుకున్న నిందితుల పేర్లు పోలీసులు వెల్లడించలేదు. అడిషనల్ డీసీపీ రామ్ కుమార్ షాద్నగర్ ఇన్చార్జి ఏసిపి హుస్సేన్ నాయుడు ఆధ్వర్యంలో సైబరాబాద్ క్యాట్ అండ్ ఎస్ఓటి ఇన్స్పెక్టర్ సంజయ్ కుమార్ షాద్నగర్ పోలీస్ స్టేషన్ సిఐ విజయ్ కుమార్, డిఐ వెంకటేశ్వర్లు ఎస్సై శరత్ పాల్గొన్నారు. నేరస్థుని పట్టుకున్న పోలీసులకు రివార్డు అందజేస్తామని డిసిపి తెలిపారు.

జనంసాక్షి www.janamsakshi.org | ఆదివారం 20 ఏప్రిల్ 2025

# భూభారతి 2025 చట్టంతో రైతులకు భద్రత

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 19 (జనవరి సాక్షి) :** భూభారతి 2025 చట్టం రైతులకు భద్రత కల్పిస్తుందని రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రతి రైతుకు భరోసా భద్రత కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు ఎమ్మెల్యేలతో కలిసి భూభారతి చట్టాన్ని రూపొందించడం జరిగిందని మంత్రి తెలిపారు. శనివారం భూభారతి చట్టం గురించి ప్రజలకు, రైతులకు అవగాహన కల్పించేందుకు గాను ధరూర్ మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,గతంలో ధరణి వల్ల ఎంత ఇబ్బంది కలిగిందో రైతులకు తెలుసని దానిని దృష్టిలో ఉంచుకొని భూభారతి కొత్త చట్టాన్ని రూపొందించినట్లు తెలిపారు.రాష్ట్రంలో నాలుగు పైలట్ ప్రాజెక్టుగా ఏర్పాటు చేసి భూభారత చట్టం అవగాహన కల్పించి భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నమని తెలిపారు. సాదా బైనామాలతో పాటు ఇతర ఏ సమస్య ఉన్న పరిష్కరిస్తామని తెలిపారు. పేర్లు, సర్వే నంబర్లు,ఎకరాలు తప్పు పడిన గతంలో కార్యాలయాలు చుట్టూ తిరిగిన పనులు కాలేదని ప్రస్తుతం చట్టం ద్వారా పరిష్కరిస్తామని తెలిపారు. ఒక రూపాయి చెల్లించకుండా రైతులు నేరుగా తహసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్ల ద్వారా భూ సమస్యలు పరిష్కరించుకోవచ్చు అని తెలిపారు. మే 1 నుండి ప్రతి రెవెన్యూ గ్రామాలకు అధికారులు వచ్చి రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కరిస్తారని తెలిపారు. ఈ చట్టంతో పాటు అవసరమైన సవరణలు చేయడానికి అవగాహన సదస్సులు నిర్వహిస్తారని తెలిపారు. ఆధార్ కార్డు లాగా భూదార్ కార్డులను ఇస్తామని మంత్రి తెలిపారు. 26 వేల సాదా బనామ దరఖాస్తులు పరిష్కరిస్తామని అన్నారు. ఈ చట్టం ద్వారా ప్రభుత్వ, అటవీ, ప్రైవేట్ భూములకు గుర్తింపు తెచ్చి



భద్రపరుస్తామని తెలిపారు. అధికారులు మొక్కుబడిగా సమావేశాలు నిర్వహించరాదని హెచ్చరించారు. ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ఉగాది నుండి సన్న బియ్యం ఇస్తున్నామని, 200 యూనిట్ల కరెంటు ఉచితంగా అందజేస్తున్నామని తెలిపారు. 500 రూపాయల గ్యాస్ సబ్సిడీ అలాగే సన్నధాన్యానికి 500 బోనస్ ఇచ్చిన ప్రభుత్వం మాదేనని అన్నారు. ప్రతి నియోజకవర్గంలో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నెలకొల్పుతున్నట్లు, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడానికి ప్రభుత్వం ముందుకు పోతున్నదని మంత్రి తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి పేదలకు రైతులకు సేవలించాలని కోరారు. ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ, రైతుల సమస్యలు తొలగించుటకు ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లాలో రైతులు ఈ చట్టాన్ని ఉపయోగించుకుని భూమి భద్రత కల్పించుకోవాలని అన్నారు. జిల్లాలో జూరాల ప్రాజెక్టు కింద ఆర్ఎన్ఆర్ పరిధిలో ఇల్లు నిర్మిస్తామని తెలిపారు. ఒక అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని అన్నారు. గతంలో ధరణి వల్ల అనేక మంది రైతులు కష్టపడ్డారని కార్యాలయాల చుట్టూ తిరిగినా వారి పనులు కాలేదు అన్నారు. భూభారతి చట్టం వల్ల ప్రతి రైతుకు భద్రత కలుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు సన్నబియ్యం ఇస్తున్నామని ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరు చేయడం జరిగిందన్నారు. తమ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేసి న్యాయం చేసిందని అన్నారు. మహిళల అభివృద్ధి కొరకు పెట్రోల్ బంకులు రైస్ మిల్లులు గోదాముల నిర్వహణకు చర్యలు తీసుకున్నామని ఎంపీ తెలిపారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గా అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్లు 3500 ఇచ్చారని ఇంకా 1000 అదనంగా పెంచాలని కోరారు. పదవి శాశ్వతం కాదని అభివృద్ధి శాశ్వతమని ఎమ్మెల్యే తెలిపారు. జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ మాట్లాడుతూ భూభారతి చట్టం ద్వారా ప్రతి రైతుకు మేలు జరుగుతుందని అన్నారు. గతంలో భూ సమస్య పరిష్కారానికి సివిల్ సమస్యలు ఉండేవని అలా కాకుండా నేరుగా తహసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్ ద్వారా భూములను సమస్య పరిష్కరించుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఎకరాకు భూమికి భూదాన్ కార్డులు ఇస్తామని అన్నారు. సెక్షన్ 4 5 6 7 8 ద్వారా ఆర్వోఆర్ అప్లై చేసుకున్న వారికి పరిశీలించి పరిష్కరిస్తారని తెలిపారు. ఈ చట్టం ద్వారా రిజిస్ట్రేషన్ మ్యుటేషన్ జరుగుతాయని అన్నారు. సాదా బైనామాల రిజిస్ట్రేషన్లు ఈ చట్టం ద్వారా చేయవచ్చని తెలిపారు. వారసత్వం సక్సేషన్ సెక్షన్ 8లో కోర్టు లోక్ అదాలత్ సమస్యల నుండి ఈ చట్టం ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ప్రతి గ్రామానికి రెవెన్యూ అధికారులు వచ్చి భూ సమస్యలు పరిష్కరిస్తారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల హన్మంతు, జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు, అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, తహసిల్దార్ భూపాల్ రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సరిహద్దుల్లో చెక్ పోస్టుల ఏర్పాటు




## ● డిఎస్పీ నల్లపు లింగయ్య

**నారాయణపేట జిల్లా బ్యూరో, ఏప్రిల్ 19 (జనం సాక్షి) :** రబీ సీజన్లో వరి కొనుగోళ్లలో పోరుగు రాష్ట్రాల నుండి తెలంగాణ రాష్ట్రానికి వరి ధాన్యం రాకుండా నివారించేందుకు నారాయణపేట జిల్లా పరిధిలోనీ రాష్ట్ర సరిహద్దుల్లో మొత్తం 6 బోర్డర్ చెక్పోస్టను ఏర్పాటు చేయడం జరిగిందని డిఎస్పి నల్లపు లింగయ్య తెలిపారు.నారాయణపేట మండలం జలాల్పూర్ వద్ద,దామరిగిద్ద మండలం కాన్కుర్తి ,కృష్ణ మండలం చేగుంట,కృష్ణ బ్రిడ్జి ,ఉత్కూర్ మండలంసమస్తాపూర్,మాగానూర్ మండలం ఉజ్జెల్లి వద్ద చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ బోర్డర్ చెక్పోస్ట్ లో పోలీస్ అధికారులతో పాటు, రెవెన్యూ అధికారులు ఉండి పూర్తిస్థాయి నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.కర్ణాటక రాష్ట్రం నుండి వరి ధాన్యం రాకుండా చూడాలని, వాహనాల వే బిల్లులను తనిఖీ చేయాలని సూచించారు. ఎలాంటి అనుమతి లేకుండా ఉంటే చర్యలు తీసుకోవాలని తెలిపారు.చెక్పోస్ట్ దగ్గర వచ్చి పోయే ప్రతి ఒక్క వాహనాల నంబర్లను రిజిస్టర్ లో నమోదు చేయాలని తెలిపారు. వ్యాపారస్తులపై నిఘా ఏర్పాటు చేయాలని,చెక్పోస్టుల వద్దనే కాకుండా బోర్డర్ గ్రామాల నుండి జిల్లాలోకి వరి ధాన్యం రాకుండా పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో ఉన్న ఈ ఎస్సై లు నిరంతరం చెక్ పోస్ట్ ల పై నిఘా ఉంచాలని చెక్ పోస్ట్ లో వద్ద విధులు నిర్వర్తిస్తున్న పోలీసు రెవెన్యూ అధికారులను నిరంతరం తనిఖీ చేస్తూ అప్రమత్తంగా ఉండేలా చూడాలని తెలిపారు.

# అధికారుల ఆదేశాలు బేఖాతర్

## ● ఫీల్డ్ అసిస్టెంట్ సస్పెండ్



**చిలప్‌చేడ్, ఏప్రిల్ 19 (జనంసాక్షి) :** మండలంలోని అజ్జమర్రి గ్రామం క్షేత్ర సహాయకులు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన నాలుగు సమీక్ష సమావేశాలకు హాజరు కానందున అలాగే గౌరవ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఆదేశాల ప్రకారము ప్రతి గ్రామ పంచాయతీలో సుమారు 100 మంది లేబర్ లకు పైగా పని కలిపించమని చెప్పినా కూడా అజ్జమర్రి గ్రామంలో తేదీ 17 4 2025 నాటికి కేవలం 8 మంది లేబర్‌లతో పని చేయించారు. కాబట్టి అధికారుల మాటలను బేఖాతరు చేసినందున అజ్జమర్రి క్షేత్ర సహాయకులకు అతినారం శంకరయ్యని ఫీల్డ్ అసిస్టెంట్ విధుల నుండి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది అలాగే జిల్లా అధికారులకు తెలియజేయడం జరిగిందని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఆనంద్ తెలియజేశారు.

# ఫామ్‌హౌస్‌లో పేకాట ఆడుతున్న ఎనిమిది మంది అరెస్ట్



**తూప్రాన్, ఏప్రిల్ 19 (జనం సాక్షి) :** ఫామ్‌హౌస్‌లో పేకాట ఆడుతున్న 8 మందిని పట్టుకుని అరెస్ట్ చేసినట్టు ఎస్ఐ సుభాష్ గౌడ్ తెలిపారు. వివరాల ప్రకారం మనోహరబాద్ మండల పరిధిలోని కూచారం గ్రామ శివారులో గల వింటర్ గ్రీన్‌లో గల మూడు ఫాం హౌస్ లో పేకాట ఆడుతున్నరూ అనే సమాచారం మేరకు సీఐ రంగా కృష్ణ ఆధ్వర్యంలో ఎస్ఐ సుభాష్ గౌడ్ సిబ్బందితో కలసి దాడులు నిర్వహహించి 8 మందిని అదుపులోకి తీసుకొని వారి నుండి 11,580 వేల నగదు 8 సెల్ ఫోన్లు 3 కార్లు పట్టుకుని సీజ్ చేసినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుభాష్ గౌడ్ తెలిపారు.

# అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు

- కుల గణన ప్రకారం బీసీ రిజర్వేషన్లు పెంపుదల చేశాం
- 500 కుటుంబాలకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

**సంగారెడ్డి ప్రతినిధి, కొండాపూర్ ఏప్రిల్ 19 (జనం సాక్షి) :** దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న ఎస్సీ వర్గీకరణ పూర్తి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ కి దక్కుతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. శనివారం ఓ ఫంక్షనల్ లో జరిగిన కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి మంత్రి దామోదర్ రాజ నరసింహ ముఖ్య అతిథి హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలల కాలం వస్తుంది అన్నారు .15 నెలల కాలంలో ఎన్నో రకాల సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించి విజయవంతంగా అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. రాష్ట్రంలోని అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం పథకాలు అందేలా వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్రంలో అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు ప్రజలకు ఏం చేయాలో అన్ని చేస్తున్నామని మంత్రి తెలిపారు. అయినా వాటిని చెప్పుకోవడం లేదన్నారు. ప్రజలకు ఏమి కావాలో తెలుసుకొని వారిని ఆదుకునే పథకాలను తీసుకొచ్చే ఉద్దేశంతో రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా కుల గణన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. అత్యంత వెనుకబడిన వారిని ఆదుకోవడం సామాజిక న్యాయం చేయడం ద్వారా వర్గీకరణ ఫలాలు అందరికీ అందేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పార్టీలకు రాజకీయాలకు అతీతంగా గ్రామాలలో నిరుపేద కుటుంబాలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి మొదటి విడతలో 3500 ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఒకవైపు వేల సంఖ్యలో ఉద్యోగాలను భర్తీ చేస్తూ మరోవైపు నిరుద్యోగ యువకులకు స్వయం ఉపాధి కల్పన కోసం రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా సబ్సిడీ లోన్లు ఇవ్వనున్నట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికి ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల కాలంలో 50 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేసినట్లు తెలిపారు. త్వరలో మరో 20 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు విడుదల చేయనున్నట్లు తెలిపారు. సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ



గ్రామాలకు చెందిన 500 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో టిజిఐఐసి నిర్మల జగ్గారెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేష్షెట్కార్, స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్,అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, సీడీసీ చైర్మన్ గడిల రాంరెడ్డి, కొండాపూర్ తాహ సిల్దార్ బి. అశోక్, ఆత్మ కమిటీ చైర్మన్ వై. ప్రభు, కాంగ్రెస్ నాయకులు నరసింహారెడ్డి, నర్సింలు సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# నవీన్ గుప్తా ఆధునీకరించిన పాఠశాలను సందర్శించిన కలెక్టర్

- కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ఉందని కితాబిచ్చిన రాహుల్ రాజ్

**శివ్వంపేట, ఏప్రిల్ 19 (జనంసాక్షి) :** మండల కేంద్రమైన శివ్వంపేటలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలన లో మన ఊరి మనబడి కార్యక్రమంలో భాగంగా నిర్మించిన ప్రాథమిక పాఠశాలకూ, నిధులు చాలని కారణంగా అప్పటి కాంట్రాక్టర్ మధ్యలోనే పాఠశాల నిర్మాణ పనుల నిలిపివేశాడు. దీంతో ఆ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు అలాగే ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారనే విషయాన్ని ఉపాధ్యాయుల ద్వారా తెలుసుకున్న మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు, శివ్వంపేట మాజీ సర్పంచ్ పూలిమామిడి స్రవంతి నవీన్ గుప్తా మానవత దృక్పథంతో స్పందించి, విద్యార్థుల యొక్క భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని, రాజకీయాలకు అతీతంగా పాఠశాల పునరుద్ధరణకు ముందుకు వచ్చారు. దాదాపుగా 9 లక్షల రూపాయల తన సొంత డబ్బులు పాఠశాల మరమ్మతు కోసం ఖర్చు చేసి, పాఠశాలకు అవసరమైన మౌలిక వసతులు డోర్లు, కిటికీలు, ఫ్యాన్లు, గ్రీన్ బోర్డ్స్, నీటి కోసం వాటర్ ట్యాంక్, పాఠశాల ఆవరణంలో పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడానికి మహనీయుల చిత్రపటాలు, పిల్లలకు విద్యాబోధనకు ఉపయోగకరమైన తెలుగు వర్ణమాలతో కూడిన పిల్లల పెయింటింగ్స్, వేసి ఆ ప్రాథమిక పాఠశాలను పిల్లలకు సౌకర్యవంతంగా తీర్చిదిద్దారు. శనివారం శివ్వంపేట పర్యటనలో భాగంగా ఈ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్



రాహుల్ రాజ్ సందర్శించి, ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దిన నవీన్ గుప్తాను ప్రత్యేకంగా అభినందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సువాసిని రెడ్డి, అదనపు కలెక్టర్ మెంచు నగేష్, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, స్థానిక తహసిల్దార్ కమలాద్రి, డిప్యూటీ ఎమ్మార్వో షఫీయోద్దీన్, ఎంపీడీవో నాగేశ్వర్ గుప్తా, పిఎసిఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, మండల వ్యవసాయ అధికారి లావణ్య, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల కరుణాకర్ రెడ్డి, లక్ష్మీ కాంతారావు, మాధవ రెడ్డి, సుధీర్ రెడ్డి, స్టానిక నాయకులు వారాల గణేష్, మాజీ కో ఆప్షన్ మెంబర్ దావూద్, వారాల గణేష్, ప్రభులింగం, అరుణ్, కములయ్యగారి వెంకటేష్, ఈసారపు రాజు, శ్రీనివాస్ గౌడ్, సద్దాం, కమ్మరి ఆచారి, ఆంజనేయులు ఉన్నారు.

# భూ భారతి చట్టంతో శాశ్వత పరిష్కారం

## ● ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి

**నారాయణపేట జిల్లా బ్యూరో, ఏప్రిల్ 19 (జనం సాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన భూ భారతి చట్టంతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికా రెడ్డి,జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు.శనివారం మరికల్ మండల కేంద్రంలోని ఇంటిగ్రేటెడ్ మండల కాంప్లెక్స్ లోని మీటింగ్ హాల్ లో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భూ భారతి రెవెన్యూ అవగాహన సదస్సు కు ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ తో పాటు స్తానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికా రెడ్డి హాజరయ్యారు. సదస్సులో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.ఈ నెల 14 న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూ భారతి పోర్టల్ ను ప్రారంభించారని, ఈ నెల 17న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లాలోని పైలెట్ గా ఎంపిక చేసిన మద్దూరు మండలం కాజీపూర్ లో పోర్టల్ పై నిర్వహించిన రెవెన్యూ అవగాహన సదస్సు ను ప్రారంభించారని తెలిపారు.ధరణిలో 33 మ్యాడుల్స్ ఉన్నా ఏది దేనికోసమో తెలిసేది కాదని, కానీ ఈ కొత్త చట్టం లో సులభతరమైన, అందరికీ అర్థమయ్యేలా 11 మ్యాడుల్స్ ఉన్నాయన్నారు. గతంలో సాదా బైనామా ఒక్కటి కూడా చేయలేదని, కోర్టు స్టే కూడా ఉన్నదని చెప్పారు. ఇప్పుడు సీసీ ఎల్ ఏ నుంచి కోర్టు స్టే ను వెకెంట్ చేయిస్తారన్నారు.భూ సమస్యలను బట్టి తహసిల్దార్, ఆర్డిఓ, రెవిన్యూ కలెక్టర్ స్థాయిలో అధికారాలు ఉన్నాయని, వారి పరిధి కంటే ఎక్కువ సమస్య ఉంటే కలెక్టర్ కు అధికారం ఇవ్వడం జరిగిందని ఆమె తెలిపారు. అదే విధంగా ఈ పోర్టల్ లో అప్పీలు కు ఆస్కారం కల్పించారని,



తహసిల్దార్ స్తాయిలో అభ్యంతరముంటే ఆర్డిఓ కు, ఆర్డీవో స్థాయి లో కూడా అభ్యంతరం ఉంటే కలెక్టర్ కు అప్పీలు చేసుకునే వెసులుబాటు ఉందన్నారు.ఈ చట్టంలోని సెక్షన్ 4, 5 ల గురించి అందరూ తెలుసుకున్నారు. జూన్ 2 నుంచి అన్ని గ్రామాలు, మండలాల్లో రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసి రైతుల నుంచి ఫిర్యాదులను స్వీకరిస్తారని కలెక్టర్ తెలిపారు. సదస్సులో ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికారెడ్డి మాట్లాడుతూ.. చట్టం గురించి రైతులకు అర్థం అయితే సగం సమస్యలు పరిష్కారం అయినట్లే అన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత చాలామంది రైతులు రైతులు తమ సమస్యలను తన దృష్టికి తీసుకొచ్చారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రైతుల గురించి ఆలోచించి ఈ కొత్త చట్టాన్ని తీసుకొచ్చి మళ్ళీ రెవెన్యూ వ్యవస్థను గాడిలో పెట్టారన్నారు. ఇక్కడ తెలుసుకున్న విషయాలను మీ మీ గ్రామాలలో అందరికీ చెప్పాలని ఆమె కోరారు. రైతులకు ఇబ్బంది లేకుండా ఈ చట్టాన్ని తయారు చేశారన్నారు.ఆధార్ కార్డు ఎలాగో ప్రతి రైతుకు తన భూమికి సంబంధించిన అన్ని వివరాలతో కూడిన భూదార్ కార్డును ఒక నెంబర్ ను రైతులకు ఇస్తారని ఆమె తెలిపారు. ధరణి గురించి ఇంకా చాలా మందికి తెలియదని, అలా కాకుండా కొత్త చట్టం గురించి విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఈ కొత్త చట్టంపై అందరికీ అవగాహన ఉంటే ఎవరికి వారే అధికారుల వద్దకు వెళ్లి పని చేసుకోవచ్చన్నారు. ధరణిలో సాదా బైనామాలకు అవకాశం లేకపోయిందని, ఇప్పుడు వాటికి పరిష్కారం లభిస్తుందని, నియోజకవర్గంలో వెయ్యి సాదా బైనామా దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని చెప్పారు. సమస్య పరిష్కారం కోసం ధరణి లో దరఖాస్తు చేస్తే వెయ్యి రూపాయలు ఇవ్వాల్సి ఉండేదని, ఇప్పుడు ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. సదస్సులకు ఎక్కువ సంఖ్యలో రైతులు రావాలని ఎమ్మెల్యే కోరారు. రైతులందరూ భూ భారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకుని గొడవలు లేకుండా సమస్యలను పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా సూచించారు. రైతు సంఘాల నాయకులు భూ భారతి చట్టంపై ప్రతి రైతుకు అవగాహన కల్పించాలని ఆమె కోరారు. జూన్ 2 తరవాత అధికారులే గ్రామాలకు వచ్చి రైతుల భూ సమస్యలపై దరఖాస్తులను స్వీకరిస్తారని ఆమె తెలిపారు. అనంతరం ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్ లోని తహసిల్దార్, ఎంపీడీఓ, ఎంఈఓ కార్యాలయాలను కలెక్టర్, ఎమ్మెల్యే పరిశీలించారు. కాంప్లెక్స్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అనిల్ కుమార్, ఎంపీడీవో కొండన్న, ఏ వో రహమాన్, సింగిల్ విండో చైర్మన్ వెంకట్రాం రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు ప్రశాంత్ కుమార్ రెడ్డి, రైతు సంఘాల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# దళారుల మాటలు నమ్మి రైతులు మోసపోవద్దు



## ● మానకొండూరు శాసనసభ్యులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ

**బెజ్జంకి, ఏప్రిల్ 19 (జనం సాక్షి) :** ఐకెపి ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని కల్లేపల్లి, దాచారం, గుగ్గిళ్ళ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మానకొండూరు నియోజకవర్గం శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. అనంతరం కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దళారుల మాటలు నమ్మి అమ్ముకోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రలలో రైతులు వరి ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధర క్వింటాలుకు 2320 రూపాయలు పొందాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్,కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముక్కిసరత్నాకర్ రెడ్డి,మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పులి సంతోష్, మచ్చకుమార్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు లింగాల శ్రీనివాస్,బైర రాజేందర్, ఇస్కిల్ ఐలయ్య, అడుకాని నర్సిగం,శానగొండ శరత్, సాదిక్, ఐకేపి సెంటర్ నిర్వాహకులు మరియు రైతులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

**నిర్ణీత గడువులోపు భూమి మ్యూటేషన్ దరఖాస్తుల పరిష్కారం**

**ఆధార్ తరహాలో భూదార్ సంఖ్య కేటాయింపు**

**భూ భారతి చట్టం అవగాహన సదస్సులలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**



**ములుగు ప్రతినిధి, ఏప్రిల్ 19(జనంసాక్షి)**

భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంపై రైతులు పరిపూర్ణమైన అవగాహన ఏర్పర్చుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సూచించారు. శనివారం ములుగు మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణం లో, గోవిందరావు పేట మండలం కేంద్రం లోని రైతు వైదిక లో వేర్వేరుగా నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన సదస్సులలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతుల నుండి అభ్యంతరాలను తెలుసుకున్న అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి చట్టం ద్వారా రైతులకు చేకూరే ప్రయోజనాల గురించి కలెక్టర్ ఒక్కో అంశం వారీగా వివరించారు. భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (ఆర్ ఓ ఆర్) చట్టం - 2025 జనవరిలో గెజిట్ రూపంలో వచ్చిందని, సమగ్ర అంశాలను పొందుపరుస్తూ ప్రభుత్వం ఏప్రిల్ 14న ఈ చట్టాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ వివరించారు. భూ సమస్యలు కలిగిన రైతులు ఏడాది కాలం లోపు భూభారతి పోర్టల్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అవగాహన సదస్సుల అనంతరం మే మొదటి వారంలో అధికారులు గ్రామాల వారీగా సదస్సులను ఏర్పాటు చేసి అర్జీలు స్వీకరిస్తారని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం భూ సంబంధిత సమస్యలను నిర్దిష్ట గడువులోపు పరిష్కరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. సమస్య పరిష్కారం కాకుంటే కలెక్టర్ కు లేదా సీసీఎల్ఏ కు అప్పీల్ చేసుకోవచ్చని, ఈ చట్టంలో కొత్తగా ల్యాండ్ ట్రిబ్యునల్ కూడా అందుబాటులో ఉంటుందని సూచించారు. రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం సరైంది కాదని భావిస్తే కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయంపై అభ్యంతరం ఉంటే ల్యాండ్ ట్రిబ్యునల్ కు అప్పీల్ చేసుకోవచ్చని అన్నారు. ఈ చట్టంలోని అంశాలపై గ్రామాలలో విస్తృతంగా చర్చిస్తూ, తోటి రైతులకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులలో జిల్లా పంచాయతీ అధికారి దేవ్ రాజ్, తహసీల్దార్లు విజయ భాస్కర్, సృజన్ కుమార్, ఎంపిడిఓ లు రామక్రిష్ణ, జవహర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి జితేందర్ రెడ్డి, స్థానిక అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టంపై అవగాహన కల్పించిన కామారెడ్డి జిల్లా కలెక్టర్



**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్ 19 జనం సాక్షి**

భూభారతి చట్టంపై జిల్లాలోని ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతీ మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. భూభారతి చట్టంపై అవగాహన సదస్సులను జిల్లాలో ప్రారంభించడం జరిగిందని,అందులో భాగంగా శనివారం నాగిరెడ్డిపెట్ మండల రైతు వేదికల్లో నిర్వహించిన అవగాహన సదస్సులలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి చట్టం 14 ఏప్రిల్ 2025 న ప్రారంభించడం జరిగిందని తెలిపారు. చట్టంపై ప్రజలకు,రైతులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ధరణీ స్తానంలో భూ భారతి భూమి హక్కుల చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇందులో అన్ని రకాల అప్లికేషన్స్ ఉన్నాయని,హక్కుల రికార్డులలో తప్పుల సవరణ చేసుకోవచ్చని,రిజిస్ట్రేషన్,మ్యుటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం జరుగుతుందని,2014 జూన్ 2 కంటే ముందు గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ భూమిని సాదాబైనామ ద్వారా కొనుగోలు చేసి,గడచిన 12 ఏండ్లుగా అనుభవంలో ఉంటూ 12.10.2020 నుండి 10.11.2020 మధ్య కాలంలో క్రమబద్ధీకరణ కోసం రైతులు పెట్టుకున్న దరఖాస్తులపై
ఆర్డీఓలు విచారణ చేసి అర్హత ఉన్నవారి నుండి ప్రస్తుత రిజిస్ట్రేషన్,స్టాంప్ డ్యూటీ వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని తెలిపారు. అట్టి వాటిని రికార్డులలో నమోదు చేసి పట్టాదారలకు పాసు పుస్తకం ఇస్తారని తెలిపారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ,పాసు పుస్తకాలలో భూమి పటం,భూముల సమస్యలు పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్త ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజిత వెంకట్రాంరెడ్డి,ఆయా తహసీల్దార్లు, గ్రామస్తులు, రైతులు,పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# భూ సమస్యలు తీర్చే చట్టమే భూభారతి చట్టం

**వందేళ్ళకు కనుగుణంగా రూపొందించిన చట్టం భూ భారతి చట్టం**

**ఆధార్ లాగే భూధార్ నెంబర్ త్వరలో ఇవ్వబోతున్నాం**

**రెవెన్యూ గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఎప్రిల్ 19(జనంసాక్షి):**

రైతుల యొక్క భూ సమస్యలు తీర్చేందుకే భూభారతి చట్టం ద్వారా రైతుల కన్నీటిని తుడవటానికే భూభారతి చట్టంను తీసుకొచ్చినట్లు రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం నాగర్ కర్నూల్ జిల్లా పర్యాటన లో భాగంగా జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయానికి హెలికాప్టర్ ద్వారా చేరుకోగా హెలిపాడ్ దగ్గర పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, రాష్ట్ర ఎక్సైజ్,పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,ఎంఎల్సి కూచకుళ్ళ దామోదర్ రెడ్డి, ఎంఎల్ఏ కూచకుళ్ళ రాజేశ్ రెడ్డి,జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, పుష్ప గుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం నాగర్ కర్నూల్ మండల పరిధిలో గల గగ్గలపల్లి గ్రామంలోని ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం- 2025 పై అవగాహన సదస్సు కు ముఖ్య అతిథిగా మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఏదైనా చట్టం చేస్తే వందేళ్ళకు సరిపడే విధంగా చట్టం చేయాలని సూచించారు. భూభారతి చట్టం వందేళ్లకు సరిపడా విధంగా ఉందన్నారు. అధికారంలోకి వస్తే ధరణిని బంగాళాఖాతంలో కలిపేస్తాం అన్న మాటను నిలబెట్టుకున్నామని, ధరణి పోర్టల్ ద్వారా ఎదుర్కొన్న భూ సమస్యలను భూభారతి చట్టం ద్వారా తీర్చనున్నట్లు తెలియజేశారు. నాలుగు గోడల మధ్య చుట్టాల కొరకు రూపొందించిన ధరణి చట్టాన్ని రూపుమాపి రాష్ట్ర ప్రజలందరి భూ సమస్యలు తీర్చే భూభారతి చట్టంగా ప్రజల కొరకు తీసుకొచ్చామని వివరించారు. ఏదైనా చట్టం చేస్తే వందేళ్ళకు సరిపడే విధంగా చట్టం చేయాలని సూచించారు. గతంలో ధరణి వల్ల ఎంత ఇబ్బంది కలిగిందో రైతులకు తెలుసని దానిని దృష్టిలో ఉంచుకొని భూభారతి కొత్త చట్టాన్ని రూపొందించినట్లు తెలిపారు. 2020 ధరణి చట్టంలో సాదాబైనామా అనే అంశాన్ని గత ప్రభుత్వం తొలగించిందనీ అన్నారు. గతంలో రైతులు సాదాబైనామ కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులలో సక్రమంగా ఉన్న దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. రైతుల కన్నీటిని తీర్చేందుకే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చాం అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో భూ సమస్యలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు . ప్రజలను ఇబ్బంది పెట్టకుండా రైతులకు సేవలు అందిస్తాం అన్నారు. రైతులు తమ భూ సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికే చెప్పులు అరిగేలా అధికారుల చుట్టూ రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగారని ఇప్పుడు ఇంకా ఆ అవసరం రైతులకు లేదని అధికారులే రైతుల వద్దకు వచ్చి వారి భూ సమస్యలను పరిష్కరిస్తారని తెలిపారు. ధరణిలో ఏదైనా సమస్య పరిష్కారం కోసం దరఖాస్తు చేస్తే వెయ్యి రూపాయలు ఇవ్వాల్సి ఉండేదని, ఇప్పుడు ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా. దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఒక రూపాయి చెల్లించకుండా రైతులు నేరుగా తహసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్ల ద్వారా భూ సమస్యలు పరిష్కరించుకోవచ్చు అని తెలిపారు. మే 1 నుండి ప్రతి రెవెన్యూ గ్రామాలకు అధికారులు వచ్చి రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించి సమస్యలను పరిష్కరిస్తారని తెలిపారు.

**మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ..**

సంవత్సరం కాలం పాటు ఇతర రాష్ట్రాలలోని చట్టాల్ని అధ్యయనం చేసి భూభారతి చట్టాన్ని రూపకల్పన చేసిన రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ద్వారా రూపొందించిన భూభారతి చట్టం చరిత్రలో సువర్ణ అధ్యాయంగా నిలిచిపోతుందని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి తెలిపారు. స్థానిక సంస్థల శాసనమండలి సభ్యులు కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ భూభారతి చట్టంతో రైతులందరికీ న్యాయం జరుగుతుందని, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతులందరికీ మేలు జరిగేలా భూభారతి చట్టాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు.

# సరస్వతి పుష్కరాల పనులను పూర్తిచేయాలి

**భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**కాళేశ్వరం, ఏప్రిల్19,(జనం సాక్షి)**

: భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం లోని కాళేశ్వరం లో మే నెలలో జరుగనున్న సరస్వతి పుష్కరాల ఏర్పాటు పనులను శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. మొదట విఐపి ఘాట్ వద్ద నిర్మిస్తున్న సి సి రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, వాటర్ క్యూరింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు. విఐపి ఘాట్ వద్ద జరుగుతున్న ర్యాంపు, మరుగుదొడ్ల నిర్మాణం, సరస్వతి దేవి విగ్రహ ఏర్పాటుకు జరుగుతున్న పనులను పరిశీలించారు. అక్కడి నుండి ప్రధాన ఘాట్ వద్దకు చేరుకొని ప్రధాన ఘాట్ వద్ద జరుగుతున్న మరుగుదొడ్ల నిర్మాణం పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యుత్ శాఖ చేపట్టిన పనులను పరిశీలించి విద్యుత్ స్థంబాలు, ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. మే 15 నుండి 26 వరకు నిర్వహించే సరస్వతి పుష్కరాలకు భక్తులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉన్నందున తాత్కాలిక, ,శాశ్వత ఏర్పాటు పనులను వేగవంతంగా పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తేవాలని సూచించారు. ప్రతి పనిలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయ లక్ష్మి, కుమార్, డిపిఓ నారాయణ రావు, ఇరిగేషన్, విద్యుత్, పంచాయితీ రాజ్ ఆర్ డబ్ల్యూ ఎస్ ఇంజనీరింగ్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ హుజురాబాద్‌గా మార్చాలి

**హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



**హుజురాబాద్, ఏప్రిల్ 19 (జనం సాక్షి)**

: హుజురాబాద్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుతూ స్వచ్ఛ హుజురాబాద్ గా మార్చాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సూచించారు. శనివారం హుజురాబాద్ లోని సాయి రూప గార్డెన్లో ఏర్పాటుచేసిన స్వచ్ఛ ఎక్సిబిషన్ కార్యక్రమంలో మాట్లాడారు. హుజరాబాద్ లోని 30 వార్డులను అందంగా తీర్చిదిద్దాలని అన్నారు. అలాగే ప్రజలు కూడా స్వచ్ఛ హుజురాబాద్ కోసం సహకరించాలని అన్నారు. చెత్తను సాధ్యమైనంతవరకు బయట వేయకుండా మున్సిపల్ సిబ్బందికి అప్పగించి తమ పరిసరాలతో పాటు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. అధికారులు కూడా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. అనంతరం పట్టణంలోని వివిధ పాఠశాల విద్యార్థుల సైన్ స్ఫేర్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, మాజీ చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్,
పి ఎస్ సి ఎస్ చైర్మన్ ఎడవల్లి కొండల్ రెడ్డి, కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులు కిషన్ రావు, అనిత, ఫైర్ సిబ్బంది, బీఆర్ఎస్ నాయకులతో పాటు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## కేంద్రం రాజ్యాంగ సవరణ ప్రయత్నాలతో

# రిజర్వేషన్లకు ముప్పు

**మంచిర్యాల డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ**



**మంచిర్యాల ప్రతినిధి , ఏప్రిల్ 19 (జనంసాక్షి)**

: బిజెపి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని మరిచి కుల, మతాల మధ్య చిచ్చు పెట్టడమే లక్ష్యంగా పనిచేస్తుందని మంచిర్యాల డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ పేర్కొన్నారు. శనివారం నాడు మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలంలోని ర్యాలీ గ్రామం నుండి గడపూర్ గ్రామం వరకు కాంగ్రెస్ నాయకులతో కలిసి మంచిర్యాల జిల్లా డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ పాదయాత్ర చేశారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అనే నినాదంతో పాదయాత్ర కొనసాగించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ సవరణ పేరిట చేస్తున్న ప్రయత్నాలు రిజర్వేషన్లకు ముప్పు తీసుకురావడమే లక్ష్యంగా కనిపిస్తున్నాయని అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ ఎంతో శ్రమించి రచించిన రాజ్యాంగం వల్లనే ఇప్పటికీ బడుగు బలహీన వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు .ఈ పాదయాత్రలో మార్కెట్ కమిటీ చైర్మన్ పయ్యావుల పద్మ-ముని, మండల కోఆర్డినేటర్, నాయకులు, మహిళా నాయకురాలు , కార్యకర్తలు పాల్గొన్నారు..

# వడగాళ్ల వానలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.

**-ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.**



**మల్లాపూర్ ఏప్రిల్19 (జనం సాక్షి):**

మల్లాపూర్ మండలంలోని, ఆయా గ్రామాలతో పాటు ముత్యంపేట గ్రామంలో వడగండ్ల వానతో మరియు ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలతో పంట నష్టం జరిగిన పొలాలను పరిశీలించిన కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 25 వేల రూపాయల ఆర్థిక సహాయం చేసి రైతన్నలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.
నియోజకవర్గంలో వడగండ్ల వానకు తీవ్ర పంట నష్టం జరిగిందని. రైతులు చాలా ఆందోళన చెందుతున్నారని. ఇప్పటికి రైతులకు రైతు భరోసా రాలేదు, రుణమాఫీ కాలేదు కాబట్టి కనీసం నష్ట పరిహారమైన ఇచ్చి రైతన్నను ఆదుకోవాలని విజ్ఞప్తి చేసారు. జరిగిన నష్టాన్ని వ్యవసాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ రఘునందన్కూ ఫోన్లు వివరించి, రైతులను ఆదుకోవాలని కోరారు. పంట నష్ట వివరాలను సర్వే చేసి వెంటనే ఉన్నతాధికారులకు పంపాలని మండల వ్యవసాయ అధికారులకు విజ్ఞప్తి చేసారు. పంటల భీమా హామీ ఇచ్చి, బడ్జెట్ లో నిధులు కేటాయించి పంటల బీమా చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు తీవ్ర అన్యాయం చేసిందని, ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఇది నిదర్శనమని అన్నారు. రైతులు నష్ట పోకుండ పోరాడుతునని రైతులు ధైర్యంగా ఉండాలని వారికీ భరోసానిచ్చారు. ఎమ్మెల్యే తో పాటు డిఏవో , ఎమ్మార్వో వీర్ సింగ్, ఏవో లావణ్య, ఏఈఓ గ ఎలక్రిసిటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# కుంటాల జలపాత అభివృద్ధికి 10 కోట్లు నిధులు కేటాయించండి



**నెరడిగొండ ఏప్రిల్19(జనంసాక్షి)**

తెలంగాణ రాష్ట్ర మంత్రి సితక్క ఆదిలాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా మండలంలోని కుంటాల జలపాతంను సందర్శించారు. పర్యాటకుల సౌకర్యార్థం రూప్వే,కార్టిజేస్ నిర్మాణానికి కుంటాల జలపాతం వద్ద మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నిధులు మంజూరు చేయాలని తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి తోకలిసి కోరారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పర్యటక రంగాన్ని పట్టించుకోలేదని,ప్రజా ప్రభుత్వంలో టూరిజం డెవలప్మెంట్ కొరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృఢ సంకల్పంతో ఉన్నారని తెలిపారు. చాలా మంది హైదరాబాద్ వివిధ ప్రాంతాల నుండి పర్యాటకులు ఇక్కడికి వస్తున్నారని తెలిపారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ తెలంగాణలోనే పేరుగాంచిన జలపాతం కుంటాల జలపాతంన్ని
ఖచ్చితంగా త్వరలోనే అభివృద్ధి చేస్తామని,పర్యటకులకు అన్ని సౌకర్యాలు జలపాతం
వద్ద కల్పిస్తామని తెలిపారు. తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ కుంటాల జలపాతంని ప్రకృతికి విధ్వంసం లేకుండా పర్యటక హబ్ గా కుంటాల జలపాతన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. గెస్ట్ హౌస్ల నిర్మాణం త్వరలోనే చేపడతాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలపై పోలీసుల ప్రత్యేక దృష్టి



**బెల్లంపల్లి, ఏప్రిల్ 19 (జనంసాక్షి)**

బెల్లంపల్లి నియోజకవర్గం కన్నెపల్లి మండలంలో నకిలీ విత్తనాల వినియోగంపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. నకిలీ విత్తనాలను కంట్రోల్ చేయడం కోసం నిరంతరం పోలీసులు నిఘా పెట్టారు. అందులో భాగంగానే శనివారం సూర్జాపూర్ గ్రామంలో కన్నెపల్లి ఎస్సై గంగారాం, పోలీసులు పలు గృహాలను తనిఖీ చేశారు. నకిలీ విత్తనాల ఉన్నాయనే సమాచారం మేరకు సూర్జాపూర్ లోని అనుమానితుల ఇండ్లను సోదా చేశారు. ఈ సోదాల్లో నకిలీ విత్తనాలు లభించలేదు. నకిలీ విత్తనాల వాడకంపై, లాభనష్టాలను పోలీసులు రైతులకు వివరించారు. నకిలీ విత్తనాలు వాడడం వల్ల భూమి సారవంతం కోల్పోయి రానున్న రోజుల్లో పంట దిగుబడి తగ్గుతుందనీ అవగాహన కల్పించారు. అంతేకాకుండా పర్యావరణం పై కూడా ప్రభావం చూపే అవకాశం ఉందనీ చెప్పారు. గ్లైపోసిట్ నకిలీ విత్తనాలు వాడడం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని వివరించారు. ప్రధానంగా చర్మ సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉందనీ వివరించారు. ఎవరూ కూడా నకిలీ విత్తనాలు అమ్మడం కొనడం కానీ చేయకూడదని హెచ్చరించారు. ఏగ్రామంలోనైనా నకిలీ విత్తనాలు అమ్మినట్లు ప్రజలకు తెలిస్తే వెంటనే పోలీసులకి సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
20 ఏప్రిల్ 2025

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేందుకు అధిక ప్రాధాన్యత

- ప్రణాళికాబద్ధంగా యాసంగి పంట కొనుగోలు చర్యలు
- అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భావం
- ధాన్యం కొనుగోలు పై జిల్లా కలెక్టర్ లు ప్రత్యేకంగా పర్యవేక్షణ
- తాళ్ళు, తరుగు పేరిట ఎటువంటి కోతలు పెట్టవద్దు
- యాసంగిలో 70 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం అదనంగా కొనుగోలు
- సన్న బియ్యం సరఫరా , ధాన్యం కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**భువనగిరి కలెక్టరేట్, ఏప్రిల్ 19 (జనం సాక్షి) :** ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేందుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి మంత్రి ఉత్తమ్ ప్రణాళిక బద్ధంగా యాసంగి పంట కొనుగోలు చర్యలు చేపట్టాలని, సన్న బియ్యం సరఫరా , ధాన్యం కొనుగోలు పై పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్‌తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని సూచించారు. దేశంలో అత్యధికంగా వరి పంట పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించిందని వెల్లడించారు. వానాకాలంలో 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, యాసంగి లో 127.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పంట పండిందని అన్నారు. వానాకాలం పంట కొనుగోలు సజావుగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించినందుకు కలెక్టర్లకు, అదనపు కలెక్టర్ లు, పౌర సరఫరాల అధికారులకు, ఇతర సిబ్బందికి మంత్రి అభినందనలు తెలిపారు. వాన కాలం కంటే అదనంగా యాసంగి సీజన్‌లో 70 లక్షల మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని మంత్రి తెలిపారు. ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి మానిటర్ చేయాలని సూచించారు. రైస్ మిల్లర్లు తాళ్ళు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు విధించకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు. జిల్లాలలో ఐకెపి, ప్యాక్స్ కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని, మంత్రి అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలలో ఎక్కడైనా కొనుగోలు కేంద్రాలలో మౌలిక వస్తువుల కొరత ఉంటే కలెక్టర్ లు వాటిని కొనుగోలు చేయవచ్చని వివరించారు. భారత ఆహార సంస్థ మార్గదర్శకాలు ప్రకారం నూకల శాతం 25 దాటకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వం అందించే ధర కంటే అధికంగా అందిస్తే మాత్రమే రైతులు ప్రైవేట్ గా బియ్యం అమ్ముకోవాలని, తక్కువ ధరకు ఎట్టి పరిస్థితుల్లో అమ్మడానికి వీలు లేదని పేర్కొన్నారు. మన రాష్ట్రంలో అత్యధిక జనాభా దొడ్డు బియ్యం తినడం ఆపేసారని, దీనిని గమనించి రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం 84 శాతం జనాభాకు ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టామని తెలిపారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతుందని, పేదలు, ప్రజలు సన్న బియ్యం సంతోషంతో స్వీకరిస్తున్నారని, 84 శాతం జనాభా ఆహార భద్రతకు సుస్థిరత ఏర్పడిందని స్పష్టం చేశారు. 13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలని అన్నారు. సన్న బియ్యం నాణ్యత పై సామాజిక మాధ్యమాల్లో అక్కడక్కడ వస్తున్న వ్యతిరేక వార్తలను పరిశీలించి తప్పుడు వార్తలైతే వెంటనే ఖండించాలని మంత్రి అధికారులకు సూచించారు. నీటిపారుదల ప్రాజెక్టుల పరిధిలో ఎక్కడైనా త్రాగు నీటి సరఫరా ఇబ్బందులు, కొరత ఉంటే సమాచారం అందించాలని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, సివిల్ సప్లై మేనేజర్ శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్, జిల్లా పంచాయతీ అధికారి సునంద, జిల్లా మార్కెటింగ్ అధికారి సబితా,సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన జనంసాక్షి కథనం




ప్రమోషన్ కోసం ఎన్నో చిత్ర విచిత్రాలు

- ప్రధానోపాధ్యాయుడు వెంకట్ రెడ్డిపై సస్పెన్షన్ వేటు..!
- సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీచేసిన ఆర్జెడి విజయలక్ష్మి..!

**షాద్‌నగర్, ఏప్రిల్ 19 (జనంసాక్షి) :** రంగారెడ్డి జిల్లా జిల్లేడు చౌదర్ గూడెం మండలం పెద్దఎల్కిచెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఎం.వెంకట్ రెడ్డి ప్రమోషన్ కోసం తన పుట్టిన తేదీని సర్వీస్ పుస్తకంలో మార్చుకొని ప్రమోషన్ కోసం ఫేక్ వికలాంగుడి సర్టిఫికెట్ సృష్టించిన వైనాన్ని జనంసాక్షి వరుస కథనాలు ప్రచురించడంతో విచారణ జరిపిన అధికారులు అతనిపై సస్పెన్షన్ వేటు వేశారు అతని సస్పెండ్ చేస్తున్నట్టు ఆర్జేడీ విజయలక్ష్మి ఉత్తర్వులు జారీ చేశారు సస్పెన్షన్ వేటు తర్వాత అతనిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించి ఉద్యోగ విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి అతడు తీసుకున్న వేతనాన్ని రికవరీ చేసేందుకు మరియు అతనిపై క్రిమినల్ చర్యలు తీసుకునేందుకు కూడా వెనకడమని అన్నారు.

## అవసరమైతే మరిన్ని కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

- ప్రతి గింజను కొంటాం
- మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 19 (జనంసాక్షి) :** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు తీసుకు వచ్చిన ప్రతి గింజను కొంటామని, ధాన్యం కొనుగోళ్ల విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బెజ్జంకి మండలం గుగ్గిల్ల, దాచారం, కల్లెపల్లి గ్రామాల్లో శనివారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు.

**సీఎంఆర్ చెక్కుల పంపిణీ..**

బెజ్జంకి మండల పరిషత్ కార్యాలయంలో మండలానికి చెందిన పలువురు లబ్ధిదారులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెక్కులు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కింద 13వ విడతలో మండలానికి చెందిన 18 మందికి 5 లక్షల 56 వేల రూపాయలు మంజూరు కాగా, వాటిని చెక్కుల రూపంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో మండల తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రవీణ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, బెజ్జంకి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, పార్టీ మండల అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, చెప్యాల శ్రీనివాస్ రెడ్డి, లింగాల శ్రీనివాస్, బైరి సంతోష్, బైరి రాజేందర్, గూడెల్లి శ్రీకాంత్, కుమార్, మధుసూదన్, సందీప్, పర్శ సంతోష్, పులి సంతోష్, రాజు, రావుల నర్సయ్య, ఐలేని శ్రీనివాస్ రెడ్డి, నర్సింగం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి పువ్వాడ జన్మదిన వేడుకలు



**ఖమ్మం, ఏప్రిల్ 19 (జనం సాక్షి) :** మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మమత ఆసుపత్రి నందు తన తండ్రి పువ్వాడ నాగేశ్వరరావు తో కలిసి కేక్ కట్ చేసారు. అనంతరం మమత నందు అజయ్ కుమార్ ఇంటివద్ద పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పలువురి శుభాకాంక్షలు అందుకున్నారు. జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయుటకు అన్ని నియోజకవర్గాల నుండి భారీగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తరలివచ్చారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు ఆధ్వర్యంలో గజమాలను క్రేన్ సహాయంతో వేసి ఘనంగా సత్కరించారు. యూత్ నాయకులు మాటేటి కిరణ్, మున్నా,చంటి, ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మాజీ ఎమ్మెల్యే మదనలాల్,డిసిసిబి మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, సీనియర్ నాయకులు ఎస్బిఐటి కళాశాల చైర్మన్ కృష్ణ, ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బుల్,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,మండల అధ్యక్షుడు వీరు నాయక్, మాజీ గ్రంధాలయ చైర్మన్ ఖమర్, సిడబ్ల్యుసి చైర్మన్ భారతి రాణి,జిల్లా మైనారిటీ అధ్యక్షుడు తాజుద్దీన్, జేఏసీ బిచ్చాల తిరుమలరావు,ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు చిన్ని కృష్ణారావు, కార్యదర్శి మెంతుల శ్రీశైలం, రైస్ మిలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మ రాజేశ్వరరావు, రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం సభ్యులు మల్లాది వాసుదేవరావు, సాంబశివరావు, రామారావు, టీఎన్జీవోస్ నాయకులు అఫ్జల్ హాసన్,మహిళా నాయకురాలు కొల్లు పద్మ,పల్లా రాజశేఖర్,షకీనా మరియు పలువురు ప్రముఖులు, నాయకులు,కార్యకర్తలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## థర్డ్ జెండర్‌గా హిజ్రాలకు ప్రత్యేక హక్కులు

- హిజ్రాల హక్కులపై అవగాహన కల్పించిన సీనియర్ సివిల్ జడ్జ్ కే.అనిత



**దేవరకొండ, ఏప్రిల్ 19 (జనం సాక్షి) :** సమాజంలో మూడో వర్గంగా పిలువబడుతున్న హిజ్రాలకు కూడా ట్రాన్స్ జెండర్ చట్టం-2019 ప్రకారం ప్రత్యేకమైన హక్కులు ఉన్నాయని దేవరకొండ మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జ్ కె అనిత అన్నారు. శనివారం కోర్టు ఆవరణలో హిజ్రాలకు వారి హక్కులపై అవగాహన కల్పించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం వీరిని ప్రభుత్వం గుర్తించిందని చెప్పారు. విద్య, వైద్య, ఉద్యోగ అవకాశాలు పొందేందుకు వీలు ఉందన్నారు. వీరిపట్ల వివక్షత చూపితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. నియోజకవర్గంలోని హిజ్రాలు స్థానిక కోర్టులో పాల్గొని వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి సీనియర్ సివిల్ జడ్జికి తెలిపారు. ఇట్టి న్యాయ సేవ సదస్సులో మున్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ పి రవీందర్, మరియు పోలీసు శాఖ హిజ్రాలను ఉద్దేశించి హిజ్రాల చట్టంపై పూర్తి విషయాలను తెలియపరిచారు. ఇట్టి న్యాయ సేవా సదస్సులో బార్ అధ్యక్షులు సన్నాయిల ఉమామహేశ్వర్, సీనియర్ న్యాయవాదులు గాజుల ఆంజనేయులు, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అజ్మీర్ రమేష్, న్యాయవాదులు శ్రీనివాస్ రెడ్డి. పుష్పలత, షౌకత్‌అలీ, రాములు, జగదీశ్వర్, అశోక్, శ్రీకాంత్,రవికుమార్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## సమాజ సేవలో పోలీస్ శాఖ వారు ముందుంటారు




**చందంపేట, ఏప్రిల్ 19 (జనం సాక్షి) :** చందంపేట మండలంలోని పోలేపల్లి గ్రామంలో నల్గొండ జిల్లా పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన లిఉచిత మెగా వైద్య శిబిరాన్నిలి నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్‌తో కలిసి ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..శాంతి భద్రతల పరిరక్షణతో పాటు సమాజ సేవలో పోలీసులు ముందుంటారని ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్యం రంగాలకు మొదటి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. మారుమూల గ్రామాల్లోని గిరిజనులు అనారోగ్యం, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నారని గుర్తించి పోలీసు శాఖ తరుపున వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గిరిజనులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని ముఖ్యంగా మహిళలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని తెలిపారు. అన్ని రకాల స్పెషలిస్టు వైద్యులతో వైద్య శిబిరాన్ని పోలీస్ శాఖ వారు నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రజల రక్షణకే పోలీసులు పని చేస్తున్నారని చెప్పారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా అందించే వైద్య సేవల పరిమితిని 5 లక్షల నుంచి 10 లక్షల రూపాయలకు ప్రభుత్వం పెంచి ఈ పథకం కింద అందించే చికిత్సల సంఖ్యను పెంచింది అని అన్నారు. త్వరలో దేవరకొండలో ఉన్న ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి 100పడకల నుంచి 200 పడకల ఆసుపత్రిగా మార్చబోతున్నాం అని అన్నారు. అనంతరం వైద్య శిబిరంలో వైద్యులు చేస్తున్న పరీక్షలను పరిశీలించారు. అనంతరం పోలీస్ శాఖ వారు ఎమ్మెల్యే గారిని మెమెంటో అందజేసి,శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు,మండల పార్టీ అధ్యక్షులు,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు,మాజీ ఎంపిటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భువనగిరి మదర్ డైరీలో అక్రమాలు

- రైతుల నుంచి సేకరించిన పాలను తీసి 50 నుండి100 లీటర్ల నీళ్లు కలిపి హయత్ నగర్ కు తరలింపు
- అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని హయత్ నగర్ మదర్ డైరీ చైర్మన్‌లకు వినతిపత్రం అందజేత



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 19 (జనం సాక్షి) :** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో కల్తీ పాల అక్రమానికి పాలుపడుతున్న భువనగిరి మదర్ డైరీ మేనేజర్ దశరథ, సూపర్వైజర్ మహేష్ ఆటో డ్రైవర్ రమేష్ లపై తగు చర్యలు తీసుకోవాలని వారి స్థానంలో వేరే వారిని నియమించాలని హయత్‌నగర్ మదర్ డైరీ ఛైర్మన్‌కు భువనగిరి మండలం, ముత్తిరెడ్డిగూడెం గంగసానిపల్లి గ్రామాల పాల రైతులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండల కేంద్రములోని మధర్ డైయిరీ మేనేజర్ దశరథ, సూపర్వైజర్ మహేష్ మరియు ఆటో డ్రైవర్ రమేష్ లు ముగ్గురు కుమ్మకై గ్రామాల నుండి వచ్చే పాలను సేకరించి అట్టి దానిలో ఉదయము, సాయంత్రం రెండు పూటల సేకరించిన పాలలో సుమారు 50 లీటర్ల నుండి 100 లీటర్ల వరకు పాలు తొలగించి దానికి బదులు నీళ్ళు కలిపి హయత్ నగర్ మధర్ డైయిరీ కి తరలి స్తున్నారని ఇందుకు సాక్షిగా వీడియోలు, పోటోలు మరియు డిస్పాసులు ఉన్నాయని వారు తెలిపారు. అక్రమానికి పాల్పడుచున్న మధర్ డైయిరీ మేనేజర్ దశరథ, సూపర్వైజర్ మహేష్, ఆటో డ్రైవర్ రమేష్ లపై చర్యలు తీసుకొవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులతో కలిసి కాంగ్రెస్ ఎస్సి సెల్ నాయకులు పులిగిల్ల బాలయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు పుట్ట శివకుమార్ యాదవ్ రైతులు పాల్గొన్నారు.

## అత్యాచార నిందితుల విచారణ

- రెండవ రోజు సీన్ రీకన్స్ట్రక్షన్ చేసిన డీఎస్పీ వెంకటేశ్వర్లు
- నిందితులు ఉపయోగించిన వాహనాలు సీజ్

**ఊర్కొండ, ఏప్రిల్ 19 (జనం సాక్షి) :** ఊర్కొండ మండల పరిధిలోని ఊర్కొండపేట గ్రామ శివారులో గత నెల 29న శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి దైవదర్శనానికి వచ్చిన ఓ వివాహిత మహిళపై సామూహిక అత్యాచారానికి పాల్పడిన విషయం తెలిసిందే. కోర్టు అనుమతితొ కస్టడీలోకి తీసుకున్న పోలీసులు ఈ యొక్క ఘటనకు సంబంధించి మహిళపై సామూహిక అత్యాచారం జరిగిన ప్రదేశాన్ని శుక్రవారం, శనివారం రోజు కల్వకుర్తి డీఎస్పీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో స్థానిక పంచాయతీ కార్యదర్శితో పాటు పంచుల సమక్షంలో అత్యాచారానికి పాల్పడ్డ ముగ్గురు నిందితులతో సీన్ రీకంస్ట్రక్షన్ చేశారు.అనంతరం డీఎస్పీ వెంకటేశ్వర్లు శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి ఆలయం పరిసర ప్రాంతం నుంచి అత్యాచారానికి పాల్పడ్డ నిందితులతో వారి ఇంటి వద్దకు వెళ్లి అత్యాచారం జరిగినప్పుడు వారు వినియోగించిన దుస్తులు వాహనములు పంచుల సమక్షంలో సీజ్ చేయడం జరిగిందని డిఎస్పీ వెంకటేశ్వర్లు తెలిపారు.

## అర్హులైన లబ్ధిదారులకు రుణసహాయం అందించాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట ప్రతినిధి, ఏప్రిల్ 19 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ తదితర యువకులకు ఉపాధి కల్పన నిమిత్తం ఈ పథకం ప్రవేశ పెట్టడం జరిగిందని, ప్రభుత్వ సూచించిన లక్ష్యాల ప్రకారం లబ్ధిదారులకు ఎలాంటి ఆటంకం, ఇబ్బందులు లేకుండా రుణ సదుపాయం కల్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లాలోని బ్యాంకర్స్,సంబంధిత అధికారులు, జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబుతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఈ పథకం ద్వారా జిల్లాలో 60502 దరఖాస్తు చేసుకున్నారని, దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులలో ఎంపిక చేసి అర్హులైన లబ్ధిదారులకు లక్ష్యాల ప్రకారం రుణాలు అందించాలని సూచించారు. దివ్యాంగులకు ఐదు శాతం అవకాశం కల్పించాలని, ప్రభుత్వం ఒక మంచి సదుద్దేశంతో యువత స్వయం ఆర్థిక అభివృద్ధి చెందడం కోసం ఈ పథకం ప్రవేశపెట్టిందని, వారికి కావాల్సిన సౌకర్యాలను అందించాలని తెలిపారు. రుణాలు అందించడంలో బ్యాంకర్లు లబ్ధిదారులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడి శ్రీనివాస్ నాయక్, డిఆర్డిఏ పిడి వివి అప్పారావు, డిటిడిఓ శంకర్, డిఎండబ్ల్యూఓ జగదీశ్వర్ రెడ్డి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ ఆర్.దినేష్ కుమార్, ఐఓబి బ్యాంకు మేనేజర్ వి.నాగబాబు, యాక్సిస్ బ్యాంక్ మేనేజర్ రవి , తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ ఎం.సురేష్ , కెనరా బ్యాంక్ మేనేజర్ ఎస్.కళ్యాణ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రాజేష్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర తిరుపతమ్మ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# భూభారతి చట్టంతో తీరనున్న రైతుల కష్టాలు

- నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి
- భూభారతి చట్ట రూపకల్పనకు తిరుమలగిరి సాగర్ మండలం కీలకం
- 23000 ఎకరాలలో సర్వే పూర్తి , లబ్ధిదారుల గుర్తింపు
- భూ భారతి చట్ట అవగాహన కార్యక్రమంలో మాట్లాడిన కలెక్టర్, ఎమ్మెల్యే జైవీర్

**తిరుమలగిరి (సాగర్), ఏప్రిల్ 19 (జనంసాక్షి) :** భూభారతి చట్టంతో ఏళ్ల తరబడి పెండింగ్లో ఉన్న భూ సమస్యలు తీరనున్నాయని, రైతులకు ఈ చట్టంతో మేలు జరుగుతుందని నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు .శనివారం మండల కేంద్రంలోని శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన భూభారతి చట్టం అవగాహన సదస్సు కార్యక్రమానికి ఆమె నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యుడు కుందూరు జైవీర్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు .అనంతరం వారు మాట్లాడుతూ ధరణితో ఇబ్బందులు ఎదుర్కొన్న రైతులు , భూభారతి చట్టంతో వారి సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. భూభారతి చట్టం రూపకల్పనకు తిరుమలగిరి సాగర్ మండలం కీలకమని రెవిన్యూలో ఉన్న భూ సమస్యలన్నీ తిరుమలగిరి సాగర్ మండలంలో ఉన్నాయని ,దీని కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని తయారు చేసేందుకు ,ముందుగా తిరుమల సాగర్ మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంచుకొని ఇక్కడ ఉన్న భూ సమస్యలను పరిష్కరించేందుకు 75 మంది రెవిన్యూ సిబ్బందితో దాదాపు పది నెలలు మండలంలోని 14 రెవెన్యూ గ్రామాలలో భూములను సర్వే చేసి సేద్యం చేసుకుంటున్న రైతులను గుర్తించి, ఇటీవల మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ ఎమ్మెల్యే కుందూరు జేవిరెడ్డిలు అసైన్మెంట్ కమిటీ సమావేశం ఏర్పాటు చేసి నాలుగు వేల ఎకరాలలో సుమారు 5000 మంది రైతులకు పట్టాలిచ్చేందుకు ఆమోదం తెలిపిందన్నారు. మండలంలో మొత్తం 23 వేల ఎకరాలకు సర్వే నిర్వహించామన్నారు. ఇందులో 5 వేల ఎకరాలు ఆర్ఒయఫ్ ఆర్ భూములు, ఈపీ ల్యాండ్స్ 2 వేల ఎకరాలు, 2 వేల ఎకరాలు డి ఫారం భూములు ఉన్నాయని అన్నారు. అన్ని రకాల సమస్యలు త్వరలో పరిష్కారం అవుతాయని రైతులు ఆందోళన చెందవద్దని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా భూభారతి చట్టం అమలయ్యేందుకు తిరుమలగిరి మండలం కీలకం కావడం ,ఇక్కడ ఎదురైన సమస్యలను పరిష్కరించి చట్టం రూపొందించారన్నారు. రైతులెవరు ఆందోళన చెందనవసరం లేదని, వారి సమస్యలు భూభారతి చట్టంతో పరిష్కారం అవుతాయని, వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ, యం యల్ సి శంకర్ నాయక్ , మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి , తహసిల్దార్ అనిల్ కుమార్, ఎంపీడీవో మల్లీశ్వర్, మండల వ్యవసాయ అధికారి హర్షిత ,మండల విద్యాధికారి శ్రీనివాస్ , హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్, డిప్యూటీ తాసిల్దార్ నాగమణి, ఆర్ఐ లక్ష్మీకాంత్ రైతులు ,నాయకులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# పట్టణాల్లో ఖర్చు తడిసి మోపెడు

## • అత్యధికంగా వీటికే..



**జనంసాక్షి:** నెలవారీ సంపాదనను నిత్యావసర ఖర్చులు, విలాసాలు, ఆన్‌లైన్ షాపింగ్.. వంటి వాటికి వెచ్చిస్తుంటారు. అయితే గ్రామీణ వినియోగదారుల ఖర్చులు పట్టణ వినియోగదారులతో పోలిస్తే కాస్త భిన్నంగా ఉండవచ్చు. ఎందుకంటే అక్కడి సామాజిక, ఆర్థిక పరిస్థితులు వేరుగా ఉంటాయి. కానీ పట్టణాల్లో వినియోగదారుల ఖర్చులు ఇంచుమించు ఒకేలా ఉంటాయి. ఆర్థిక స్తోమత మెరుగ్గా ఉన్న కొందరు మరింత లగ్జరీ వస్తువులు, హోటళ్లు, రెస్టారెంట్లకు ఖర్చు చేస్తారు. సాధారణంగా పట్టణ వినియోగదారులు ఎలాంటి వాటికి అధికంగా ఖర్చు చేస్తున్నారో నిపుణులు విశ్లేషిస్తున్నారు. నెలవారీ బడ్జెట్‌లో గణనీయమైన భాగం అంటే సుమారు 20-30% ఆహార పదార్థాలకు కేటాయిస్తున్నారు. బియ్యం, గోధుమలు, పప్పుధాన్యాలు, కూరగాయలు, పాల ఉత్పత్తులు వంటి నిత్యావసరాలు ఇందులో ఉన్నాయి. బ్రాండెడ్, ప్యాకేజ్డ్ ఆహారాలు, తినడానికి సిద్ధంగా ఉన్న భోజనం, ప్రాసెస్ చేసిన స్నాక్స్‌కు కూడా ప్రాధాన్యత పెరుగుతోంది.అద్దె లేదా ఇంటి కోసం ఈఎంఐలకు అధికంగా చెల్లింపులు చేస్తున్నారు. గృహ ఖర్చులు బడ్జెట్‌లో 25-35% వరకు ఉంటున్నాయి. సొంతంగా ఇళ్లు ఉన్న పట్టణ వినియోగదారులు తరచుగా తమ ఇంటి సౌకర్యానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. రిన్యువేషన్, అలంకరణలు, స్మార్ట్ హోమ్ గాడ్జెట్ల కోసం వెచ్చిస్తున్నారు. గత దశాబ్ద కాలంలో హెల్త్ కేర్, ఎడ్యుకేషన్ వంటి సేవలపై ఖర్చు గణనీయంగా పెరిగింది. ఈ విభాగాల్లో వరుసగా 8.2 శాతం, 7.5 శాతం వృద్ధిరేటు నమోదైంది. దాంతో వీటికి చేసే ఖర్చు భారీ మొత్తంలో ఉంటుంది. ఆరోగ్య బీమా తీసుకోని వారి పరిస్థితులు దారుణంగా ఉంటున్నట్లు నిపుణులు చెబుతున్నారు. కాబట్టి ప్రతిఒక్కరు తమ కనీస బాధ్యతగా తప్పకుండా ఆరోగ్యబీ మా తీసుకోవాలని సూచిస్తున్నారు. విద్యార్థుల ఫీజుల విషయంలో ప్రభుత్వాలు స్పందించి విచ్చలవిడిగా యాజమాన్యాలు వాటిని పెంచకుండా కట్టడి చేయాలని కోరుతున్నారు.ప్రజా రవాణా, వ్యక్తిగత వాహనాలు, ఇంధనం, నిర్వహణ.. వంటి ఖర్చులు బడ్జెట్లో 10-15% ఉంటున్నాయి. ఇది వినియోగదారుల వ్యయ సరళితోపాటు ఆటోమొబైల్ పరిశ్రమ వృద్ధిని సూచిస్తుంది. చాలా మంది రవాణా కోసం కార్లు, ద్విచక్ర వాహనాలను ఎంచుకుంటున్నారు. సినిమాలు, కచే రీలు, థీమ్ పార్కు లు, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు వం టి ఎంటర్‌టైన్‌మెంట్ విభాగాల్లో ఖర్చు చేస్తున్నారు. ఇది సాధారణంగా బడ్జెట్లో 5-10% వాటాను కలిగి ఉంటుంది. కొవిడ్ సమయంలో ఆన్‌లైన్ గేమింగ్‌ల కోసం పట్టణ వినియోగదారులు అధికంగా ఖర్చు చేశారని కొన్ని సర్వేలు చెబుతున్నాయి.పొదుపు విషయంలో చాలా మందికి సాధారణంగా ఖర్చు తర్వాత మిగిలింది జాగ్రత్తగా పొదుపు చేద్దామనే ఆలోచన ఉంటుంది. కానీ ముందు పొదుపు తర్వాతే ఖర్చు అనే ధోరణి అలవరుచుకుంటే తప్పకుండా దీర్ఘకాలంలో మంచి రాబడిని సొంతం చేసుకోవచ్చు. కాబట్టి ఖర్చులు ఎలాగో ఉంటాయి. తర్కంతో ఆలోచించి తక్కువ ఖర్చు చేస్తూ పొదుపునకు పెద్దపీట వేయాలని నిపుణులు సూచిస్తున్నారు.


**ఆదాయం చారెడు.. ఖర్చు బారెడు!**

భారతదేశంలోని పట్టణ వినియోగదారుల ఆదాయాలకు, వారి ఖర్చులకు పొంతన లేకుండా ఉంది. ఖర్చులకు అనుగుణంగా తమ ఆదాయం పెరగ?కుండా స్తబ్దుగా ఉండటంపై ఆందోళన చెందుతున్నారని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సర్వేలో వెల్లడైంది.అందులోని వివరాల ప్రకారం 55% పట్టణ నివాసితులు మునుపటి సంవత్సరంతో పోలిస్తే తమ ఆదాయంలో ఎటువంటి మార్పు లేదని తెలిపారు. ఇది దాదాపు 11 సంవత్సరాల్లో అత్యధిక వాటాను సూచిస్తుంది. రిటైల్ ద్రవ్యోల్బణం తగ్గినప్పటికీ 80% మంది పట్టణ వినియోగదారులు నిత్యావసర వస్తువులపై చేస్తున్న ఖర్చు అధికంగా ఉందని పేర్కొన్నారు.ఈ పరిస్థితి పట్టణ కుటుంబాలకు ఆదాయం-ఖర్చు మధ్య సమతుల్యతను హైలైట్ చేస్తుంది. ఆదాయం స్తబ్దుగా ఉండి ఖర్చులు పెరుగుతుండడంతో క్రమంగా అప్పుల్లో కురుకుపోతున్నారు. ద్రవ్యోల్బణ రేట్లు తగ్గినప్పటికీ నిత్యావసర ఖర్చులు నిరంతరం పెరుగుతుండడం గమనార్హం. దాంతో చాలా మంది వినియోగదారులు తమ ఆర్థిక బడ్జెట్‌ను పునఃసమీక్షించుకోవలసి వస్తుంది. ఇది ప్రజల విచక్షణ వ్యయాన్ని(డిసిక్రీషనరీ స్పెండింగ్) తగ్గిస్తుంది. భవిష్యత్తు అవసరాలకు పెద్దగా పొదుపు చేయలేని పరిస్థితి నెలకొంటుంది.ఈ ధోరణికి అనేక అంశాలు దోహదం చేస్తున్నాయి. ఆర్థిక అనిశ్చితి, ఉద్యోగ మార్కెట్లలో హెచ్చుతగ్గులు, రంగాలవారీగా నెలకొన్న మందగమనాలు చాలా మంది వ్యక్తుల ఆదాయ వృద్ధిని దెబ్బతీస్తున్నాయి. తరచుగా పెరుగుతున్న జీవన వ్యయానికి అనుగుణంగా వేతన ఉద్యోగులకు, సాలరీ ఇంక్రిమెంట్లు లేకపోవడం ప్రధాన సమస్యగా ఉంటుంది. ఫ్రీలాన్సర్లు, చిన్న వ్యాపార యజమానులు సైతం స్థిరమైన ఆదాయ మార్గాలను నిర్వహించడంలో సవాళ్లను ఎదుర్కొంటున్నారు. ఈ ఆర్థిక ఒత్తిడి కేవలం వ్యక్తిగతంగా కొన్ని ఇళ్లకు మాత్రమే పరిమితం కాదు. డిస్పోజబుల్ ఆదాయం(నెలవారీ ఖర్చుల అనంతరం మిగులు డబ్బు) తగ్గడంతో పట్టణ వినియోగదారులు నిత్యావసర వస్తువులు, ఇతర సేవలపై ఖర్చును నియంత్రించే అవకాశం ఉంది. ఇది రిటైల్, ఎంటర్‌టైన్‌మెంట్, టూరిజం.. వంటి రంగాలను ప్రభావితం చేస్తుంది. అంతేకాక, వినియోగదారుల్లో ఖర్చుకు సంబంధించిన అప్రమత్తత వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ కుంటుపడుతుంది. ఈ ఆందోళనలను పరిష్కరించడానికి విధానకర్తలు ప్రధానంగా పట్టణ, గ్రామీణ వినియోగదారులకు మద్దతుగా నిలిచేందుకు వారితో కలిసి పనిచేయాలి. ఉపాధి అవకాశాలను పెంచడం, నైపుణ్యాభివృద్ధిని ప్రోత్సహించడం, కుటుంబాలపై ఆర్థిక భారాన్ని తగ్గించే చర్యలను ప్రవేశపెట్టడం వంటి వ్యూహాత్మక చర్యల్లో కొత్త విధానాలు రూపొందించి పక్కాగా అమలు చేయాలి. ఇవి వినియోగదారుల్లో ఆత్మవిశ్వాసాన్ని పునరుద్ధరించడానికి, అవసరమైన ఆర్థిక ఉపశమనానికి సహాయపడతాయి.

## భవిష్యత్తులో సివిలియన్ హెలికాప్టర్లకు గిరాకీ

**జనంసాక్షి:** భారత్‌లో వచ్చే ఐదేళ్లలో సివిలియన్ హెలికాప్టర్ల సంఖ్య రెట్టింపు అవుతుందని ఎయిర్‌బస్ హెలికాప్టర్స్ అంచనా వేసింది. మెడికల్ ఎమర్జెన్సీలు, డిజాస్టర్ రిలీఫ్, లా ఎన్‌ఫోర్స్‌మెంట్, టూరిజం రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతుండడం ఇందుకు కారణమని తెలిపింది. ఇది కీలకమైన సేవల కోసం హెలికాప్టర్లపై ఆధారపడటాన్ని సూచిస్తుంది. దేశంలో ప్రస్తుతం 250 సివిల్ హెలికాప్టర్లున్నాయి. ఇది ప్రపంచ సివిలియన్ ఫ్లీట్‌లో సుమారు ఒకశాతంగా ఉంది. ఈ వాటా ప్రస్తుతానికి స్వల్పంగానే ఉన్నప్పటికీ దేశంలోని వైవిధ్యమైన భౌగోళిక పరిస్థితుల కారణంగా ఎయిర్‌బస్ హెలికాప్టర్లకు అపారమైన మార్కెట్ ఉంటుందని అంచనా వేస్తుంది. కొండ రాష్ట్రాలు, మారుమూల ప్రాంతాలు, ప్రకృతి వైపరీత్యాలకు గురయ్యే ప్రాంతాల్లో హెలికాప్టర్ కార్యకలాపాలు అధికంగా ఉండే అవకాశం ఉంది.భారత ప్రభుత్వం కూడా ఈ సర్వీసులను ప్రోత్సహించేందుకు అనేక కార్యక్రమాలను ప్రారంభించింది. ప్రాంతీయ హెలికాప్టర్ సేవలతో సహా సరసమైన విమాన కనెక్టివిటీని అందించేందుకు ఉడాన్ పథకాన్ని తీసుకొచ్చింది. ప్రాజెక్టు సంజీవని ద్వారా మారుమూల ప్రాంతాల్లో వేగవంతమైన వైద్య సహాయం అందించేందుకు చర్యలు చేపడుతుంది. కొన్ని ప్రాంతాల్లో ప్రత్యేకంగా హెలిపోర్టులను ఏర్పాటు చేసేందుకు మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తున్నారు.

## విపణి




## హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ లాభం.. రూ.17,616 కోట్లు..

ముంబయి: ప్రైవేటు రంగానికి చెందిన బ్యాంకింగ్ దిగ్గజం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. జనవరి - మార్చి త్రైమాసికంలో స్టాండలోన్ పద్ధతిలో బ్యాంక్ రూ.17,616 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.16,512 కోట్లతో పోలిస్తే ఈ మొత్తం 6.6 శాతం మేర పెరిగింది. సమీక్షా త్రైమాసికంలో బ్యాంక్ మొత్తం ఆదాయం సైతం అంతకుముందు ఏడాది నమోదైన రూ.89,639 కోట్లతో పోలిస్తే రూ.89,488 కోట్లకు పెరిగినట్లు తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. ఈ మూడు నెలల్లో వడ్డీ రూపంలో రూ.77,460 కోట్లు ఆర్జించినట్లు బ్యాంక్ తెలిపింది. అంతకుముందు సంవత్సరం ఇదే త్రైమాసికంలో వడ్డీ ఆదాయం రూ.71,473 కోట్లుగా ఉంది.2024-25 పూర్తి ఆర్థిక సంవత్సరానికి గాను ఒక్కో ఈక్విటీ షేరుకు రూ.22 చొప్పున డివిడెండ్ చెల్లించేందుకు బ్యాంక్ నిర్ణయించింది.సమీక్ష త్రైమాసికంలో స్థూల నిరర్థక ఆస్తులు 1.24 శాతం నుంచి 1.33 శాతానికి పెరిగినట్లు బ్యాంక్ తెలిపింది. నికర నిరర్థక ఆస్తులు 0.33 శాతం నుంచి 0.43 శాతానికి పెరిగినట్లు బ్యాంక్ తెలిపింది.ఏకీకకృత ప్రాతిపదికన బ్యాంక్ నికర లాభంలో 6.8 శాతం వృద్ధితో రూ.18,835 కోట్లు నమోదు కాగా.. అంతకుముందు ఏడాది రూ.17,622 కోట్లుగా ఉంది.

# రాగి.. భవిష్యత్ బంగారమే..

**రానున్న రోజుల్లో ఎలక్ట్రిక్ వాహనాలు, పునరుత్పాదక శక్తి మౌలిక సదుపాయాలు, ఏఐ, రక్షణ పరికరాలలో కాపర్‌కు భారీగా పెరగనున్న డిమాండ్**



**జనంసాక్షి:** బంగారం ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. రోజుకో కొత్త ధరకు చేరుతూ సామాన్యులకు అందనంత దూరంగా జరిగిపోతోంది పసిడి. ఇన్వెస్టర్లు సైతం స్వర్ణంపై సంపూర్ణ విశ్వాసం పెట్టలేకపోతున్నారు. ఈ నేపథ్యంలో 'భవిష్యత్ బంగారం'గా మరో లోహం ఆశలు పూయిస్తోంది. అదే 'రాగి' ఎందుకు.. ఏమిటి అన్నది ఈ కథనంలో తెలుసుకుందాం.. మల్టీ నేషనల్ మైనింగ్ సంస్థ వేదాంతా గ్రూప్ చైర్మన్ అనిల్ అగర్వాల్ కాపర్‌ను 'తదుపరి బంగారం'గా అభివర్ణించారు. ఇది క్లీన్ ఎనర్జీ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన రంగాలలో ఎక్కువగా ప్రాముఖ్యతను పొందుతోందని పేర్కొన్నారు. ఎలక్ట్రిక్ వాహనాలు, పునరుత్పాదక శక్తి మౌలిక సదుపాయాలు, ఏఐ, రక్షణ పరికరాలలో కాపర్‌కు పెరుగుతున్న డిమాండ్‌ను ఆయన ప్రస్తావించారు. కెనడాలోని బారిక్ గోల్డ్ సంస్థ తన పేరులో గోల్డ్ పదాన్ని తొలగించి కేవలం 'బారిక్'గా మార్చడం గ్లోబల్ స్థాయిలో కాపర్ గనులపై దృష్టి మారే సంకేతంగా ఆయన పేర్కొన్నారు. భారతదేశం ఈ ధోరణిలో పెద్ద అవకాశాలను కలిగి ఉందని అగర్వాల్ అభిప్రాయపడ్డారు. వర్ధమాన పారిశ్రామికవేత్తలు, యువ పెట్టుబడిదారులు ఆశాజనకమైన, భవిష్యత్తు ఉన్న లోహాలపై దృష్టి సారించి ఈ అవకాశాన్ని స్వాధీనం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కాపర్, ఇతర ముఖ్యమైన ఖనిజాలను ప్రోత్సహించేందుకు జాతీయ మిషన్‌ను ప్రారంభించాలని కూడా ఆయన సూచించారు. ప్రపంచ వ్యాప్తంగా కాపర్ గనుల ను పునరుద్ధరించడం ఆ లోహానికి పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చేందుకు ముఖ్యమైందని ఆయన పేర్కొన్నారు బంగారం ధరలు పెరిగిపోయి పెట్టుబడులకు ఆస్కారం తగ్గిపోతున్న క్రమంలో అగర్వాల్ భవిష్యత్‌లో కాపర్‌ను పెట్టుబడి ఎంపికగా గుర్తించారు. ఇది ఆర్థిక వృద్ధికి, ఆరోగ్యకరమైన పరిశ్రమలకు మద్దతు ఇస్తుందని అన్నారు.

# మళ్లీ ఒక్కటవుతోన్న పాత బంధాలు!

**రెండు దశాబ్దాల తర్వాత కలిసేందుకు సిద్ధమవుతున్న ఉద్ధవ్ ఠాక్రే,రాజ్ ఠాక్రే**



ఎన్నో ఏళ్లుగా 'రాజకీయ కత్తులు' దూసుకుంటూనే ఉన్నారు.. ఎత్తులకు పై ఎత్తులు వేసుకుంటూనే ఉన్నారు. వీరి వైరం సుమారు రెండు దశాబ్దాల నాటిది.ఒకప్పుడు కలుసున్న బంధం.. చాలా ఏళ్ల పాటు దూరంగానే ఉంటూ వచ్చింది. అది రాజకీయ వైరం కావడంతో ప్రజల్నే నమ్ముకుని పోరాటం సాగించారు. వారిలో ఒకరు ఉద్ధవ్ ఠాక్రే అయితే.. ఇంకొకరు రాజ్ ఠాక్రే.వరుసకు సోదర బంధం వారిది. కానీ శివసేన వ్యవస్థాపకుడు బాలాసాహెబ్ ఠాక్రే జీవించి ఉన్న కాలంలోనే రాజ్ ఠాక్రే బయటకు వచ్చేశారు. శివసేనలో విభేదాల కారణంగా రాజ్ ఠాక్రే అక్కడ ఇమడలేక బయటకు వచ్చేశారు. ఎమ్మెన్నెస్ అంటూ పార్టీ స్థాపించి తన ఉనికిని మహారాష్ట్రలో చాటుకునే యత్నం చేశారు. కానీ ఆయన ఆశించిన ఫలితాలు ఏమీ చూడలేకపోయారు. చివరకు ఉద్ధవ్ ఠాక్రేతో కలిసేందుకు సిద్ధమయ్యారు రాజ్ ఠాక్రే.ప్రస్తుతం మహారాష్ట్రలో సైతం హిందీ భాషా యుద్ధం నడుస్తోంది. తమకు థర్డ్ లాంగ్వేజ్ గా హిందీని తప్పనిసరి చేయాలని కేంద్రం చూస్తోంది. కేంద్ర ప్రభుత్వపు త్రి భాషా విధానంలో భాగంగా హిందీ థర్డ్ లాంగ్వేజ్ అంశాన్ని పలు రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయి. అయితే మహారాష్ట్రలో బీజేపీ ప్రభుత్వమే కాబట్టి ఇక్కడ పెద్దగా అభ్యంతరాలు ఉండకపోవచ్చు. కానీ ఉద్ధవ్ ఠాక్రే శివసేన (యూబీటీ)తో పాటు రాజ్ ఠాక్రే నేతృత్వంలోని ఎమ్మెన్నెస్ కూడా దీన్ని వ్యతిరేకిస్తోంది. అందుకే తాము ఒక్కటిగా పోరాడాలని నిర్ణయించుకున్నట్లు రాజ్ ఠాక్రే తెలిపారు.ఫిల్మ్ మేకర్ మహేష్ మంజ్రేకర్ నిర్వహించిన పాడ్ కాస్ట్ లో మహారాష్ట్ర నవనిర్మాణ్ సేన అధినేత రాజ్ ఠాక్రే మాట్లాడుతూ.. తమ మధ్య ఉన్న విభేదాల్ని పక్కన పెట్టి రాష్ట్రం కోసం ఒక్కటవ్వాలని ఉందని పేర్కొన్నారు. శివసేనతో కలిసి పోరాటం చేయటానికి నిశ్చయించుకున్నానని, అది కూడా వారికి ఇష్టమైతేనే అంటూ రాజ్ ఠాక్రే పేర్కొన్నారు. ఇక్కడ మరాఠీల కమ్యూనిటీని రక్షించడంతో పాటు మరాఠీ భాషను కాపాడుకోవడం ముఖ్యమన్నారాయన. తనతో రాజ్ ఠాక్రే కలుస్తానంటే ఏమీ ఇబ్బంది లేదన్నారు. తమ మధ్య భేదాభిప్రాయల కారణంగా ఎవరికి వారు అన్నట్లు ఉంటున్నామని, రాజ్ వస్తానంటే తనకు అభ్యంతరం ఏమీ లేదన్నారు. కాకపోతే మరాఠీ కమ్యూనిటీని వ్యతిరేకించే శక్తులను వెంటబెట్టుకు రావద్దని తన కండిషన్ అంటూ ఉద్ధవ్ పేర్కొన్నారు. 'మన శత్రువర్గాన్ని ఇంటికి ఆహ్వానించి.. వారికి భోజన తాంబూలం ఇచ్చే సాంప?ద్రాయాన్ని రాజ్ ఠాక్రే వదిలేతేనే తనతో కలవచ్చన్నారు. ఇక్కడ ఇద్దరికీ రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని ఉద్ధవ్ ఠాక్రే వ్యాఖ్యానించారు. 2024 లోక్ సభ ఎన్నికల సమయంలో ఎమ్మెన్నెస్.. ఎన్డీఏకు దగ్గరై వారికి మద్దతిచ్చింది. ఇప్పుడు ఎన్డీఏ ప్రభుత్వ వైఖరిపై అసహనంతో ఉన్న రాజ్ ఠాక్రే.. శివసేన(యూబీటీ) తో కలవడానికి సిద్ధం కావడం మహారాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తిని రేపుతోంది.దాదాపు 19 ఏళ్ల కిందట బాలాసాహెబ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన నుంచి బయటకువచ్చిన రాజ్ ఠాక్రే 2006 మార్చి తొమ్మిదో తేదీన ఎమ్మెన్నెస్ పార్టీని స్థాపించారు. ఆ తరువాత 2009లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మొదటిసారి తమ పార్టీ తరఫున అభ్యర్థులను బరిలోకి దింపారు. వీరిలో ఏకంగా 13 మంది ఎమ్మెల్యేలను గెలిపించుకుని ప్రశంసలు అందుకున్నారు.ఆ సమయంలో ఎమ్మెన్నెస్‌కు 5.71 శాతం ఓట్లు పోలయ్యాయి. కానీ తరచూ పరాయిప్రాంతం వారిని ముఖ్యంగా ఉత్తరభారతీయులను లక్ష్యంగా చేసుకుని పదేపదే విమర్శించడంతో పార్టీ ప్రాబల్యం క్రమేపీ తగ్గుతూ వచ్చింది.2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్కరంటే ఒక్కరే గెలవగా మొత్తంమీద 3.15 శాతం ఓట్లు పోలయ్యాయి. ఆ తరువాత 2019లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఇదే పరిస్థితి పునరావృతమైంది. కేవలం 2.25 శాతం ఓట్లు పోలైనప్పటికీ కల్యాణ్ నియోజక వర్గం నుంచి రాజు పాటిల్ ఒక్కరే గెలిచారు. అక్కడ నుంచి ఎమ్మెన్నెస్ గ్రాఫ్ క్రమేపీ తగ్గుతూ వచ్చింది. ప్రస్తుతం తన పార్టీ ఉనికే ప్రమాదంలో పడిన సమయంలో ఎమ్మెన్నెస్ చీఫ్ రాజ్ ఠాక్రే.. ఉద్ధవ్ ను కలవడానికి సిద్ధమైనట్లు పలువురు విశ్లేషిస్తున్నారు.

## జాతీయం అంతర్జాతీయం


## దూసుకొచ్చిన తూటా.. ప్రాణాలు విడిచిన యువతి

**కెనడాలో అనూహ్యరీతిలో భారతీయ విద్యారి మృతి**



కెనడాలో ఓ భారతీయ విద్యార్థిని అనూహ్య రీతిలో ప్రాణాలు కోల్పోయింది. బస్సు కోసం ఎదురు చూస్తున్న టైంలో ఎక్కడి నుంచో ఆమెపైకి ఓ తూటా దూసుకొచ్చి ఛాతిలో దిగింది. ఈ ఘటనలో ఆమె అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. ఈ ఘటనపై విచారం వ్యక్తం చేసిన భారతీయ కాన్సులేట్ జనరల్.. ఎక్స్ ద్వారా వివరాలు తెలియజేసింది. హామిల్టన్‌లోని మోహాక్ కాలేజీలో చదువుతున్న హర్‌సిమ్రత్ రంధవా(21).. బుధవారం సాయంత్రం 7.30గం. ప్రాంతంలో బస్టాప్‌లో వేచి ఉంది. ఆ సమయంలో అక్కడికి కాస్త దూరంలో రెండు కార్లు ఆగి ఉన్నాయి. ఉన్నట్లుండి వాటిల్లో ఉన్న వ్యక్తులు తుపాకులతో పరస్పరం కాల్పులు జరిపారు. ఈ క్రమంలో ఓ తుటా హర్‌సి ్రమత్ రంధవా శరీరంలోకి దూసుకెళ్లింది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు రంగంలోకి దిగారు. హుటాహుటిన ఆమెను ఆస్పత్రికి తరలిం చారు. అయితే.. ఛాతీలో బుల్లెట్ దిగడంతో ఆమెకు తీవ్ర రక్తస్రావం జరిగిం దని, ఆస్పత్రికి తరలించేలోపే ఆమె కన్నుమూసిందని వైద్యులు వెల్లడించారు. కాల్పుల సమయంలో పక్కనే ఉన్న ఓ ఇంట్లోకి బుల్లెట్లు దూసుకెళ్లాయని, అయితే అదృష్టవశాత్తూ ఎవరికీ ఏం జరగలేదని హామిల్టన్ పోలీసులు వెల్లడించారు.

# ఆ 110 మంది ఫలితాలను ఎందుకు నిలిపివేశారు?



జేఈఈ మెయిన్ 2025 ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) శుక్రవారం అర్ధరాత్రి విడుదల చేసింది. 2.50 లక్షల మంది అడ్వాన్స్‌డ్ పరీక్షకు అర్హత సాధించినట్టు వెల్లడించింది.24 మంది 100 పర్సంటైల్ సాధించినట్టు తెలిపింది. అయితే 110 మంది ఫలితాలను ప్రకటించకుండా ఎన్టీఏ నిలిపివేసింది. పరీక్షల్లో అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలతో వీరి ఫలితాలను ప్రకటించలేదని ఎన్టీఏ అధికారిక ప్రకటనలో తెలిపింది. ఫోర్జరీ పత్రాలు ఉపయోగించడం పాటు రకరకాలుగా మోసాలకు పాల్పడినట్టు ఆరోపించింది. వ్యక్తిగత వివరాల్లో వ్యత్యాసం కారణంగా మరో 23 మంది ఫలితాలను కూడా ప్రకటించలేదు. ఫొటోలు, బయోమెట్రిక్ డేటాలో తేడాల కారణంగా ఈ 23 మంది రిజల్ట్ విడుదల కాలేదు. వీరు గెజిటెడ్ అధికారి సంతకంతో కూడిన ఐడెంటిటీ ప్రూఫ్ సమర్పించాలని ఎన్టీఏ సూచించింది. వీటిని పరిశీలించిన ఫలితాలు వెల్లడిస్తామని తెలిపింది. తాము ఎటువంటి తప్పుచేయలేదని అభ్యర్థులు నిరూపించుకోవాల్సి ఉంటుందని పేర్కొంది. జేఈఈ మెయిన్ పరీక్షలు దేశవ్యాప్తంగా రెండు సెషన్లలో జనవరి-ఏప్రిల్‌లో జరిగాయి. సెషన్ 1 పరీక్ష సమయంలో 39 మంది అభ్యర్థులు అక్రమాలకు పాల్పడినట్టు ఎన్టీఏ గుర్తించింది. సెషన్ 2లో ఇదే రకమైన ఆరోపణలతో 110 మందిని గుర్తించడంతో మొత్తం 149 మందిని అనుమానిత జాబితాలో చేర్చింది. వీరిలో 133 మంది ఫలితాలు విడుదల చేయకుండా ఎన్టీఏ నిలిపివేసింది. తాము నిబంధలను ఉల్లంఘించలేదని నిరూపించుకున్న తర్వాతే వీరి పరీక్షా ఫలితాలను వెల్లడిస్తామని ఎన్టీఏ స్పష్టం చేసింది. నిష్పాక్షికత, పారదర్శకత విషయంలో ఎటువంటి రాజీ ఉండదని కుండబద్దలు కొట్టింది.

**సరైన పత్రాలతో తమను సంప్రదించండి**

ఫలితాలు విడుదలకాని అభ్యర్థులు సరైన పత్రాలతో తమను సంప్రదించాలని ఎన్టీఏ సూచించింది. కరెక్ట్ ఐడెంటిటీ ప్రూఫ్, బయోమెట్రిక్ వెరిఫికేషన్, ఎథికల్ కండక్ట్ కలిగివుంచాలని వెల్లడించింది. పరీక్షల్లో అర్హత సాధించడానికి అనైతిక మార్గాలు అనుసరించకుండా అడ్డుకునేందుకు విద్యార్థులు, తల్లిదండ్రులు తమకు సహకరించాలని కోరింది.

**అక్రమాల నివారణకు చర్యలు**

దేశంలో అత్యంత పోటీ ఉండే జేఈఈ పరీక్షల నిర్వహణకు ఎన్టీఏ పకడ్బందీ చర్యలు చేపడుతోంది. పలు రకాలుగా భద్రత ఏర్పాటు చేస్తోంది. బయోమెట్రిక్ వెరిఫికేషన్, ఏఐ- ఆధారిత వీడియో ఎనలిటిక్స్, పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలతో నిఘా పెడుతోంది. పరీక్షల్లో డిజిటిల్ అక్రమాలను నిరోధించేందుకు ఎగ్జామ్స్ సెంటర్ల వద్ద 5జీ జామర్లను అమరుస్తోంది. అంతేకాదు కొత్తగా అందుబాటులోకి వచ్చిన పరీక్షా కేంద్రాల్లో థర్డ్ పార్టీ ఏజెన్సీలతో ముందుగానే తనిఖీలు నిర్వహించింది. పరీక్షల్లో అక్రమాలను అరికట్టేందుకు 1100 మందికి పైగా పరీక్షా నిర్వాహకులు, భాగస్వాములకు ముందుగానే ట్రైనింగ్ ఇచ్చింది. ఢిల్లీలోని సెంట్రల్ కంట్రోల్ రూం నుంచి ఎప్పటికప్పుడు పరీక్షా కేంద్రాల్లోని కదలికలను గమనిస్తూ అలర్ట్ చేసింది.

# ఇక ములాఖత్‌లో ఏకాంతంగా..

**• ఇక ఇటలీ జైళ్లలో శుక్రవారం నుంచి శృంగార గదులు**

**• ఆదేశ సుప్రీం తీర్పు నేపథ్యంలో అధికారుల ఏర్పాట్లు**

"ఖైదీలతో జైళ్లన్నీ కిక్కిరిసిపోతున్నాయి. వాళ్ల మానసిక ఆరోగ్యం ఏమాత్రం బాగుండడం లేదు. కుటుంబాలతో వాళ్ల బంధాలు బలంగా ఉండాల్సిన అవసరం ఉంది.అందుకే భాగస్వాములతో శారీరకంగా కలిసేందుకు అనుమతి ఇవ్వండి. పైగా అది వాళ్లకు ఉన్న హక్కు కూడా" అంటూ ఇటలీ సుప్రీం కోర్టు తాజాగా ఇచ్చి తీర్పు ఇది. ఈ తీర్పునకు అనుగుణంగానే.. ఇటలీ జైళ్లలో శుక్రవారం నుంచి శృంగార గదులు అందుబాటులోకి వచ్చాయి. ఉంబ్రియా రీజియన్‌లోని జైలులో ఓ ఖైదీని తన భార్యతో కలిసేందుకు అధికారులు అనుమతించారు. ఇందుకోసం అక్కడే లవ్ రూమ్‌పేరిట ఓ గదిని ఏర్పాటు చేయించారు. సాధారణంగా ములాఖత్‌ల టైంలో పక్కనే గార్డులు పర్యవేక్షిస్తుంటారు. కానీ, ఈ ఏకాంత ములాఖత్‌లో ఎవరూ పక్కన ఉండడానికి వీల్లేదు. న్యాయ శాఖ ఈ తరహా ఏర్పాట్లకు సంబంధించి మార్గదర్శకాలను కూడా రూపొందించడం గమనార్హం.ఉత్తర ఇటలీలోని అస్టి కారాగారంలో ఉన్న ఓ ఖైదీ తాను మానసికంగా ఎంతో కుంగిపోయి ఉన్నానని, తనను తన భార్యతో శారీరకంగా కలిసేందుకు అనుమతించాలని ట్యూరిన్ కోర్టులో పిటిషన్ వేశాడు. అయితే అది తిరస్కరణకు గురైంది. దీంతో అతను ఆ దేశ సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు. అక్కడ అతనికి అనుకూలంగా తీర్పు వచ్చింది.తాజా



[illegible] ఎక్కువ. అంతేకాదు తరచూ ఖైదీలు బలవన్మరణాలకు పాల్పడుతున్న ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఇందుకు మానసిక ఒత్తిడే కారణంగా తెలుస్తోంది. అయితే.. ఖైదీలకు కూడా హక్కులు ఉంటాయని, వాటిని అడ్డుకోవాలని చూడొద్దని జైళ్ల శాఖను కోర్టు ఆదేశించింది. ఈ క్రమంలోనే శృంగారానికి అనుమతించాలని స్పష్టం చేసింది. ఈ తీర్పుతో ప్రిజనర్స్ రైట్స్ గ్రూప్ సంబురాలు చేసుకుంటోంది. అయితే ఈ తరహా ఏర్పాట్లు ఇటలీ లోనే మొదటిసారి కాదు. ఫ్రాన్స్, జర్మనీ, స్పెయిన్‌లాంటి యూరప్ దేశాల్లో ఈ తరహా ఏర్పాట్లు ఎప్పటి ్నంచో ఉన్నాయి.

జనంసాక్షి www.janamsakshi.org
ఆదివారం 20 ఏప్రిల్ 2025

# గిట్లుంటది జనంసాక్షి ఎఫెక్ట్




**ఆదిలాబాద్ ప్రతినిధి, 19, (జనంసాక్షి)**

జనంసాక్షి దినపత్రిక కథనానికి అధికారులు స్పందించారు. ఈ నెల 14వ తేదీన జనంసాక్షి దినపత్రికలో ప్రచురితమైన జిల్లా కేంద్రంలో ఉన్న విమానాశ్రయం ఎయిర్ పోర్ట్ లో గిట్లున్నది మన ఇమానం గ్రౌండ్, అని వార్త కథనం వచ్చిన నేపథ్యంలో ఆ విషయం పట్ల ఇటు పట్టణంలో అటూ జిల్లాలో పలువురు ప్రజలు ఆనోటా ఈనోటా చర్చించుకోవడం కనిపించింది. దీంతో వెంటనే అధికారుల్లో చలనం వచ్చింది. వెంటనే మైదానంలో ఉన్న చెత్తా చెదారం తొలగించి మైదానాన్నిశుభ్రం చేశారు. జనంసాక్షి కథనం పట్ల వచ్చిన స్పందనకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# గ్రామాభివృద్ధి దిశగా మరో పెద్ద అడుగు

**జహీరాబాద్,ఏప్రిల్ 19( జనం సాక్షి):**





కోహిర్ మండల పరిధిలోని పిచారగడి గ్రామంలో శనివారం నాడు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వాటర్ షెడ్ పథకం ప్రారంభోత్సవం ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర్ రాజనరసింహ, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు శ్రీ సురేష్ కుమార్ షెట్కార్, జహీరాబాద్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, మాజీ మంత్రి డా. ఏ. చంద్రశేఖర్ హాజరయ్యారు.వాటర్ షెడ్ పథకం ద్వారా గ్రామాలలో మట్టిసారాన్ని మెరుగుపరచడం, భూగర్భజలాలను భద్రపరచడం, వర్షపు నీటి నిల్వలు పెంచడం, వ్యవసాయానికి తగిన సహాయాన్ని అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందడుగు వేసింది. ఈ పథకం అమలుతో గ్రామీణ ప్రజలకు, ముఖ్యంగా రైతులకు ఆర్థికంగా ఎంతో ఉపశమనం లభించనుంది. ఈ కార్యక్రమంలో సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, మాజీ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ తన్వీర్, కోహిర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు రామలింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆర్షద్ అలీ, వీరారెడ్డి, ఉజ్వల్ రెడ్డి,మహిళా సంఘాల అధ్యక్షులు, సభ్యులు, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థాయి కార్యకర్తలు, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నైని బొగ్గు గని ప్రారంభంతో సింగరేణికి 34 సంవత్సరాల భవిష్యత్తు

## సింగరేణి సి అండ్ ఎండి ఎన్. బలరాం ఐఆర్ఎస్

**భూపాలపల్లి, ఏప్రిల్ 19 (జనం సాక్షి)**



భూపాలపల్లి ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ నందు, హైదరాబాద్ సింగరేణి కార్యాలయంలో సింగరేణి సీఎండీ బాలరామ్ నాయక్ ఐఆర్ఎస్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని ఏరియాల అధికారులు, యూనియన్ నాయకులతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ఏర్పాటు చేశారు. సమావేశంలో మాట్లాడుతూ .సింగరేణి కాలరీస్ కంపెనీ తన 136 ఏళ్ల చరిత్రలో తొలిసారిగా ఇతర రాష్ట్రంలో అడుగుపెట్టడం గర్వకారణం. ఒడిశా రాష్ట్రం అంగూల్ జిల్లాలో నైనీ బొగ్గు బ్లాక్‌ను ఏప్రిల్ 16న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఇంధన శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు గారు వర్చువల్‌గా ప్రారంభించారు. సింగరేణి సీ అండ్ ఎండి బలరామ్ నాయక్ డైరెక్టర్లు స్వయంగా పాల్గొనడం ఈ కార్యక్రమాన్ని చారిత్రాత్మకంగా నిలిపింది. 2016లో కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ కేటాయించిన ఈ బ్లాక్‌కు అనుమతులు, భూసమస్యలు, పర్యావరణ క్లియరెన్సుల వల్ల తవ్వకాలు ఆలస్యం అయ్యాయి. అయితే తాజాగా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు సమర్థ నాయకత్వం, బలరామ్ నాయక్ కృషితో కేంద్రం ఒడిశా ప్రభుత్వాలతో సమన్వయం సాధించారు. కేంద్ర బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డి సహకరించారు. త్వరలోనే 800ఐ3 థర్మల్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని, ప్రతిష్టాత్మకమైన వీకేఓసి కూడా త్వరగా పూర్తి చేయాలని. సింగరేణి బొగ్గు గనులకు మాత్రమే కాకుండా ఇతర మినరల్ మైన్స్ కు కూడా సంస్థ విస్తరించాలనేది లక్ష్యమని, సిఎండి గా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఉత్పత్తి సామర్థ్యంతో పాటు కార్మిక సంక్షేమం కూడా గణనీయంగా మెరుగైందని వివరించారు. 35%-%40 వయో పరిమితిని పెంచడం, కార్మికులకు రూ.1 కోటి ప్రమాద బీమా, కాంట్రాక్టు కార్మికులకు రూ.5,000 బోనస్, బిసి లైజన్సింగ్ అధికారుల నియామకం, రాజస్థాన్ ప్రభుత్వంతో సోలార్, థర్మల్ విద్యుత్ ప్లాంట్ల ఒప్పందం, త్వరలో హైదరాబాద్‌లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టు సిఎండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు, రాజేశ్వర్ రెడ్డి ఓసి టు పిఓ వెంకట రామారెడ్డి , ఎస్ ఓ టు జి ఎం ఎస్ కవీంద్ర , సిఎంఓఏఐ ప్రెసిడెంట్ జే.వెంకటరమణ , ఏజెంట్ కేటికే 1 గ్రూప్ , ఏజీఎమ్ ఐఇడి జోతి , కేటికే ఓసి-3 పిఓ బిక్షమయ్య , సిఎంఓఏఐ సెక్రటరీ కల్తీ రమేశ్ గుర్తింపు సంగం ఏఐటియూసి బ్రాంచ్ కార్యదర్శి ఎం రమేశ్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జి. శ్రీనివాస్ , ప్రాతినిధ్య సంగం ఐఎన్టియూసి బ్రాంచ్ ఉపాధ్యక్షులు బి మధుకర్ రెడ్డి, డిప్యూటీ జనరల్ సెక్రటరీ పి. రాజేందర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మానేరు రివర్ ఫ్రంట్ పనులను అడ్డుకునేందుకు కుట్ర

**బిజెపి, కాంగ్రెస్ నాయకులపై మండిపడ్డ చల్ల**

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 19 (జనంసాక్షి) :**



మానేరు రివర్ ఫ్రంట్ పనులను ఆపేందుకు బిజెపి, కాంగ్రెస్ పార్టీ లు కుట్రలు చేస్తున్నాయని బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ విలేఖరుల సమావేశంలో తెలిపారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ... మానేరు నది కరీంనగర్ ను ఆనుకొని ప్రవహించడం గొప్ప అసెట్ అని కరీంనగర్ పర్యాటకంగా అభివృద్ధి చేయాలని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు కెటిఆర్, గంగుల కమలాకర్, మాజీ ఎంపీ బోయినిపల్లి వినోద్ కుమార్ లు కృషి చేశారని తెలిపారు. 542 కోట్లను మంజూరు చేసి పనులను ప్రారంభించారని బోయినిపల్లి వినోద్ కుమార్, గంగుల కమలాకర్ ల చొరవతో పనులు సాఫీగా సాగాయని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అవినీతి జరిగిందని పనులను ఆపారన్నారు. మానేరు రివర్ ఫ్రంట్ కోసం కేటాయించిన నిధులతో పనులు పూర్తి చేయాలని మాజీ మంత్రి ప్రస్తుత శాసనసభ్యులు గంగుల కమలాకర్ అసెంబ్లీలో గళ మెత్తి నందున స్పందించని కాంగ్రెస్ పాలకులు మళ్లీ పనులను ప్రారంభించారని ఇప్పుడు పనులను ఆపేందుకు బిజెపి కుట్రలు చేస్తుందన్నారు .కరీంనగర్ మాజీ మేయర్ ఊశరవెల్లి సునీల్ రావు కమీషన్ కోసం మానేరు రివర్ ఫ్రంట్ కాంట్రాక్టర్ దగ్గర బ్లాక్ మెయిల్ బెదిరింపులకు పాల్పడుతున్నాడని కరీంనగర్ మేయర్గా ఆయన చరిత్ర మొత్తం అవినీతిమయమే అన్నారు. ఈ కార్యక్రమంలో నగర బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, నగర బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు షౌకత్, కరీంనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, నగర బి ఆర్ ఎస్ వి అధ్యక్షులు బొంకూరి మోహన్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ఆరె రవి, చేతి చంద్రశేఖర్, రాజ్ కుమార్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు నారదాసు వసంతరావు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# భారత సైనిక దళంలో అగ్నివీర్ నియామకానికి దరఖాస్తులు ఆహ్వానం

**మహబూబాబాద్ ప్రతినిధి,ఏప్రిల్ 19 (జనం సాక్షి):**

మహబూబాబాద్ జిల్లాలోని నిరుద్యోగ అభ్యర్థులకు తెలియ జేయునది ఏమనగా, సికింద్రాబాద్‌లోని ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన అర్హులైన యువకుల కోసం 2025-26 సంవత్సరానికి సంబంధించి అగ్నివీర్ నియామక డ్రైవ్ నిర్వహించబడనుందని జిల్లా ఉపాధి అధికారి టి రజిత నేడు ఒక ప్రకటనలో తెలిపారు. అగ్నిపథ్ పథకంలో భాగంగా వివిధ విభాగాల్లో అగ్నివీర్ నియామకానికి ఆర్మీ ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తోందని, ఈ నియామకాల్లో అగ్నివీర్ జనరల్ డ్యూటీ, అగ్నివీర్ టెక్నికల్, అగ్నివీర్ క్లర్క్/స్టోర్ కీపర్ టెక్నికల్, అగ్నివీర్ ట్రేడ్ మెన్ వర్గాల్లో నియామకాలు జరగనున్నాయని, అర్హత కలిగిన అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆన్‌లైన్ దరఖాస్తు గడువు: 12 మార్చి 2025 నుండి 25 ఏప్రిల్ 2025 వరకు పొడిగించబడిందని మరింత సమాచారం కొరకు అభ్యర్థులు ఆర్మీ వెబ్‌సైట్: %ఎ.ఎ.ఎ.ఐఅఅఆఅఅ-ఎఅఅఅఉఎఐఎ.అఅఐ.అఅ% ను సందర్శించి పూర్తి వివరాలు తెలుసుకుని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అధికారి పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం ఆర్మీ రిక్రూటింగ్ కార్యాలయం, సికింద్రాబాద్ ఫోన్ నం. 040-27740205 లో సంప్రదించగలరన్నారు.

# పేదవాడి ఆకలి తీర్చేందుకు సన్న బియ్యం

**ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

**వరంగల్ ప్రతినిధి, ఏప్రిల్ 19 (జనంసాక్షి):**



ఇందిరమ్మ రాజ్యములో బడుగు బలహీన వర్గాల ప్రజలకు మూడు పూటలా మంచి భోజనం పెట్టాలని లక్ష్యంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని సన్న బియ్యంతో పోషకాహారం అందించి ఆకలి తీర్చాలనే ఉద్దేశంతో పంపిణీకి శ్రీకారం చుట్టామని మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిలు అన్నారు. శనివారం వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం ముద్దునూరు గ్రామంలో రేషన్ షాపుల ద్వారా ప్రభుత్వం పంపిణీ చేసిన సన్న బియ్యంతో ముద్దునూరు గ్రామానికి చెందిన చింత సురేష్-ఇంద్ర ఇంట్లోలో ఏర్పాటు చేసిన భోజనం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ,ఎంపీ పోరిక బలరాం నాయక్ జిల్లా కలెక్టర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ,ఆర్ డిఒ అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తోపాటు గ్రామస్తులతో కలిసి భోజనం చేశారు. ఇంతకు ముందు కిరాణా దుకాణాలలో సన్న బియ్యం కొనుగోలు చేసేవారని,ఇప్పుడు ఖరీదు చేసే అవసరం లేకుండా ప్రభుత్వం ఉచితంగా సన్న బియ్యం అందిస్తుందని రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, దుగ్గొండి తహసిల్దార్ రవిచంద్ర రెడ్డి, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి. మండల పార్టీ అధ్యక్షులు ఎర్రల బాబు, నాయకులు ఇంద్రదేవ్ మాచర్ల దేవేందర్ గౌడ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# టెట్ అభ్యర్థులకు ఉచిత ఆన్ లైన్ యాప్ ఆవిష్కరణ

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 19 (జనం సాక్షి) :**



శనివారం రోజు కరీంనగర్ లో డాక్టర్ ప్రసన్న హరికృష్ణ ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో తెలంగాణలో టెట్ పరీక్షల కోసం స్టేట్ ఫేమ్ ఫ్యాకల్టీ చే రూపొందించిన ఆన్లైన్ క్లాసెస్ కు సంబంధించిన విన్నర్స్ ఆన్లైన్ ఆప్ ను టెట్ అభ్యర్థుల కోసం ఉచితంగా ప్రారంభించడం జరిగింది. ఈ విన్నర్స్ ఆన్లైన్ ఆప్ రాష్ట్రస్థాయిలో టీచింగ్ చేసే నిపుణుల చేత క్లాసులు చెప్పించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ ప్రసన్న హరికృష్ణ మీడియా సమావేశంలో మాట్లాడుతూ... తెలంగాణలో 33 జిల్లాల్లో గల టెట్ అభ్యర్థులు ఈ ఆప్ ద్వారా 80 లక్షల విలువ చేసే క్లాసులు ఉచితంగా విని సద్వినియోగపరచుకోవాలని అదేవిధంగా అభ్యర్థుల సందేహాలకు సబ్జెక్టు నిపుణులు ఆన్లైన్లో అందుబాటులో ఉంటారని తెలియజేశారు. ఈ యాప్ ను గూగుల్ ప్లే స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకొని ఎన్నిసార్లయినా, ఎక్కడినుండైనా క్లాసులు వినొచ్చని తెలిపారు. తాను ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓడిపోయినప్పటికీ నిరుద్యోగుల కోసం నిరంతరం పోరాడుతానని, నిరుద్యోగులకు అండగా ఉంటానని పేర్కొన్నారు. ఈ సమావేశంలో టీం ప్రసన్న హరికృష్ణ సభ్యులు, టెట్ అభ్యర్థులు, మీడియా మిత్రులు పాల్గొన్నారు.

# భూ భారతితో రైతు భూములకు పూర్తి భరోసా

**అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**హుజూరాబాద్, ఏప్రిల్ 19 (జనం సాక్షి)**



: రైతుల భూములకు భరోసా కల్పించే చట్టం భూభారతి చట్టమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన తెలంగాణ భూభారతి చట్టం (భూమి హక్కుల రికార్డు చట్టం)-2025 పై శనివారం హుజురాబాద్ లోని ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రజల కోసం, ప్రత్యేకించి రైతులకు వారి భూముల పై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు పరిష్కారం భూభారతి చట్టం ద్వారా లభించనుందని అన్నారు. రాష్ట్రంలోని 4 మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు చేస్తున్నారని, తదుపరి భూముల కు సంబంధించిన సమస్యలపై రైతులు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరం ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి వచ్చేదని అన్నారు. భూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వుల పై ఏదైనా అభ్యంతరాలు ఉంటే భూ భారతి చట్టాలు ప్రకారం అప్పీలు చేసుకునే అవకాశం కూడా ఉందని అన్నారు. గతంలో తహసిల్దారు పరిష్కరించే చిన్న చిన్న సమస్యలు కూడా కలెక్టర్ దగ్గరికి వచ్చేవి, వేల సంఖ్యలో దరఖాస్తులు రావడం వల్ల పరిష్కరించడంలో జాప్యం జరిగేదని తెలిపారు. భూభారతి ద్వారా కింది స్థాయికి అధికారులకు కూడా బాధ్యతలు అప్పగించారని దీనివల్ల భూమికి సంబంధించిన చిన్న సమస్యలు మండల స్థాయిలోని సత్వరం పరిష్కారం అవుతాయని తెలిపారు. హుజూరాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి రమేష్ మాట్లాడుతూ భూభారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే భూభారతిలో మూడంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు ప్రపుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, తహసీల్దార్ కనకయ్య, రెవిన్యూ, వ్యవసాయ, పంచాయతీ అధికారులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# తన్నీరు కళ్ళలో కన్నీరు

**చిన్నారి ఆవేదన మాటలకు చలించిన హరీష్ రావు**

**సిద్దిపేటబ్యూరో ఏప్రిల్19(జనంసాక్షి)**



మాజీమంత్రి,ఎమ్మెల్యే హరీష్ రావు ఆధ్వర్యంలో సిద్దిపేటలో విద్యార్థుల కోసం భద్రంగా ఉండాలి భవిష్యత్తులో ఎదగాలన్న అంశంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఓ చిన్నారి తన ఆవేదనను చెబుతూ అందరికీ కంటతడి పెట్టించింది.తండ్రి చనిపోయాడు తన బాధ్యతలన్నీ తల్లి ఎంతో కష్టపడి చూసుకుంటుందని చిన్నారి సాత్విక అనే విద్యార్థిని ఆవేదన వ్యక్తం చేస్తూ కన్నీరు పెట్టుకుంది. దీంతో అక్కడే ఉన్న హరీష్ రావు చిన్నారిని అక్కున చేర్చుకుని ఆ అమ్మాయిని ఓదార్చడంతోపాటు కంటతడి పెట్టుకున్నారు. ఆవేదనకు లోను కావద్దని తాను అన్ని విధాల అండగా ఉంటానని చిన్నారి సాత్వికకు హరీష్ రావు భరోసానిచ్చారు. కార్యక్రమం పూర్తయ్యేంతవరకు ఆ చిన్నారిని పక్కనే కూర్చోపెట్టుకొని ఎంతో మనోధైర్యాన్ని కల్పించారు



# సాఫ్ట్ బాల్ జాతీయస్థాయి పోటీలకు గిరిజన విద్యార్థి

**చెన్నారావుపేట, ఏప్రిల్ 19 (జనం సాక్షి):**

సాఫ్ట్ బాల్ పోటీలలో గిరిజన విద్యార్థిని గుగులోతు అంజలి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. మండలంలోని తిమ్మరాయిని పహాడ్ చంద్రు తండాకు చెందిన గుగులోతు బాలు -సునీత దంపతుల కూతురు అంజలి నెక్కొండటీజీఆర్ జెసి గర్ల్స్ పాఠశాలలో పదవ తరగతి చదువుతుంది.సాఫ్ట్ బాల్ విభాగంలో జిల్లా, రాష్ట్రస్థాయిలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది. ఢిల్లీలోని చత్రపతి స్టేడియంలో నేడు ఆదివారం జరిగే జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో పాల్గొనను ఉన్నట్లు తెలిపింది. ఈ సందర్భంగా విద్యార్థిని పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి, పిఈటి కుమారి, ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందించారు.

# లోప పోషణ నివారణే ధ్యేయం

**చిట్యాల, ఏప్రిల్ 19 (జనంసాక్షి) :**



పోషక విలువలు కలిగిన సమతుల ఆహారాన్ని అందజేసి, లోప పోషణ నివారణ ధ్యేయంగా అంగన్వాడి కేంద్రాలు తోడ్పడాలని జిల్లా సంక్షేమ అధికారి మల్లీశ్వరి అన్నారు. ఈ మేరకు శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఐసిడిఎస్ సూపర్వైజర్ జయప్రద ఆధ్వర్యంలో మండల స్థాయి పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా సంక్షేమ అధికారి మల్లీశ్వరి ,ఎంపీడీవో జయశ్రీ, ఎమ్మార్వో హేమ ,పిహెచ్సి ఈశ్వరయ్య, ఏపీఎం మంజుల, మెడికల్ ఆఫీసర్ మౌనిక పాల్గొని జ్యోతి ప్రజ్వలన ప్రారంభించారు. అనంతరం పోషకాలతో కూడిన వివిధ ఆహార పదార్థాలను, ప్రదర్శించిన వస్తువులను స్థానిక అధికారులతో కలిసి పరిశీలించి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారులకు బాల్యం నుండే సమపాళ్లలో ఆహారం అందించాలని తెలిపారు. గర్భం ధరించినప్పటి నుండి 1000 రోజుల వరకు తీసుకోవాల్సిన ఆరు ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పించారు. వ్యక్తిగత శుభ్రత ప్లాస్టిక్ కవర్స్ నివారణ గురించి వివరించారు. ఆడ మగ బేధం లేకుండా పోషకాహారాన్ని భుజించినట్లయితే ఒక ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చన్నారు. పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్యను అంగన్వాడి కేంద్రాలు అని మొదటి నుండి ప్రైమరీ నేర్పించి ప్రైమరీ పాఠశాలకు సంసిద్ధులు చేయాలి .బాల్యవివాహాలు కాని, పిల్లలను అమ్మడం కొనడం కాని గ్రామాల్లో జరిగినప్పుడు పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. గర్భవతులు గర్భం ధరించినప్పటి నుండి రెండు సంవత్సరాల వయసు పిల్లలకు ఆరోగ్య పరీక్షలు చేయించుకొని, ప్రతినెల బరువులు తీస్తూ, టీకాలు వేయించాలని పలు సలహాలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ముగ్గురు గర్భవతులకు సీమంతాలు ఇద్దరు పిల్లలకు అన్నప్రాసన ఐదుగురు పిల్లలకు అక్షరాభ్యాసం చేయించి అందరితో ప్రతిజ్ఞ చేయించారు. మండలంలోని 60 మంది అంగన్వాడీ టీచర్స్ ఆశాలు పాల్గొన్నారు.

## ప్లే ఆఫ్ రేసులో సన్ రైజర్స్ ఆశలు ఆవిరేనా..!

ఐపీఎల్ 18వ సీజన్ 2025లో సన్ రైజర్స్ తొలి మ్యాచ్‌ను ఘనంగా ప్రారంభించి అంచనాలను అమాంతం పెంచింది. ఈ సీజన్లో ఆడిన తొలి మ్యాచ్‌లోనే ఐపీఎల్‌లో రెండో అత్యధిక స్కోరును నమోదు చేసింది. ఆ తర్వాతి మ్యాచుల్లో మాత్రం అదే జోరును కొనసాగించ లేకపోయింది. ఇప్పటివరకు 7 మ్యాచులు ఆడిన, కేవలం 2 మ్యాచులు మాత్రమే గెలి చింది. పాయింట్ల పట్టికలోనూ చివరి రెండో స్థానంలో కొనసాగుతోంది. 10 కోట్లు పెట్టి షమీని కొనుగోలు చేసినా ఉపయోగం లేకుండా పోయింది. 11.75 కోట్లు పెట్టి కొనుగోలు చేసినా ఇషాన్ కిషన్, తొలి మ్యాచ్ మినహాయిస్తే వరుసగా విఫలమవుతూ వస్తున్నాడు. గత సీజన్లో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి, సన్ రైజర్స్ ఫైనల్ దాకా చేరుకుంది. కానీ ఈ సీజన్లో ప్లే ఆఫ్ దశకు చేరుకుండానే సీజన్ నుంచి ఇంటిబాట పట్టే అవకాశాలు కనపడుతున్నాయి.సన్ రైజర్స్ టీమ్‌లో బ్యాటింగ్ విభాగం బలంగా ఉన్నా..ఈ సీజన్లో ఆశించినంతగా రాణించలేకపోతున్నారు. బౌలింగ్ విషయానికి వస్తే ఈ సీజన్లో పూర్తిగా విఫలమయ్యారు. ఈసారి కప్పు సాధిస్తుందని ఆశించిన సన్ రైజర్స్ ఫ్యాన్స్ కి మాత్రం తీవ్ర నిరాశే మిగులుతోంది.

## సంజూతో విభేదాలు..

ఐపీఎల్ 18వ సీజన్‌లో గాసిప్స్ వేగంగా ప్రచారం అవుతున్నాయి. రాజస్థాన్ రాయల్స్ హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్, కెప్టెన్ సంజూ శాంసన్‌ల మధ్య మాటలు కరువయ్యాయనే వార్తలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ద్రవిడ్ ఈ గాలి వార్తలను ఖండించారు. తనకు, కెప్టెన్ సంజూ శాంసన్‌కు మధ్య విభేదాలు ఉన్నాయనే వార్తల్ని తోసిపుచ్చిన ఆయన.. ఇద్దరం జట్టు ప్రయోజనాలకే కట్టుబడి ఉంటామని వెల్లడించారు. 'అసలు ఇలాంటి వార్తలు ఎక్కడి నుంచి వస్తాయో.. ఎవరు ప్రచారం చేస్తారో నాకు తెలియడం లేదు. సంజూ, నేను సఖ్యతగానే ఉన్నాం. మా మధ్య ఎలాంటి విభేదాలు లేవు. ఇద్దరం కూడా జట్టు ప్రయోజనాలే లక్ష్యంగా పనిచేస్తున్నాం. కెప్టెన్‌గా అతడు మేము తీసుకునే ప్రతి నిర్ణయంలో, ప్రతి చర్చలో భాగమవుతాడు' అని ద్రవిడ్ వివరించారు.



## ఒకే కాన్పులో ముగ్గురు జననం

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని శ్రీహాన్ హాస్పిటల్ లో సూర్యాపేట మండల పరిధిలోని రాయినిగూడెం గ్రామానికి చెందిన షేక్ షబానా ముగ్గురు శిశువులకు జన్మనిచ్చింది.జిల్లా కేంద్రంలోని శ్రీహాన్ హాస్పిటల్ లో సంతానం కొరకు ఆమె చికిత్స పొందారు. బిపి, షుగర్, థైరాయిడ్ తో ఆమె భాధపడుతూ ఉండటంతో శ్రీహాన్ హాస్పిటల్ డాక్టర్ విజిత గిరిధర్ రెడ్డి హై రిస్క్ ప్రెగ్నెన్సీగా అడ్మిట్ చేసుకొని ఈ నెల 15న సిజరియేన్ నిర్వహించగా ఇద్దరు మగ పిల్లలు, ఒక ఆడ బిడ్డ జన్మించారు. వారిలో ఒకరు 1.8, మరొకరు 1.5, ఇంకొకరు 1.5 కిలోల బరువు ఉన్నారు. ఒకే కాన్పులో ముగ్గురు జన్మించడంతో చిన్నారుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.తల్లి బిడ్డలను సురక్షితంగా ఉన్నారని, ఇలాంటి కాన్పులు చాలా అరుదుగా జరుగుతాయని డాక్టర్ విజిత గిరిధర్ రెడ్డి చెప్పారు.తల్లి పిల్లలు ఆరోగ్యంగా ఉన్నారని, వారిని శనివారం డిశ్చార్జ్ చేసినట్టు శ్రీహాన్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ గిరిధర్ రెడ్డి తెలిపారు.

# బట్లర్ జోష్

## గుజరాత్ టైటాన్స్ ఐదో విజయం

- బట్లర్ తుఫాన్‌తో గుజరాత్ గెలుపు గీతం
- 97 పరుగులు చేసిన బట్లర్
- 7 వికెట్ల తేడాతో ఢిల్లీ పరాజయం

ఐపీఎల్ 2025 సీజన్‌లో గుజరాత్ టైటాన్స్, ఢిల్లీ క్యాపిటల్స్‌పై ఏడు వికెట్ల తేడాతో అద్భుతమైన విజయాన్ని నమోదు చేసింది. తమ ఐదో విజయంతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ బ్యాటింగ్ వీరుడు జోస్ బట్లర్ తన అసాధారణ ప్రదర్శనతో అభిమానులను ఆకట్టుకున్నాడు. బట్లర్ 54 బంతుల్లో 97 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. అతని ఇన్నింగ్స్‌లో 11 ఫోర్లు, 4 సిక్సర్లు ఉన్నాయి, కానీ దురదృష్టవశాత్తూ సెంచరీకి మూడు పరుగుల దూరంలో ఔటయ్యాడు. అయినప్పటికీ, అతని దూకుడైన బ్యాటింగ్ గుజరాత్‌కు ఛేజింగ్‌ను సులభతరం చేసింది. ఢిల్లీ క్యాపిటల్స్ తమ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 203 పరుగుల భారీ స్కోర్ సాధించింది. ఢిల్లీ బ్యాటర్లు దూకుడుగా ఆడినప్పటికీ, గుజరాత్ బౌలర్లు కీలక సమయాల్లో వికెట్లు తీసి పరుగుల వేగాన్ని కొంతవరకు అడ్డుకున్నారు. ఛేజింగ్‌లో గుజరాత్ ఓపెనర్ సాయి సుదర్శన్ 36 పరుగులతో బట్లర్‌కు మంచి సహకారం అందించాడు. ఆ తర్వాత షెర్ఫాన్ రూథర్‌ఫోర్డ్ 43 పరుగులతో జట్టును విజయ తీరంవైపు నడిపించాడు. గుజరాత్ 19.2 ఓవర్లలో 204 పరుగులు చేసి లక్ష్యాన్ని సునాయాసంగా సాధించింది. బట్లర్ ఈ సీజన్‌లో తన ఫామ్‌ను కొనసాగిస్తూ గుజరాత్ టైటాన్స్‌కు మధ్య ఆర్డర్‌లో బలాన్ని చేకూర్చాడు. అతని ఆటతీరు జట్టు విజయాల్లో కీలకంగా మారింది. ఈ విజయంతో గుజరాత్ టైటాన్స్ ప్లే-ఆఫ్ అవకాశాల ను మరింత బలపరిచింది. ఈ మ్యాచ్‌లో బౌలింగ్ విభాగంలో గుజరాత్ బౌలర్లు కూడా తమ వంతు పాత్ర పోషించారు, ముఖ్యంగా స్పిన్నర్లు ఢిల్లీ మధ్య ఓవర్లలో పరుగుల వేగాన్ని నియంత్రించ డంలో విజయవంతమయ్యారు. ఈ సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ జట్టు సమ తూకంతో కూడిన ప్రదర్శనతో అభిమానులను ఆకట్టుకుంటోంది. బట్లర్ వంటి అనుభవజ్ఞులతో పాటు యువ ఆటగాళ్లు కూడా జట్టు విజయాలకు దోహదం చేస్తున్నారు. ఈ విజయం గుజరాత్‌కు ఆత్మవిశ్వాసాన్ని ఇవ్వడమే కాకుండా, రాబోయే మ్యాచ్‌లలో మరింత ఉత్సాహంగా ఆడేందుకు ప్రేరణనిస్తుంది. ఢిల్లీ క్యాపిటల్స్ మాత్రం ఈ ఓటమితో తమ బ్యాటింగ్, బౌలింగ్ వ్యూహాలను మరోసారి సమీక్షించుకోవాల్సిన అవసరం ఏర్పడింది.



జోస్ బట్లర్ ఐపీఎల్ 2025లో గుజరాత్ టైటాన్స్‌కు ఢిల్లీ క్యాపిటల్స్‌పై 7 వికెట్ల విజయాన్ని అందించాడు. 54 బంతుల్లో 97 పరుగులు (11 ఫోర్లు, 4 సిక్సర్లు) చేసిన బట్లర్ సెంచరీకి 3 పరుగుల దూరంలో ఔటయ్యాడు. సాయి సుదర్శన్ (36) మరియు షెర్ఫాన్ రూథర్‌ఫోర్డ్ (43) సహకారంతో గుజరాత్ 19.2 ఓవర్లలో 204/3తో 203 పరుగుల లక్ష్యాన్ని ఛేదించి, ఐదో విజయంతో పాయింట్ల పట్టికలో టాప్‌కు చేరింది.

టీమిండియా అసిస్టెంట్ కోచ్ పదవి కోల్పోయిన అభిషేక్ నాయర్ మళ్లీ ఐపీఎల్‌లో భాగం కానున్నాడు. బీసీసీఐ అతడిపై వేటు వేయడంతో.. ఢిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్ రైడర్స్ నాయర్‌ను గుండెలకు హత్తుకుంది. మళ్లీ అతడిని తమ జట్టుకు అసిస్టెంట్ కోచ్‌గా నియమించింది. శనివారం కోల్‌కతా ఫ్రాంఛైజీ ఈ విషయాన్ని ఎక్స్ ఖాతాలో వెల్లడించింది.



## అజారుద్దీన్ పేరు తొలగింపు

హైదరాబాద్: ఉప్పల్ స్టేడియంలో నార్త్ స్టాండ్‌కు అజారుద్దీన్ పేరు తొలగించాలని అంబుడ్స్ మన్ జస్టిస్ ఈశ్వరయ్య హెచ్సీఏను ఆదేశించారు. లార్డ్స్ క్రికెట్ క్లబ్ వేసిన పిటిషన్‌పై ఆయన ఇవాళ విచారణ చేపట్టారు. 'హెచ్‌సీఏ అధ్యక్షుడిగా అజారుద్దీన్ తన పేరు పెట్టుకోవాలని నిర్ణయించారు. ఈ నిర్ణయం చెల్లదు. ఇందులో విరుద్ధమైన ప్రయోజనాలున్నాయి' అని జస్టిస్ ఈశ్వరయ్య తీర్పునిచ్చారు. వెంటనే నార్త్ స్టాండ్కు అజారుద్దీన్ పేరు తొలగించాలని హెచ్‌సీఏను ఆదేశించారు. టికెట్లపై ఇక నుంచి ఆ పేరు ప్రస్తావన ఉండొద్దని తేల్చి చెప్పారు.

## ధోనీపై వెటకారంగా స్పందించిన అశ్విన్

2025 ఐపీఎల్ ప్రారంభం నుంచి చెన్నై సూపర్ కింగ్స్ స్టార్ ప్లేయర్ ధోనీ గురించి తెగ చర్చ నడుస్తోంది. ముఖ్యంగా సీఎస్కే మ్యాచ్ ఉంటే చాలు, ఇక కామెంటరీ ప్యానెల్‌లో చర్చంతా మహీ గురించే ఉంటుంది. దీనిపై సోషల్ మీడియాలో నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. తాజాగా చెన్నై సీనియర్ బౌలర్ రవిచంద్రన్ అశ్విన్ కూడా ధోనీ విషయంపై కాస్త వెటకారంగా స్పందించాడు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.అశ్విన్ తన యూట్యూబ్ ఛానెల్‌లో ప్రస్తుత ఐపీఎల్ గురించి మాట్లాడాడు. ఈ ప్యానెల్‌లో అశ్విన్‌తోపాటు మరో ఇద్దరు క్రికెట్ ఎక్స్‌పర్ట్‌లు కూడా ఉన్నారు. ఈ చర్చలో ఒక సమయంలో ధోనీ ప్రస్తావన వచ్చింది. 'అశ్విన్ నువ్వు తమిళనాడు ప్రీమియర్ లీగ్‌లో నీ జట్టును అద్భుతంగా నడిపించావు. నువ్వు కెప్టెన్సీ వహించిన జట్టు టీఎన్‌పీఎల్ టైటిల్ నెగ్గింది. అందుకే జట్టుకు కెప్టెన్సీ చాలా ముఖ్యమని నేను నమ్ముతాను. అందుకే కెప్టెన్ అంటే సంజూ శాంసన్, శ్రేయస్ అయ్యర్, తలా ధోనీలా ఉండాలి' అని ప్యానెల్‌లోని ఓ వ్యక్తి అనగానే, అశ్విన్ వెంటనే కలుగజేసుకున్నాడు.'ష్, ష్' అంటూ ధోనీ గురించి, చెన్నై గురించి మాట్లాడొద్దని సైగలు చేశాడు. దానికి ప్యానలిస్ట్ కూడా స్పందించాడు. 'నువ్వు అలా అనకూడదు. ఇక్కడ నేను ఓ ప్రేక్షకుడిగా మాట్లాడతాను' అని అన్నాడు. ప్రస్తుతం ఇది కాంట్రవర్సీ అయ్యింది. అశ్విన్ ఇలా ప్రవర్తించడం ఏ మాత్రం కరెక్ట్ కాదంటూ ధోనీ ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు.అయితే ఇటీవల అశ్విన్ ఛానెల్‌లో చెన్నై జట్టు గురించి ఓ చర్చ జరిగింది. దీనిపై క్రికెట్ ఎక్స్‌పర్ట్ ఒకరు చెన్నై కోచ్ ఫ్లెమింగ్‌ను ప్రశ్నించగా, తనకు 'అశ్విన్ యూట్యూబ్ ఛానెల్' గురించి తెలియదు అని రిప్లై ఇచ్చాడు. అసలు అశ్విన్‌కు ఓ ఛానెల్ ఉందన్న విషయం తనకు తెలియదని, తాను అలాంటివి ఫాలో అవ్వనని అన్నాడు. దీంతో ఇకపై చెన్నై మ్యాచ్‌ల గురించి తన ఛానెల్‌లో చర్చించకూడదని అని అశ్విన్ నిర్ణయించుకున్నట్లు తేల్చి చెప్పాశాడు. ఈ కారణంగానే తాజా చర్చలో ధోనీ, చెన్నై ప్రస్తావన రాగానే అశ్విన్ 'వద్దు' అన్నట్లు సైగలు చేశాడు.



వైభవ్ సూర్యవంశీ, బీహార్‌కు చెందిన 13 ఏళ్ల క్రికెట్ వండర్‌కిడ్, ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్ ) 2025లో చరిత్ర సృష్టించాడు. రాజస్థాన్ రాయల్స్ అతన్ని జెద్దాలో జరిగిన ఐపీఎల్ 2025 మెగా వేలంలో రూ.1.1 కోట్లకు కొనుగోలు చేసింది, దీంతో అతను ఐపీఎల్ వేలంలో ఎప్పటికీ అతి పిన్న వయస్కుడైన ఆటగాడిగా నిలిచాడు. బీహార్‌లోని సమస్తిపూర్ జిల్లాలోని తాజ్‌పూర్ గ్రామంలో 2011 మార్చి 27న జన్మించిన వైభవ్, 9 ఏళ్ల వయసులో క్రికెట్ ఆడటం ప్రారంభించాడు. అతని తండ్రి సంజీవ్ సూర్యవంశీ, మాజీ క్రికెటర్. కోచ్, అతని ప్రారంభ శిక్షకుడు.



## 14 ఏళ్లకే చరిత్ర సృష్టించిన వైభవ్

ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో బీహార్ కుర్రాడు వైభవ్ సూర్యవంశీ చరిత్ర సృష్టించాడు. 14 ఏళ్ల వయసున్న ఈ లెఫ్ట్ హ్యాండర్ ఈ మెగా లీగ్‌లో అరంగేట్రం చేయనున్నాడు. శనివారం లక్నో సూపర్ జెయింట్స్ తో మ్యాచ్‌లో వైభవ్ బరిలోకి దిగుతాడని కెప్టెన్ రియాన్ పరాగ్ వెల్లడించాడు. తద్వారా ఐపీఎల్ చరిత్రలో అతిపిన్నవయస్కుడైన ఆటగాడిగా వైభవ్ రికార్డు నెలకొల్పనున్నాడు. దేశవాళీ క్రికెట్‌లో సంచలన బ్యాటింగ్‌తో అలరించిన వైభవ్.. ఇక ఐపీఎల్‌లోనూ తన తడాఖా చూపించనున్నాడు. దూకుడుగా ఆడగల ఈ యువకెరటాన్ని రాజస్థాన్ ఫ్రాంచైజీ మెగా వేలంలో రూ. 1.1 కోటికి కొన్న విషయం తెలిసిందే. వైభవ్ 2011లో జన్మించాడు. క్రికెట్‌నే శ్వాసగా భావించిన అతడు 12 ఏళ్లకే రంజీల్లో అడుగుటపెట్టాడు. దాంతో, రంజీల్లో తొలి మ్యాచ్ ఆడిన నాలుగో చిన్న వయస్కుడిగా రికార్డు నెలకొల్పాడు. 12 ఏండ్ల 284 రోజుల వయసులో పట్నా జట్టు తరఫున బరిలోకి దిగాడు వైభవ్. ఇదివరకూ.. అతిచిన్న వయసులోనే అరంగేట్రం చేసిన రికార్డు అజ్మీర్‌కు చెందిన అలీముద్దీన్ పేరిట ఉంది. అతడు 12 ఏండ్ల 73 రోజుల వయసులో రంజీల్లో తొలి మ్యాచ్ ఆడాడు. 1942-43 సీజన్‌లో అతడు రాజ్‌పుతనా జట్టు తరుపున బరిలోకి దిగాడు.

# అజాగ్రత్తగా ఉంటే అంతా అగ్గిపాలే..

- మండుటెండల కారణంగా అగ్ని ప్రమాదాలు
- ప్రమాదాల నివారణకు కృషి చేస్తున్న అగ్నిమాపక విభాగం
- జిల్లాలో వారం రోజులుగా ఫైర్ ఆఫీసర్ అవగాహన కార్యక్రమాలు

**ములుగు ప్రతినిధి, ఏప్రిల్ 19 (జనంసాక్షి) :** వేసవిలో మండుటెండ్ల కారణంగా అగ్ని ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉన్నందున అగ్నిమాపక శాఖ ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపడుతుంది. అగ్ని పట్ల ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్న అంతా అగ్గిపాలే అవుతుంది. మండుటల కారణంగా అగ్ని ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉన్నందున సేవే భావంగా ములుగు జిల్లా విపత్తు స్పందన అగ్ని సేవల శాఖ అగ్ని ప్రమాదన నివారణకు కృషి చేస్తుంది. గత వారం రోజులుగా ములుగు జిల్లా ప్రజలకు వివిధ కార్యక్రమాలు ద్వారా అగ్ని నివారణకు ములుగు జిల్లా ఫైర్ ఆఫీసర్ కుమారస్వామి ఆధ్వర్యంలో సిబ్బంది అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. 1944 ఏప్రిల్ 14న ముంబైలో విక్టోరియా డాక్టర్లు అగ్నిప్రమాదం సంభవించగా 66 మంది అగ్నిమాపక సిబ్బంది సుమారు 800 మంది ప్రజలు మృతి చెందారు వారి స్మారకార్థము జాతీయ అగ్నిమాపక దినోత్సవాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుంది. అగ్నిమాపక దళం కేవలం అగ్ని ప్రమాదాల నివారణకే కాకుండా ప్రమాద సమయంలో వరదలు రోడ్డు ప్రమాదాలు కంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తే ప్రజలను కాపాడేందుకు అగ్నిమాపక సిబ్బంది ప్రాణాలకు తెగించి పనిచేస్తారు. సేవే కర్తవ్యం గా పనిచేసే అగ్నిమాపక దళం సిబ్బందికి మన



వంతుగా కృతజ్ఞతలు తెలిపాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. అలాగే అన్ని ప్రమాదాల నివారణకు ప్రజల వంతుగా బాధ్యతగా పాటుపడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

### ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం :

**కుమారస్వామి, ములుగు జిల్లా ఫైర్ ఆఫీసర్**

అగ్ని ప్రమాదాల కొత్త తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించేందుకు వారం రోజులపాటు అగ్ని నివారణ వారోత్సవాలు జరుపుతున్నట్లు ములుగు జిల్లా ఫైర్ ఆఫీసర్ కె కుమారస్వామి ప్రభాతవార్తకు తెలిపారు. ప్రమాదాలు జరిగేందుకు గల కారణాలను వివరిస్తూ ప్రమాదాలు జరిగినప్పుడు ఎలాంటి నివారణ చర్యలు తీసుకోవాలని ప్రజలకు తెలియజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఏది ఏమైనా ప్రజలు నిప్పు రవి అని నిర్లక్ష్యం చేస్తే సర్వం కోల్పోవాల్సిన పరిస్థితి నెలకొంటుందని ఆయన సూచించారు.

### శునకాల దాడిలో మేకలు బలి

**దోమ :** మండల పరిధిలోని మోత్కూరు గ్రామంలో జిడి అంజయ్య అనే రైతు రోజు మాదిరిగానే సాయంత్రం తనకున్న 15 మేకలను షెడూల్లో బంధి ంచి రాత్రివేళలో ఇంటికి చేరుకున్నాడు. ఉదయాన్నే పాల కొరకు వెళ్ళిన అంజయ్యకు మేకలన్నీ చెల్లాచెదురుగా మరణించి పడటం చూసాడు. తాను ఎంతో కష్ట పడి రెండు సంవత్సరాలు పెంచుకున్న మేకలన్నీ వీధికుక్కల చేతిలో బలికవడం ఎంతో బాధాకరమని వాపోయాడు. ప్రభుత్వం సంబంధిత అధికారులు నన్ను ఆదుకోవాలని మొరపెట్టుకున్నాడు.




### పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలోనే

## రచ్చకెక్కిన ఫోటోకాల్ వివాదం

**గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 19 (జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లాలో రాజకీయం రచ్చకెక్కింది. ఒకే పార్టీలో రోజు రోజుకు పెరుగుతున్న వర్గ విభేదాలు. శనివారము ధరూర్ మండల కేంద్రంలో రెవిన్యూ కార్యాలయం సమీపంలో భూ భారతి అవగాహన కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సభా వేదిక పైకి గద్వాల కాంగ్రెస్ ఇన్చార్జి సరితను, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ వేదిక మీదికి పిలవాలని కాంగ్రెస్ కార్యకర్తలు అలజడి సృష్టించారు. సభలో సరిత వర్గం సభ్యులను అడ్డుకోవడంతో పోలీస్ లు కార్యకర్తల మధ్య తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. సభ వేదిక నుండి సరిత వర్గం నాయకులను, కార్యకర్తలను తోసేసి పోలీసు వలయంలో సభను నిర్వహించారు. సభ ప్రాంగణం ముందే సరిత వర్గీయులు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రసంగిస్తున్న సమయంలో అలజడి సృష్టించారు. సభ స్థలి మీదికి సరిత ను, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ పిలవాలని కాంగ్రెస్ కార్యకర్తలు అలజడి సృష్టించారు. ఒక దశలో పోలీసులు కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. గతంలో కూడా గద్వాలకు జూపల్లి కృష్ణారావు వస్తే సరిత వర్గీయులు అడ్డుకొని, వివాదం సృష్టించినట్లు తెలుస్తుంది. ఇప్పుడు కూడా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ ఎదురుగా ఇలాంటి గొడవలు జరిగిన ఆయన మాత్రం ఈ విషయంపై ఎలాంటి జోక్యం చేసుకోలేదు. దీనికి సంబంధించి ఎంపీ మల్లు రవి సరిత వర్గీలను నచ్చజెప్పి శాంతింపజేసిన అనంతరం పోలీసుల వలయంలో సభను నిర్వహించారు. ఈ నిర్వహణ పోలీసులు ఛాలెంజ్ గా తీసుకొని సభను నిర్వహించినట్లు స్థానిక ప్రజలు అనుకుంటున్నారు.




# రైతుకు భూమికి ఉన్న బంధమే భూభారతి

- భూభారతి చట్టంపై రైతులకు అవగాహన సదస్సు
- రైతులకు మేలుకోసమే ప్రజా పాలనలో చారిత్రాత్మక మార్పు

**చేవెళ్ల, ఏప్రిల్ 19 (జనంసాక్షి) :** రైతుకు భూమికి ఉన్న బంధమే భూభారతి అని ఎమ్మెల్సీ, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. శనివారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పద్మావతి కన్వెన్షన్ హాల్లో భూభారతి చట్టంపై రైతులకు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్సీ, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య, కలెక్టర్ నారాయణరెడ్డిలు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు... రాష్ట్రప్రభుత్వం భూ పరిపాలనలో నూతన అధ్యాయానికి శ్రీకారం చుడుతూ...ధరణి స్థానంలో సరళమైన భూ భారతి పోర్టల్ ను ఈ నెల 14న ప్రారంభించిందన్నారు. భూమి హక్కుల భద్రతకు, భూ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి అమల్లోకి తెచ్చిందన్నారు. ధరణి చట్టంలో హక్కుల రికార్డు సవరణ కోసం అవకాశం లేదని, తప్పుల సవరణ కోసం కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని తెలిపారు. కొత్త భూ భారతి చట్టంలో హక్కుల రికార్డుల తప్పుల సవరణకు అవకాశం ఉందని స్పష్టం చేశారు. పెండింగ్లో ఉన్న సాదాబైనామా దరఖాస్తులకు పరిష్కారం లభిస్తుందన్నారు. నూతన చట్టం భూ వివాదాల పరిష్కారానికి ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఆధార్ తరహాలోనే భవిష్యత్తులో భూమికి సంబంధించి సర్వే చేసి కొలతలు, హద్దుల వంటి సమగ్ర వివరాలతో భూధార్ కార్డును జారీ చేస్తుందని తెలిపారు. భూమి హక్కుల రికార్డులు భూ భారతి పోర్టల్లో అందరికీ అందుబాటులో ఉంటాయన్నారు. ధరణి చట్టంలో ఎవరైనా తమ రికార్డులను కనిపించకుండా చేసుకునేలా అవకాశం ఉండేదన్నారు. భూ భారతిలో హక్కుల పూర్తి రికార్డు పారదర్శకంగా అందరికీ అందుబాటులో ఉంటుందన్నారు. ఎవరైనా భూ హక్కుల రికార్డు సర్టిఫైడ్ కాపీ కావాలంటే భూ భారతిలో ఉన్న ఫారంలో పది రూపాయల ఫీజు చెల్లించి దరఖాస్తు చెయ్యాలన్నారు. తహసీల్దారు సర్టిఫైడ్ కాపీ జారీ చేస్తారని అన్నారు. రైతులకు మేలుకోసమే ప్రజా పాలనలో చారిత్రాత్మక మార్పు అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు చింపుల సత్యనారాయణ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, పిసిసి ఉపాధ్యక్షులు జనార్దన్ రెడ్డి, పిసిసి ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, సొలిపురం బలవంత్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు బండారి ఆగి రెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, చేవెళ్ల, ముడిమ్యాల, గుండాల పిఎసిఎస్ చైర్మన్ లు దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, నక్క బుచ్చి రెడ్డి, చేవెళ్ల, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లు పెంటయ్య గౌడ్, పిసరి సురేందర్ రెడ్డి, చేవెళ్ల మున్సిపాలిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ బేగరి రాములు, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, చేవెళ్ల మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్, చేవెళ్ల ఆర్డీఓ చంద్రకళ, ఎమ్మార్వో కృష్ణయ్య రెవెన్యూ శాఖ అధికారులు, వివిధ గ్రామాల ప్రజలు, రైతులు, మండలంలోని వివిధ గ్రామాల మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అవగాహనే అగ్ని ప్రమాదాలకు అడ్డుకట్ట

- ఫైర్‌సేఫ్టీ వారోత్సవాల్లో హైడ్రా కమిషనర్ సూచనలు



**హైదరాబాద్, ఏప్రిల్ 19 (జనంసాక్షి) :** అగ్ని ప్రమాదాల నివారణకు ఏం చేయాలనే అంశంపై అందరిలో అవగాహన అవసరమని హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ అన్నారు. ఫైర్ సేఫ్టీ వారోత్సవాల్లో భాగంగా హైడ్రా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో హైడ్రా కమిషనర్ మాట్లాడారు. ఒక్క అగ్ని ప్రమాదం కూడా జరగకూడదు అనే లక్ష్యంతో అందరూ కలసి పని చేస్తే తప్పకుండా అది సాధ్యమౌతోందని అన్నారు. ఫైర్ సేఫ్టీ విధానాలను అందరూ అనుసరించేలా చర్యలు తీసుకోవాలని.. క్షేత్రస్థాయిలో ఉన్న ఇబ్బందులను పరిష్కరించాలని సూచించారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో తరచూ అగ్ని ప్రమాదాలు జరిగాయని వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో .. ఈ సమస్యపై ఎక్కువ దృష్టి పెట్టాలన్నారు. అగ్ని ప్రమాదాలు ఎక్కడ ఎక్కువగా సంభవిస్తున్నాయి.. అందుకు గల కారణాలేంటి.. ఇలా సమగ్ర సమాచారంతో డేటా ఉంటే.. వాటిని నివారిం చడానికి మార్గాలు సులభతరం అవుతాయన్నారు. అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పిస్తూ షార్ట్ ఫిల్మ్‌లు రావాలని కమిషనర్ సూచించారు. అంతకు ముందు హైడ్రా ఫైర్ విభాగం అదనపు సంచాలకులు పాపయ్య, హైడ్రా ఎస్పీ సుదర్శన్, హైడ్రా ఫైర్ విభాగం రీజనల్ ఆఫీసర్ జయప్రకాష్ అగ్ని ప్రమాదాల నివారణపై మాట్లాడారు. ఆసుపత్రులు, కార్యాలయాలు, పరిశ్రమలు, వాణిజ్య సముదాయాలలో ఫైర్ సేఫ్టీ విభాగాలకు చెందిన ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని విలువైన సూచనలు చేశారు. అగ్ని ప్రమాదాల నివారణకు ఉద్దేశించిన పనిముట్లు వినియోగంపై అవగాహన ఉండాలన్నారు.

# రైతులు దళారులను నమ్మి మోసపోకండి

**ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**




**తాండూరు ఏప్రిల్ 19(జనంసాక్షి) :** రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం యాలాల మండల కేంద్రంతో పాటు విశ్వనాథ్ పూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు.ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర అందిస్తుందని అన్నారు. అంతేకుండా సన్నరకం వడ్లకు సర్కారు రూ.500ల బోనస్ కూడా అందిస్తుందని తెలిపారు. ధాన్యం రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఐకేపీ సభ్యులు పారదర్శంగా కొనుగోళ్లు జరిపి అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. తాండూరు మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి, యాలాల పీఏసీఎస్. చైర్మన్ సురేందర్ రెడ్డి, భీమయ్య, పలువురు నాయకులు, రైతులు, నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి www.janamsakshi.org | ఆదివారం 20 ఏప్రిల్ 2025

## ఐఐటి - జెఈఈ (మెయిన్స్) 2025 ఫలితాల్లో 'అల్ఫోర్స్'కు ర్యాంకుల పంట





**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 19 (జనంసాక్షి) :** ఐఐటి - జెఈఈ (మెయిన్స్ 2025 ఫలితాలలో అల్ఫోర్స్ విద్యార్థులు వివిధ క్యాటగిరీలలో జాతీయస్థాయి అత్యుత్తమ ర్యాంకులు సాధించారని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా.వి.నరేందర్ రెడ్డి తెలిపారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఎన్. శరణ్య 49 వ ర్యాంకుతో అత్యున్నత స్థానంలో విలువగా, సి. శ్రీహర్ష 244 వ ర్యాంకు, ఎన్. అనిరూద్సాయి 272, డి. విశాల్ 329, జె. వామిక 350, టి. ప్రణతి 456, యి. అంకిత్సాయి 574 బి. అదిత్యా 630, టి. షివాత్మిక 646, వి. హృషికేష్ 703, మహ్మద్దబ్దులాక్ 968, పవార్జ్నాల్ 1056 . ఎం.అక్షిత1148, డి. విశాల్ 1270, బి ధనుష్ 1298, ఎ. అనిరుధ్1343, టి.శివాని 1378, అర్.సుమిత్ కుమార్ 1637, డి. కార్తిత్రెడ్డి 1826, మహమ్మద్ అబ్దుల్ జీషన్ 1989, బి. విష్ణు 2000, వ ర్యాంకులు సాధించి అల్ఫోర్స్ కీర్తిని మరింత ఇనుమడింపజేశారని తెలిపారు. 1000 లోపు 11 ర్యాంకులు, 2000లోపు 21 ర్యాంకులు, 5000 లోపు 40 ర్యాంకులు సాధించగా, 459 మంది విద్యార్థులు ఐఐటి (ఎడియు) పరీక్షకు అర్హత సాధించడం విశేషం అని రాబోయే ఐఐటి (ఎడివి) పరీక్ష వ్రాయుటకు ఎంపికైన విద్యార్థులకు అత్యుత్తమ అధ్యాపక బృందముచే కోచింగ్ ఇవ్వబడును. పటిష్ట ప్రణాలికతో విద్యా భోధన, నిరంతర పర్యవేక్షణ, విద్యార్థుల పట్టుదల, అహర్నిషల కృషివల్ల అల్ఫోర్స్ ఇంతటి ఘన విజయం సాధించారని చెప్పారు. రాబోయే ఐఐటి (ఎడివి) పరీక్షలోనూ అల్ఫోర్స్ విద్యార్థులు అత్యున్నత మార్కులు సాధించి ప్రతిష్టాత్మక ఐఐటిల్లో సీట్లు సాధిస్తారని ఆకాంక్షించారు. ప్రతి సంవత్సరం ఐఐటి- నీట్ పోటీ పరీక్షలలో అల్ఫోర్స్ విద్యార్థులు రాణిస్తున్నందుకు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఐఐటి జెఈఈ (మెయిన్స్) 2025 ఫలితాలలో జాతీయస్థాయి అత్యున్నత ర్యాంకులు సాధించిన చిన్నారులను, వారి తల్లిదండ్రులను అభినందించారు. ఈ ఘన విజయానికి తోడ్పడిన అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి ఆల్ఫోర్స్ చైర్మన్ డా. వి.నరేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# చర్చలకైతే మేం రాం!

### ఫ్యాక్టరీయే వద్దన్నప్పుడు చర్చలెందుకు?

- తహసీల్దార్‌కు తేల్చిచెప్పిన ఇథనాల్ వ్యతిరేక పోరాట కమిటీ
- పెద్దధన్వాడ గ్రామానికి వచ్చిన అధికారుల బృందం
- ప్రజాభిప్రాయ సేకరణ జరపండి.. 12 గ్రామాల ప్రజలు పాల్గొంటామని వెల్లడి





**రాజోలి/గద్వాల జిల్లా, ఏప్రిల్ 19 (జనంసాక్షి) :** అధికారులు, పలువురు నాయకుల హామీ మేరకు జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం పెద్దధన్వాడలో ఇథనాల్ వ్యతిరేక పోరాటాన్ని విరమించుకున్న ప్రజలు మరొకసారి తమ వైఖరిని స్పష్టం చేశారు. ఎన్ని రోజులైనా, ఎన్ని సంవత్సరాలైనా ఫ్యాక్టరీ విషయంలో తమ పంథా మారబోదని స్పష్టం చేశారు. యాజమాన్యంతో చర్చలకు రావాలనే అధికారుల రాయబారాన్ని ఐక్యంగా తిప్పికొట్టారు. ఇది ఒక్క ఊరి సమస్య కాదని, పన్నెండు గ్రామాలకు సంబంధించిన వేలాది మంది ప్రజలకు సంబంధించిన విషయమని గుర్తుచేశారు. ధర్నా, దీక్షల సమయంలో స్పందించని అధికారులు ఇప్పుడెలా కొందరినే చర్చలకు పిలుస్తారని, అయినా ఫ్యాక్టరీయే వద్దనప్పుడు మళ్లీ చర్చలెందుకని ప్రశ్నించారు. రెండురోజుల క్రితం పెద్దధన్వాడలోని ఇథనాల్ వ్యతిరేక పోరాట కమిటీ సభ్యుల్లో కొందరి తహసీల్దార్ ఫోన్ చేసి ఆర్డీవో కార్యాలయానికి చర్చలకు రావాలని చెప్పారు. అందులో కేవలం పెద్దధన్వాడ గ్రామానికి చెందిన 18 మంది పేర్లను సెలెక్ట్ చేసి, వారిని మాత్రమే ఆహ్వానించడంతో పోరాట కమిటీలోని ముఖ్య సభ్యులంతా అప్రమత్తమయ్యారు. తాము ఎక్కడికీ వచ్చేది లేదని తేల్చిచెప్పడంతో శనివారం స్వయంగా తహసీల్దార్ పి.రామ్మోహన్, ఆర్ఐ చంద్రకాంత్‌లు పెద్దధన్వాడకు చేరుకున్నారు. దీంతో రైతు వేదిక వద్దకు పోరాట కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల నుంచి ప్రజలు పెద్దఎత్తున చేరుకున్నారు. సోమవారం రోజున ఆర్డీవో కార్యాలయానికి వస్తే ఇథనాల్ ఫ్యాక్టరీ యాజమాన్యంతో చర్చలు జరుపుతామని అధికారులు రైతులకు చెప్పారు. దీంతో ఆగ్రహించిన కొందరు.. ఒక్క గ్రామానికి చెందినవారిని పిలవడంలో ఆంతర్యమేంటని నిలదీశారు. ఇది చుట్టుపక్కల గ్రామాలకు సంబంధించిన సమస్య అని, అన్ని గ్రామాలకు నోటీసులు ఇచ్చి ప్రజాభిప్రాయ సేకరణ చేయాలని డిమాండ్ చేశారు. అయినా కొందరి పేర్లను మీరెలా నిర్ణయిస్తారని ప్రశ్నించారు. పోరాట కమిటీ ఏకాభిప్రాయం తర్వాతనే ఎవరు రావాలో నిర్ణయిస్తామని, ఇప్పుడు మాత్రం చర్చలకు వచ్చేది లేదన్నారు. రోజుల తరబడి ప్రజలు పోరాడినప్పుడు ఎందుకు స్పందించలేదని గ్రామస్తులు ప్రశ్నించడంతో తహసీల్దార్ వద్ద సమాధానం లేకపోయింది. ఫ్యాక్టరీని ఎట్టి పరిస్థితుల్లో స్వాగతించేది లేదని, చావనైనా చస్తాం గానీ రాజీ చర్చలకు రాబోమని రైతులు, పోరాట కమిటీ సభ్యులు, ప్రజలు భీష్మించడంతో వచ్చిన అధికా రులు చేసేదేం లేక వెళ్లిపోయారు. అధికారులు వచ్చిన సమయంలో వద్ద పెద్ద ధన్వాడ ఇథనాల్ వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు ఎం జయరాంరెడ్డి, పరమేష్ గౌడ్, ఎం కుమార్, చిన్నయ్య, ఎన్ శ్యాంప్రసాద్, ఎన్ పవన్‌కుమార్, ఎం రాజ్‌కుమార్, ఎం హనుమంత్ రెడ్డి, ఎం రాజేంద్ర ప్రసాద్, నారాయణగౌడ్, ఎం యాకోబు తదితరులు ఉన్నారు.

## కళాశాల పరిసరాల అపరిశుభ్రతపై మంత్రి ఆగ్రహం

- వారం రోజుల్లో మళ్లీ వస్తా కాలేజీ పరిశుభ్రంగా లేకుంటే కఠిన చర్యలు
- పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి
- మంత్రి దామోదర్ రాజనర్సింహా





**సంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 19 (జనం సాక్షి) :** ఆందోల్‌లో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ,నర్సింగ్ కళాశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ను మంత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలలో ఉన్న తరగతి గదులు, డైనింగ్ హాల్, హాస్టల్, ల్యాబులు, బిల్డింగు, ప్రహరీల నిర్మాణాన్ని తిరుగుతూ పరిశీలించారు. ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పెండింగ్లో ఉన్న పనులు సత్వరమే పూర్తి చేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. కళాశాల ఆవరణలో పరిశుభ్రత లేకపోవడంతో అధికారులపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ మాట్లాడుతూ ల్యాబులో ఏసీలు ఏర్పాటు చేయాలని కోరిన స్టూడెంట్స్, సానుకూలంగా స్పందించి అధికారులను ఆదేశించారు.కళాశాల చుట్టూ కలియతిరిగిన మంత్రి, కాలేజీ పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడంపై సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.వారం రోజుల్లో మళ్లీ వస్తానని, కాలేజీ పరిశుభ్రంగా ఉండకపోతే కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు.కాలేజీ వెనకాల కాంపౌండ్ వాల్ ఎత్తు పెంచాలన్నారు.కాలేజీ గ్రౌండ్‌లో పిల్లలు ఆడుకునేందుకు అవసరమైన క్రీడా సామాగ్రిని కొనుగోలు చేయాలని అధికారులకు సూచించారు.కాలేజీ, స్నూక్ కిచెన్‌లను, ఆహార సామాగ్రిని పరిశీలించారు.నర్సింగ్ స్టూడెంట్స్ కాలేజీ నుంచి హాస్పిటల్‌కు, హాస్పిటల్ నుంచి కాలేజీకి వెళ్లడానికి కొత్త బస్సు ఏర్పాటు చేయిస్తానని హామి ఇచ్చిరూ.జోగిపేటలో నిర్మాణంలో ఉన్న 50 బెడ్ల మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రం, వంద బెడ్ల ఏరియా హాస్పిటల్, నర్సింగ్ కళాశాల భవనాలను పరిశీలించారు. పెండింగ్ లో ఉన్న పనులు సత్వరమే పూర్తి చేయాలని, విద్యార్థులు ఇలాంటి ఇబ్బందులు లేకుండా చదువుకోవాలని, విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఏం సమస్యలున్నాయి, ఏం కావాలో నాకు చెప్పాలని తానే స్వయంగా విద్యార్థులను,ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలను సత్వరమే పరిష్కరిస్తాననిఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ వాణి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భూసమస్యలు తీర్చేందుకే భూభారతి

- ఎమ్మెల్యే రోహిత్ రావు వెల్లడి



**మెదక్, ఏప్రిల్19 (జనంసాక్షి) :** భూ సమస్యలు తీర్చేందుకే ప్రభుత్వం భూభారతిని తీసుకువచ్చిందని ఎమ్మెల్యే రోహిత్ రావు అన్నారు. రామాయంపేట రైతు వేదికలో భూభారతిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం హయంలో ఉన్న ధరణి అంతా తప్పుల తడక అన్నారు. అది కేవలం మాజీ ముఖ్యమంత్రి కుటుంబీకులకే ఉపయోగ పడ్డదన్నారు. నేడు ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకు వచ్చిందన్నారు. పదేళ్లలో మెదక్ నియోజక వర్గాన్ని ఏమాత్రం అభివృద్ధి చేయలేదన్నారు. తాము అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలో ఎంతో అభివృద్ధి చేశామని తెలిపారు. తాను ప్రజలకు కష్టాలు తీర్చేందుకు పనిచేస్తున్నారు. కార్యక్రమంలో కలెక్టర్ రాహుల్ రాజ్, ఆర్డీవో రమాదేవి, తహసీల్దార్ రజిని ఉన్నారు. భూ సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం భూభారతి చట్టం తీసుకువచ్చిందని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. అల్లాదుర్గ మండలం చేవెళ్ల రైతు వేదికలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అడిషనల్ కలెక్టర్ నగేశ్, ఆర్డీవో రమాదేవి పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ భూముల విషయంలో ఎలాంటి సమస్యలు ఏర్పడినా పరిష్కరించుకోవడానికి భూభారతి ద్వారా ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. భూమి విలువ రూ.5 లక్షల లోపు ఉన్న పక్షంలో ఆర్డీవో స్థాయి, అంతకంటే పైగా ఉన్న పక్షంలో కలెక్టర్ స్థాయి అధికారులు సమస్యను పరిష్కరించడానికి అవకాశం కల్పించారని తెలిపారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రైతులకు భూభారతి పోర్టల్ లో ఉన్న అంశాలపై అవగాహన కల్పించారు.

## వడదెబ్బకు ఉపాధికూలీ మృతి

**కడప, ఏప్రిల్ 19 (జనంసాక్షి) :** వడదెబ్బతో ఉపాధి కూలీ మృతి చెందిన ఘటన వైఎస్ఆర్ కడప జిల్లా సింహాద్రిపురం మండలంలోని గురజాలలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ఉపాధి కార్మికుడు బోరెడ్డి ఓబుల్ రెడ్డి(50) రోజులాగే అందరితోపాటు ఉపాధి పనులకు వెళ్లారు. ఎండకు తాళలేక పని చేస్తూ ఒక్కసారిగా కుప్పకూలి చనిపోయారు. తోటి కార్మికులు ఆయనను చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించాగా.. వడదెబ్బతో మృతి చెందినట్లు- వైద్యులు తెలిపారు. ఓబుల్ రెడికి భార్య ఈశ్వరమ్మతో పాటు- కుమారులు ఉన్నారు. విషయం తెలుసుకున్న ఏపీవో జయ భారతి, ఈసీ శ్రీనివాసరెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి మృతుని కుటుంబానికి ఆదుకునే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

## కాలేజీ భవనంపై దూకి విద్యార్థి ఆత్మహత్య

**సూర్యాపేట, ఏప్రిల్19 (జనంసాక్షి) :** కాలేజ్ భవనంపై నుంచి దూకి బీటెక్ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ విషాదం సంఘటన సూర్యాపేట జిల్లాలో చోటుచేసుకుంది. చిలుకూరు మండలం గేట్ ఇంజినీరింగ్ కాలేజ్ లో మంచిర్యాల జిల్లా జైపూర్ మండలానికి చెందిన కృష్ణవేణి అనే విద్యార్థిని బీటెక్ చదువుతోంది. శనివారం తెలవారుజామున కాలేజ్ భవనంపై నుంచి దూకి విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. అయితే, ఆత్మహత్య చేసుకునే ముందు..హాస్టల్ గదిలో తల్లితో కృష్ణవేణి ఉన్నట్లు తెలుస్తోంది. కాలేజ్ యాజమాన్య వేధింపులే ఆత్మహత్యకు కారణమా? లేక కుటుంబ కలహాలేమైనా ఉన్నాయా? అనే కోణంలో పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ధరణి లోపాలను సరిదిద్దిన భూభారతి

- స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**జనగామ, ఏప్రిల్ 19 (జనంసాక్షి) :** రైతుల భూ వివాదాల పరిష్కారానికి భూ భారతి చట్టం వచ్చిందని స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ధరణిలోని లోపాలను భూ భారతి ద్వారా సవరించవచ్చు న్నారు. ధరణిలో పేర్లు తప్పు పడినా.. ఏ రకమైన సమస్య ఉన్నా సవరించుకునే అవకాశం లేదన్నారు. సాదాబైనామాలకు కూడా ధరణిలో పరిష్కారం లభించలేదన్నారు.భూ భారతిలో సమస్యలకు పరిష్కారం ఉంది.. అధికారులు మనసుపెట్టి రైతుల సమస్యలను పరిష్కరించాలన్నారు. రైతులకు బ్రహ్మాండంగా అవగాహన ఉంది కానీ అధికారులనే ట్రెన్ చేయాలని ఎమ్మెల్యే కడియం అన్నారు. రైతులకు బెటర్ సర్వీసెస్ ఇచ్చే ప్రయత్నం చేయాలి కానీ సమస్య పరిష్కారం కాదని తిరిగి పంపించవద్దన్నారు. ఒకప్పుడు కలెక్టర్ మాట అంటే సొల్యూషన్ వచ్చేది... సీఎం కంటే పవర్ ఫుల్ ఉండేది..ఇప్పుడు ఆ వ్యవస్థ కూడా డైల్యూట్ అయిందన్నారు. భూ భారతి ద్వారా సమస్యలు తీరే అవకాశం ఉండడంతో రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## దుబాయిలో హత్యకు గురైన ఇద్దరికి రాష్ట్ర ప్రభుత్వం పక్షాన నివాళులు

**సీఎం రేవంత్ రెడ్డి చొరవతో దుబాయి నుంచి త్వరగా మృతదేహాలు**





**హైదరాబాద్ (జనంసాక్షి) :** ఇటీవల దుబాయి లో హత్యకు గురైన నిర్మల్ జిల్లా సోన్ మండల కేంద్రానికి చెందిన అష్టపు ప్రేమ్ సాగర్, జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం దమ్మన్నపేట కు చెందిన స్వర్గం శ్రీనివాస్ ల మృత దేహాలు కలిగిన శవపేటికలు శనివారం ఉదయం హైదరాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకున్నాయి. దుబాయిలోని సామాజిక సేవకులు గుండెల్లి నర్సింలు ఇండియన్ కాన్సులేట్ అధికారులతో, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో, కుటుంబ సభ్యులతో సమన్వయం చేసి మృత దేహాలు తరలింపులో సహకరించారు. హైదరాబాద్ ఎయిర్ కార్గో వద్ద ఎన్నారై అడ్వయిజరీ కమిటీ చైర్మన్ అంబాసిడర్ డా. బిఎం వినోద్ కుమార్, వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి, ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ అనిల్ ఈరవత్రి లు ఇద్దరు తెలంగాణ గల్ఫ్ కార్మికుల శవ పేటికలపై ప్రభుత్వం పక్షాన పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై అడ్వయిజరీ కమిటీ సభ్యులు చెన్నమనేని శ్రీనివాస రావు, నంగి దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. శవపేటికలను హైదరాబాద్ నుంచి మృతుల స్వగ్రామాల వరకు రవాణా చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఉచిత అంబులెన్స్‌లు ఏర్పాటు చేసింది.

## వ్యాపార విస్తరణ దిశలో సింగరేణి తొలి అడుగు విజయవంతం

- ఇదే స్ఫూర్తితో ఇతర ఖనిజాల ఉత్పత్తికి ముందడుగు
- సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్
- అభినందనలు తెలిపిన అధికారులు, కార్మిక సంఘాల నేతలు

(ప్రత్యేక ప్రతినిధి/జనం సాక్షి)



సింగరేణి ఇతర రాష్ట్రాల విస్తరణలో తొలి అడుగుగా ఒడిశా రాష్ట్రంలో నైనీ బొగ్గు గనిని విజయవంతంగా ప్రారంభించామని, ఇదే స్ఫూర్తితో ఇతర రాష్ట్రాల్లో, ఇతర దేశాల్లో మరిన్ని గనులు, ఇతర ఖనిజ ఉత్పత్తులను కూడా చేపట్టేందుకు సన్నద్ధంగా ఉన్నామని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ తెలిపారు. నైనీ బొగ్గుగని ప్రారంభంతో సింగరేణి ఎక్కడైనా విస్తరించగలదన్న భరోసా, నమ్మకం అందరిలో కలిగిందన్నారు. నైనీ బొగ్గు బ్లాకును ప్రారంభించిన సందర్భంగా శనివారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు సీఎండీ ఎన్.బలరామ్ కు అభినందనలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ నైనీ బొగ్గు బ్లాకు సాధన వెనుక ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో పాటు, కేంద్ర బొగ్గు శాఖ మంత్రి, ఒడిశా రాష్ట్ర ముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యే, వివిధ శాఖల అధికారుల సహకారం ఉందని, తాను ఈ ప్రక్రియలో సమన్వయ బాధ్యతను స్వీకరించడం ఒక అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. తొమ్మిదేళ్ల సుదీర్ఘకాలంలో అనేక మంది మాజీ సింగరేణి అధికారులు కూడా తమ వంతుగా కృషి చేశారని వారికి అభినందనలు తెలిపారు. సింగరేణి సంస్థ ఇకపై కేవలం బొగ్గు ఉత్పత్తి సంస్థగానే కాకుండా ఇతర ఖనిజాల ఉత్పత్తి సంస్థగా కూడా ఎదగనున్నదని, థర్మల్ విద్యుత్తుతోపాటు, పునరుత్పాదక విద్యుత్తు రంగంలో కూడా విస్తరించనున్నదని తెలిపారు. ప్రాతినిధ్య కార్మిక సంఘం సెక్రటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల కమిటీ చైర్మన్ జనక్ ప్రసాద్, గుర్తింపు ఏఐటీయూసీ సంఘం జనరల్ సెక్రెటరీ రాజకుమార్ మాట్లాడుతూ నైనీ సాధనలో రాష్ట్ర ప్రభుత్వం చొరవతోపాటు చైర్మన్ ఎన్.బలరామ్ ప్రత్యేక కృషి ప్రశంసనీయమని పేర్కొంటూ ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వీడియో సమావేశంలో అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు, అధికారుల సంఘం నాయకులు, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు, సీఎంఓఏఐ ప్రతినిధులు కూడా నైనీ బొగ్గు గనిని సింగరేణి సాధించటం ఒక చారిత్రక ఘట్టమని, దీనిలో చైర్మన్ కృషి ఎంతో ఉందని ప్రశంసలు కురిపించారు. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్) ఎస్‌డిఎం సుభాని నైనీ బొగ్గు గని నుండి తీసిన తొలి బొగ్గు పెళ్ళతో చైర్మన్ ఉన్న చిత్రపటాన్ని జ్ఞాపికగా బహూకరించి శాలువాతో సన్మానించారు. ఈ సమావేశంలో కొత్తగూడెం నుంచి సంస్థ డైరెక్టర్ (ఈ అండ్ ఎం)సత్యనారాయణ రావు, డెరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ రావు, డెరెక్టర్ (పి.పి అండ్ పా) శ్రీ వెంకటేశ్వర్లు, జి.ఎం. (సీపీపీ) మనోహర్, కార్పోరేట్ విభాగాల అధిపతులు, హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి జీఎం (మార్కెటింగ్) ఎన్.వి.రాజశేఖర్ రావు, ఆయా ఏరియాల జీఎంలు పాల్గొన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370